


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

గురువారం 04.04.2024 | సంపుటి : 10 సంచిక : 265 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# ఘోర అగ్నిప్రమాదం

- ఎస్‌బి ఆర్గానిక్స్ కంపెనీ రియాక్టర్‌లో భారీ పేలుడు
- డైరెక్టర్ రవితో పాటు ఆరుగురు కార్మికులు మృతి పలువురికి గాయాలు

సంగారెడ్డి (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం రియాక్టర్ పేలి మంటలు భారీగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదంలో పరిశ్రమ డైరెక్టర్ రవితో పాటు మరో ఆరుగురు కార్మికులు మృతి

మిగతా 2లో..



## తక్షణ సహాయక చర్యలకు సీఎం రేవంత్ ఆదేశం

ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమ ప్రమాదంపై సమీక్షించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్(జనంసాక్షి):ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో చోటు చేసుకున్న ప్రమాదంపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సమీక్షించారు .రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తక్షణమే సహాయక చర్యలు వేగవంతం చేసి, మంటలు అదుపులోకి తీసుకురావాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. గాయపడినవారికి మెరుగైన వైద్య సహాయం అందజేయాలని అధికారులకు సూచించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

# ఏనుగు ఎంట్రీ బీభత్సం



ఏనుగు దాడిలో మిర్చిపోలంలోనే మృతిచెందిన రైతు

## తొలిసారి తెలంగాణలోకి ప్రవేశించి రైతుపై దాడి

## మిర్చితోటలోనే ప్రాణాలొదిలిన రైతు



మృతుడు శంకర్

తెలంగాణలోకి మొదటిసారి ప్రవేశించిన ఏనుగు బీభత్సం సృష్టించింది. కర్జెల్లి అభయారణ్యంలోకి ప్రవేశించిన గజరాజు పంటపొలాల్లో పనిచేస్తున్న రైతులను వెంబడించింది. ఈ క్రమంలో ఓ రైతుపై విచక్షణారహితంగా దాడిచేయడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. కొమురంభీం జిల్లా చింతలమానేపల్లి మండలం బూరేపల్లి గ్రామ శివారులో చోటుచేసుకున్న ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఏనుగు తొక్కితొక్కి చంపడంతో విగతజీవిగా రైతు పడివున్న దృశ్యం చూపరుల ఒళ్లు గగుర్పాటుకు గురిచేసింది. తెలంగాణవ్యాప్తంగా ఇప్పటివరకు పెద్దపల్లి, చిరుతపులుల దాడులు జరగగా మొట్టమొదటిసారి ఏనుగు ప్రవేశించి దాడిచేయడంతో సర్కారు అప్రమత్తమైంది. 2లో

- వెంబడించి మరీ అన్నదాతను హతమార్చిన గజరాజు
- కర్జెల్లి అభయారణ్యం పరిధిలోని గ్రామాల్లో తీవ్ర కలకలం
- మృతుడి కుటుంబానికి తెలంగాణ సర్కార్ రూ.10 లక్షల పరిహారం



పంటపొలాల్లో సంచరిస్తున్న ఏనుగు

## స్పందించిన సర్కారు

10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

జనంసాక్షి:ఆసిఫాబాద్ జిల్లా కర్జెల్లి అటవీ ప్రాంతంలో ఏనుగు దాడిలో అన్నూరి శంకర్ వ్యక్తి మరణించడం పట్ల అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్ కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియాను మంత్రి ప్రకటించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ మొత్తాన్ని వెంటనే అందజేస్తామని మంత్రి తెలిపారు. ఈ ఘటనపై అధికారులు తగు విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు.

# తైవాన్‌లో భారీ భూకంపం

- పలువురి మృతి..
- 700 మందికిపైగా గాయాలు
- జపాన్ సహా మరికొన్ని దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ



తైపీ(జనంసాక్షి):భారీ భూకంపం తైవాన్ సహా జపాన్ దక్షిణ ప్రాంతంలోని దీవులను అతలాకుతలం చేసింది. తైవాన్ కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఈ విపత్తు సంభవించింది.ఆ దేశ 'భూకంప పర్యవేక్షణ సంస్థ' ప్రకంపనల తీవ్రతను రిక్టర్ స్కేల్‌పై 7.2గా గుర్తించగా.. 'అమెరికా జియోలాజికల్ సర్వే దీన్ని 7.4గా పేర్కొంది. తైవాన్‌లోని హువాలియెన్ పట్టణానికి నైరుతి దిశలో 18 కిలోమీటర్ల దూరం, 35 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తర్వాత 6.5 తీవ్రతతో మరో భూకంపం కూడా సంభవించినట్లు యూఎస్‌జీఎస్ వెల్లడించింది.భూకంపం వల్ల వచ్చిన సునామీ అలలు తైవాన్ తూర్పు తీరంలోని హువాలియెన్ పట్టణాన్ని తాకాయి. పెద్ద ఎత్తున భవనాలు ధ్వంసమయ్యాయి. ఒక ఐదంతస్తుల భవనం 45 డిగ్రీల కోణంలో ఒరిగిపోవడం చిత్రాల్లో కనిపిస్తోంది. రాజధాని మిగతా 2లో..



# ఘర్ ఘర్ గ్యారెంటీ

## దేశంలో ప్రతీ ఇంటికీ 'పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ' తెలియజేయడమే లక్ష్యం

- పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్
- హామీలను నిలబెట్టుకోవడంలో భాజపా విఫలమైంది
- పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ బుధవారం నుంచి ఘర్ ఘర్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా ప్రజలకు పార్టీ ప్రకటించిన 'పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ' (ఐదు న్యాయాలు, 25 హామీలు) దేశంలోని ప్రతీ ఇంటికీ తెలియజేయడమే దీని లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈశాన్య దిల్లీలోని ఉస్మాన్‌పూర్, కైత్వాడలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మా హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ గ్యారెంటీ కార్డులను మేం పంచుతున్నాం. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు ఈ కార్డులను అన్ని వర్గాలకు

మిగతా 2లో..

## ఫోన్‌ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ నోటీసులు



హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ అంశం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేకుంటే అంత ఉలుకెందుకని కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రశ్నించింది. ఫోట్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా ఈ అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై మిగతా 2లో..



## సంబంధం లేకుంటే ఉలుకెందుకు?

- కాంగ్రెస్ పార్టీ ధ్వజం
- ఫోన్ ట్యాపింగ్‌లో చట్ట ప్రకారమే చర్యలు
- రేవంత్‌పై అవాకులు చవాకులు మానాలి
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

హైదరాబాద్(జనంసాక్షి): మంత్రి కొండా సురేఖతో పాటు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్‌రెడ్డికి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో, సంబంధంలేని విషయాల్లో తన పేరు ప్రస్తావిస్తూ ఆరోపణలు చేస్తున్నారన్నారు. వారం రోజుల్లో క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఏ మాత్రం సంబంధం లేకపోయినా.. పదే పదే తనపేరును మిగతా 2లో..

## సీబీఐ విచారణ జరిపితే వాస్తవాలు బయటకొస్తాయి

భాజపా ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్(జనంసాక్షి): గతంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేశారని భాజపా ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.దుబ్బాక, మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లోనూ ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. దీని సూత్రధారులపై మిగతా 2లో..



## వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

ప్రజాస్వామ్య పరిరక్షణకు కలసి కాంగ్రెస్ అగ్రనేత పిలుపు

వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ

తిరువనంతపురం(జనంసాక్షి):కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. అలాగే తిరువనంతపురం నుంచి కాంగ్రెస్ ప్రస్తుత మిగతా 2లో..

## చట్టవిరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల ప్రొఫైల్స్

హైదరాబాద్(జనంసాక్షి): ప్రైవేటు వ్యక్తుల ఫోన్లపై నిఘా పెట్టేందుకే నిందితులంతా కూడబలుక్కొని కుట్ర పన్నారని పంజాగుట్ట పోలీసులు న్యాయస్థానానికి నివేదించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రణీత్‌రావుతో కలిసి భుజంగరావు, తిరుపతన్నలు చట్టవిరుద్ధంగా ప్రైవేటు వ్యక్తుల ప్రొఫైల్స్ రూపొందించారని, ఇది అధికార దుర్వినియోగం కిందికే వస్తుందన్నారు. తర్వాత ఆధారాలు మాయం చేయడంతో పాటు హార్డ్‌డిస్కుల వంటి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారని, అందుకే నిందితులను అరెస్టు చేశామని విన్నవించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో గత నెల 23న భుజంగరావు, తిరుపతన్నలను పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మర్నాడు న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ప్రణీత్‌రావుతో కలిసి వీరిద్దరూ ప్రైవేటు వ్యక్తులపై నిఘా పెట్టినట్లు అంగీకరించారని అందులో పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబరు 4న నాగోల్‌లోని మూసీ మిగతా 2లో..



- ఫోన్ ట్యాపింగ్ కేసు రిమాండ్ రిపోర్టులో పోలీసుల వెల్లడి
- రాధాకిషన్‌రావుకు ఏడు రోజుల పోలీస్ కస్టడీ
- ప్రణీత్ రావు బెయిల్ విచారణ 8కి వాయిదా

## తాగునీటి సరఫరా పర్యవేక్షణ

పదిమంది ఐఏఎస్‌లకు బాధ్యతలు అప్పగింత

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. 33 జిల్లాలకు 10 మంది ఐఏఎస్‌లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో తాగునీటి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించింది. జులై చివరి వరకు ఈ ప్రత్యేక అధికారులు సెలవు

మిగతా 9లో..





## తప్పు మాదే

అంగీకరించిన ఇజ్రాయెల్

లక్ష్యాన్ని గుర్తించడంలో పొరబడ్డాం

స్వచ్ఛంద సంస్థకు చెందిన వారి మరణం బాధాకరం

ఘటనపై స్వతంత్ర దర్యాప్తు చేపడతాం: ప్రధాని నెతన్యాహు

గాజా(జనంసాక్షి):హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ జరుపుతున్న యుద్ధంపై ఇప్పటికే అమెరికా సహా పలు దేశాలు పెదవి విరుస్తున్నాయి. వీలైనంత త్వరగా దీనికి ముగింపు పలకాలని పిలుపునిస్తున్నాయి. గాజాలో మానవతా సంక్షోభంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సరిగ్గా ఈ తరుణంలో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో.. మానవతా సాయం అందిస్తున్న సిబ్బంది మరణించడంతో వివాదం ముదిరింది. ఈ ఘటనను దుందుడుకు చర్యగా అభివర్ణిస్తుస్తూ ఇజ్రాయెల్‌ను పలు దేశాలు వివరణ కోరాయి. ఇజ్రాయెల్ జరిపిన గగనతల దాడిలో 'వరల్డ్ సెంట్రల్ కిచెన్' (డబ్ల్యూసీకే) స్వచ్ఛంద సంస్థకు చెందిన ఆరుగురు విదేశీ సహాయకులు, భారత సంతతికి చెందిన పాలస్తీనా డ్రైవర్ ఒకరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గాజా కు సముద్ర మార్గం ద్వారా వేల టన్నుల మిగతా 9లో..

## తక్షణం రుణమాఫీ అమలు చేయండి

ఆర్థిక భారంతో రైతుల్లో తీవ్ర ఆందోళన

ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్

వార్త 2లో



## అరెస్టును సవాల్ చేసిన కేజ్రీవాల్

నేడు తీర్పు ప్రకటించనున్న ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు విచారణ జరిపింది. మద్యం పాలసీ కేసులో ఆయనను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు. ఈడీ తనను అరెస్టు చేయడాన్ని కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు పిటిషన్‌పై ఇరువర్గాల వాదనలను విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును వ్యతిరేకిస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు హైకోర్టు ఈడీకి

మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org
గురువారం 04.04.2024

# ఘర్ ఘర్ గ్యారెంటీ



చేర్చాలి. మన కూటమి ప్రభుత్వం ఏర్పడితే ఏం చేస్తుందో వెల్లడించాలి” అని సూచించారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై ఖర్గే విమర్శల వర్షం కురిపించారు. హామీలను నిలబెట్టుకోవడంలో భాజపా విఫలమైందన్నారు. “మేము ఏదైనా హామీ ఇస్తే మా ప్రభుత్వం దానిపై ఎప్పుడూ పనిచేస్తుంది. ప్రధాని మోదీ గ్యారెంటీ గురించి మాట్లాడుతున్నారు. కానీ, ఆయన హామీ ఎన్నడూ ప్రజలకు చేరదు. గతంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాల గురించి ఆయన మాట్లాడారు. కానీ, ప్రజలకు అది అందలేదు. ఐటీ శాఖ దాడులతో ప్రధాన ప్రతిపక్షాన్ని బెదిరించాలని చూస్తున్నారు. ఆ విభాగం మా పార్టీకి చెందిన రూ.135 కోట్లను స్వాధీనం చేసుకొంది. ప్రజాస్వామ్యంలో ఇలానేనా ఎన్నికలు నిర్వహించేది..? ప్రజలు దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనుకొంటున్నారు” అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తన ప్రచారంలో ప్రధానంగా పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ’పైనే ఆధారపడింది. దీనిలో యువన్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్‌కు హామీ ఇచ్చింది. ఇవి కాకుండా మరో 25 గ్యారెంటీలను కూడా ప్రకటించింది. ఇక ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 5వ తేదీన జైపుర్‌లో అగ్రనాయకులతో ఏర్పాటుచేయనున్న సభలో విడుదల చేయనుంది. ఆ మర్నాడే హైదరాబాద్‌లో కూడా భారీ సభ ఏర్పాటుచేయనుంది. ఇప్పటికే ఆ పార్టీ ‘హాత్ బదలేగా హాలత్’ పేరిట నినాదాన్ని విడుదల చేసింది.

# తక్షణం రుణమాఫీ అమలు చేయండి

### ఆర్థిక భారంతో రైతుల్లో తీవ్ర ఆందోళన: హరీశ్ రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** రైతులకు తక్షణమే రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆర్థిక భారంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుకున్నారని తెలిపారు. అందువల్ల రూ.2 లక్షల రుణమాఫీ ఎప్పట్లోగా చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రైతు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారని, నాలుగు నెలలవుతున్నా ఒక్క రైతుకు కూడా మాఫీ కాలేదని విమర్శించారు. రైతులకు బ్యాంకులు నోటీసుల మీద నోటీలు ఇస్తూ కిస్తీ చెల్లింలచాలంటున్నా యని, తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి తీరాల్సిందేనని ఒత్తిడి చేస్తున్నాయని చెప్పారు.ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ లేఖ రాశారు. ’తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడే 2 లక్షల రూపాయల రుణమాఫీ ఒకేసారి చేస్తామని మీరు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ పొందిన రైతులు కూడా మళ్లీ బ్యాంకులకు వెళ్లి 2 లక్షల రూపాయల రుణాలు తీసుకోవాలని మీరే స్వయంగా పిలుపునిచ్చారు. మీ మాటను నమ్మి రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకున్నారు. డిసెంబర్ 9 నాడు మీరు ప్రకటించినట్టుగా రుణమాఫీ జరగలేదు. మీరు అధికారంలోకి వచ్చి దాదాపు 4 నెలలు కావొస్తున్నది. అయినప్పటికీ ఒక్క రైతుకు కూడా ఒక్క రూపాయి రుణ మాఫీ కాలేదు. బ్యాంకులు మాత్రం రైతులకు నోటీసుల మీద నోటీసులు ఇస్తున్నాయి. ప్రభుత్వ హామీతో తమకు సంబంధం లేదని, తీసుకున్న అప్పుకు వడ్డీతో సహా కిస్తీలు చెల్లించి తీరాల్సిందేనని ఒత్తిడి తెస్తున్నాయి. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్ జిల్లాలో వందలాది మంది రైతులకు బ్యాంకు నోటీసులు అందాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తీసుకున్న అప్పుకు వడ్డీ మీద వడ్డీ పెరిగి రైతులపై పెను ఆర్థిక భారం పడుతున్నది. బ్యాంకులు రైతులను డిఫాల్టర్ల జాబితాలోకి ఎక్కిస్తున్నాయి. సిబిల్ రేటింగ్ కూడా దారుణంగా పడిపోతున్నది. రైతుల పిల్లలు చదువు కోసం విద్యారుణాలు తో పాటు ఇతర రుణాలు పొందలేక పోతున్నారు.



# ఏనుగు ఎంట్రీ బీభత్సం

**ఆసిఫాబాద్/హైదరాబాద్ (జనంసాక్షి)**

స్థానికుల వివరాల ప్రకారం.. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన చింతలమానేపల్లి మండలంలోని అటవీ ప్రాంతం నుంచి ఓ ఏనుగు బూరేపల్లి గ్రామ శివారులోకి ప్రవేశించింది. అక్కడే ఉన్న మిర్చితోటలోకి ప్రవేశించిన ఏనుగు ఆ తోటలో పనిచేస్తున్న అన్నూరి శంకర్(50) అనే రైతుపై దాడి చేసింది. ఈ దాడిలో శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే స్థానికులు అటవీశాఖ అధికారులకు, పోలీసులు సమాచారం అందించారు. గ్రామ శివారులోకి ఏనుగు రావడంతో స్థానికులందరూ భయాందోళనలకు గుర



య్యారు. వారంతా కలిసి కర్రలతో ఏనుగును అభయారణ్యంలోకి తరిమారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు ఏనుగును మహారాష్ట్ర వైపు మళ్ళించే ప్రయత్నాలు చేశారు. ప్రాణహిత దాటి తిరిగి ఏనుగు మహారాష్ట్ర గడ్చిరోలి అభయారణ్యంలోకి వెళ్లే అవకాశం ఉందంటూ తెలిపారు. రైతు మృతి చెందడంలో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తొలిసారి ఏనుగులు జనావాసాల్లోకి రావడంతో పాటు పంటపొలాల్లోకి వచ్చి దాడులు చేసి రైతు ప్రాణాలు బలిగొనడంతో ప్రజలు భయాందోళనకు లోనవుతున్నారు. ఏనుగు ఎటు వైపు వెళ్లిందో ఆ వైపు గస్తీ కాస్తూ ఊర్లోకి రాకుండా చర్యలు చేపడుతున్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం

చెందారు. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులను బయటకు తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో ఎస్బీ పరిశ్రమలో మేనేజర్ గా చేస్తున్న రవి మృతి చెందినట్లు సమాచారం. ఇప్పటివరకూ ఏడుగురు వ్యక్తులు చనిపోగా, మరో 10 మంది వరకు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు పక్కనున్న మరో పరిశ్రమకు వ్యాపించాయి. చుట్టుపక్కల వారిని సాధ్యమైనంత త్వరగా అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన వారిని, మృతదేహాలను సంగారెడ్డిలోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న సిబ్బంది ఫైరిరజన్లతో అక్కడికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కంపెనీలోపల ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయి అక్కడ భయానక వాతా



వరణం కనిపిస్తోంది. ప్రమాద స్థలిని సంగారెడ్డి ఎస్పీ రూపేశ్, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా రెడ్డి, మెదక్ భాజపా ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు పరిశీలించారు. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అరెస్టును సవాల్ చేసిన కేజ్రీవాల్

సమాధానం కోరగా.. ఈడీ స్పందనను తెలిపింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.పీఎంఎల్‌ఏలోని సెక్షన్ 50 కింద కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారం చూపలేకపోయిందని సింఘ్వీ తెలిపారు. ఈడీ మొదటిసారి సమన్లను 2023 అక్టోబర్ 30న పంపిందని.. తొమ్మిదోసారి 2024 మార్చి 16న పంపిందని.. మొదటి.. చివరి సమన్ల మధ్య ఆరునెలల సమయం గడిచిందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు ఈడీ అరెస్టు చేసిందని ఆరోపించారు. కేజ్రీవాల్ పార్టీని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతుందని.. ఈడీ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని.. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా అరెస్టు జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.మరో వైపు ఈడీ కేసు దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని.. కేజ్రీవాల్ విషయానికి వస్తే దర్యాప్తు ముగియలేదని ఈడీ తరఫున విచారణకు హాజరైన ఏఎస్‌జీ రాజు తెలిపారు. మనీలాండరింగ్‌లో నేరం స్పష్టంగా ఉందని.. ఇందులో సందేహాలకు తావులేదన్నారు. పిటిషనర్ వాదనలు బెయిల్ పిటీషన్‌లా ఉన్నాయని.. అరెస్టును రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్‌ను కాదని ఏఎస్‌జీ పేర్కొన్నారు. కేజ్రీవాల్ అరెస్టును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఈడీ వ్యతిరేకిస్తూ.. ఈ కేసులో దర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, కేజ్రీవాల్ విషయానికి వస్తే దర్యాప్తు ముగియలేదని పేర్కొంది.

# వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

ఎంపి శశిథరూర్ కూడా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ తిరిగి ఇదే నియోజవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. నామినేషన్ సందర్భంగా ఆయన సోదరి, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. వయనాడ్ నుంచి సీపీఐ అభ్యర్థిగా అన్నే రాజా, బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. అంతకుముందు వయనడా÷-÷-లో రాహుల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగేంత వరకూ తాను, ’ఇండియా’ కూటమి సభ్యులంతా అవిశ్రాంత పోరాటం సాగిస్తామని రాహుల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. భరతమాత వాణిని అణిచివేసే విద్వేష, అవినీతి, అన్యాయ శక్తులపై జరుపుతున్న పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. నామినేషన్ వేయడానికి ముందు వయనాడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిపే పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజ్యాంగంపై దాడి జరుపుతున్న శక్తులెవరో ప్రజలందరికీ తెలుసునని బీజేపీపై విమర్శలు గుప్పించారు. హ్యూమన్-యానిమల్ కాన్‌ఫ్లిక్ట్‌తో సహా వయనాడ్ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలలా అందుబాటులో ఉంటానని, వయనాడ్ సమస్యలను ఇప్పటికే దేశం, ప్రపంచం దృష్టికి తెచ్చానని అన్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని, సీఎంకు లేఖలు సైతం రాశానని చెప్పారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ సమస్య అక్కడ్నించి ముందుకు కదలలేదన్నారు. అటు ఢిల్లీ, ఇటు కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడితే అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కారమవుతాయని సూచించారు.

# సీబీఐ విచారణ జరిపితే వాస్తవాలు బయటకొస్తాయి

పూర్తిస్థాయి విచారణ చేయాలన్నారు. సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అసలైన దోషులను వదిలిపెట్టొద్దన్నారు.సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ దర్యాప్తు కోరాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, భారాస వైఖరి.. టామ్ అండ్ జెర్రీ ఫైట్‌లా ఉందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు పరస్పర విమర్శలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ‘ధరణి’ మీద విచారణకు కమిటీ వేశారని.. దానికి అతీగతీ లేదన్నారు. భారాస ప్రభుత్వం పదేళ్ల పాటు ఫోన్ ట్యాపింగ్ చేసిందన్నారు. దీనిపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఢిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రాలేదంటే ఆధారాలు గట్టిగా ఉన్నట్లు తెలుస్తోందని చెప్పారు.

# సంబంధం లేకుంటే ఉలుకెందుకు?

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్‌లో అందరూ బయటకి వస్తారన్నారు. అందరి ఫోన్‌లు ట్యాప్ చేశారని.. విచారణలో అన్నీ బయటకు వస్తాయని తెలిపారు. కేటీఆర్ నోటీసులు ఇచ్చుకుంటే ఇచ్చుకో అని అన్నారు. తాము పద్ధతి ప్రకారం పనిచేస్తామన్నారు. మిషన్ భగీరథ తప్పుడు స్కీం అని వ్యాఖ్యలు చేశారు. తాము తెచ్చిన వాటర్ మేకానిజం కంటిన్యూ చేయొద్దని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తప్పు అని అన్నారు.తమ ప్రభుత్వం గురించి కేటీఆర్ రైతులను అడిగితే తెలుస్తుందని.. తాము ఏం చేస్తామో సంవత్సరంలో చేసి చూపిస్తామన్నారు. రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు.

# తైవాన్‌లో భారీ భూకంపం

తైపీలో అనేక బిల్డింగుల్లో పగుళ్లు వచ్చాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. జపాన్‌లోని కొన్ని దీవుల్లోనూ పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.ఒకినావా ద్వీప సమూహంలో మూడు మీటర్ల వరకు సునామీ అలలు ఎగిసిపడే ప్రమాదం ఉందని జపాన్ హెచ్చరించింది. భూకంపం సంభవించిన 15 నిమిషాలకు భారీ అలయొనగుని ద్వీపాన్ని తాకినట్లు తెలిపింది. మియాకో, యేయామా ద్వీపాలకు కూడా సునామీ ముప్పు పొంచి ఉందని వెల్లడించింది. 1999 తర్వాత తైవాన్‌ను ప్రభావితం చేసిన అతిపెద్ద భూకంపం ఇదేనని నిపుణులు చెబుతున్నారు.. ఇప్పటి వరకూ అందిన సమాచారం మేరకు ఈ భూకంపం ధాటికి 730 మంది గాయపడినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరోవైపు మృతుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా ఏడుకు పెరిగింది. భూకంపం తీవ్రత ఎక్కువగా ఉన్ననేపథ్యంలో మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అంచనా వేస్తున్నారు.1999 తర్వాత తైవాన్‌ను ప్రభావితం చేసిన అతిపెద్ద భూకంపం




ఇదేనని స్థానిక అధికారులు వెల్లడించారు. అప్పుడు నాంటౌ కౌంటీలో 7.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ భూకంపం ధాటికి సుమారుగా 2,500 మందికి పైగా మరణించారు. 1,300 మందికి పైగా గాయపడ్డారు. ఆ తర్వాత 25 ఏండ్లలో తైవాన్‌ను తాకిన బలమైన భూకంపం ఇదే అని అధికారులు తెలిపారు.తైవాన్‌లో భూకంపంతో జపాన్ సహా మరికొన్ని దేశాల్లోని తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీచేశారు. జపాన్‌లోని దీవులకు సుమారు 3 మీటర్ల మేర సముద్ర అలలు ఎగిసిపడి సునామీ వచ్చే అవకాశం ఉందని వాతావరణ సంస్థ అంచనా వేసింది. దాదాపు 30 నిమిషాల తర్వాత సునామీ మొదటి అల ఇప్పటికే దక్షిణ దీవులైన మియాకో, యాయామా దీవుల తీరాలను తాకినట్లు జపాన్ పేర్కొంది. సునామీ వస్తున్నదని, అందరూ ఇండ్లు ఖాళీ చేయాలని జపనీస్ జాతీయ వార్తాసంస్థ ఎన్‌హెచ్‌కే ప్రసారం చేస్తున్నది. కాగా, తైవాన్‌లో భూకంపాలు తరచూ వస్తుంటాయి. 1996లో 7.6 తీవ్రతతో సంభవించిన భూకంపంలో 2400 మంది ప్రజలు మరణించారు. ఇక జపాన్‌లో ప్రతిఏటా సుమారు 1500 వరకూ భూకంపాలు వస్తుంటాయి.

# చట్టవిరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల ప్రొఫైల్స్

వంతెన వద్ద హార్డ్‌డిస్కులను నదిలో వేసినట్లు ఈ కేసులో తొలుత అరెస్టయిన ప్రణీత్‌రావు మార్చి 21న అంగీకరించాడని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఆయన చెప్పిన చోట వెతికి పదుల సంఖ్యలో ధ్వంసమైన హార్డ్‌డిస్క్‌లు ఉన్నాయి. నీటి అడుగు నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. మార్చి 22న ప్రణీత్‌రావును స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కార్యాలయానికి తీసుకెళ్లామని అక్కడ 12 ఆల్‌ఇన్‌వన్ సిస్టమ్స్, ఏడు సీపీయూలు, ఒక ల్యాప్‌టాప్, ఒక మానిటర్ స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. హార్డ్‌డిస్కులను కత్తిరించినప్పుడు తెల్లటి అల్యూమినియం పొడి పడిందని దాన్ని ఎలక్ట్రీషియన్ గదిలో గుర్తించి సేకరించినట్లు వివరించారు. ఎస్ఐబీ కార్యాలయం వెనక కొన్ని దస్త్రాలు దహనం చేసినట్లు ఆయన చెప్పగా అక్కడ కాలిపోగా మిగిలిన స్పైరల్ బైండింగ్ పుస్తకం, కొన్ని ధ్రువపత్రాలతోపాటు సీసీ టీవీ దృశ్యాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పొందుపరిచారు. ఎస్ఐబీలో పనిచేస్తున్న కొత్త నరేష్‌గౌడ్ అనే ఉద్యోగిని విచారించినప్పుడు తోటి సిబ్బందితో కలిసి ఎన్నికలప్పుడు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు, వారి అనుచరుల డబ్బు రవాణాపై నిఘా పెట్టి దాన్ని పోలీసులు స్వాధీనం చేసుకునేలా చూశామని అంగీకరించినట్లు రిమాండు రిపోర్టులో తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో సస్పెండైన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నల ఐదు రోజుల పోలీసు కస్టడీ మంగళవారం ముగిసింది. దాంతో వారిద్దరికీ వైద్య పరీక్షలు నిర్వహించి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో గత నెల 23న వీరిద్దర్నీ పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో 5 రోజుల విచారణకు అదుపులోకి తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో వీరి పాత్రపై ఆరా తీశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫోన్ ట్యాపింగ్‌లో భుజంగరావు కీలకపాత్ర పోషించగా, డబ్బు తరలింపులో తిరుపతన్న ప్రమేయం ఉందని.. ఇదే విషయాన్ని వీరిద్దరూ అంగీకరించినట్లు తెలుస్తోంది. విచారణలో ప్రధానంగా ఎవరి ప్రోద్బలంతో ట్యాపింగ్ చేయాల్సి వచ్చింది, ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశారు, ఆ సమాచారాన్ని ఎవరికి చేరవేశారు అన్న వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారు. అలాగే ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు డబ్బు చేరవేతలోనూ వీరు చురుగ్గా పాల్గొన్నట్లు దర్యాప్తులో వెల్లడి అయ్యింది.

**రాధాకిషన్ రావుకు ఏడు రోజుల పోలీస్ కస్టడీ**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావును ఏడు రోజుల పోలీసు కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గురువారం నుంచి 10 వరకు పంజాగుట్ట పోలీసులు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏడు రోజుల పోలీసు కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన్ను ఏ4గా చేర్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతో భవ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాద్ నుంచి రూ.70 లక్షలు సీజ్ చేసినట్లు రాధాకిషన్‌రావు విచారణలో వెల్లడించారు. దుబ్బాక ఉప ఎన్నిక సందర్భంగా రఘునందన్‌రావు, ఆయన బంధువుల నుంచి రూ.కోటి సీజ్ చేశామని అంగీకరించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చెందిన రూ.3.50 కోట్లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. 2016లో ఓ వర్గానికి చెందిన అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు.

**ప్రణీత్ రావు బెయిల్ విచారణ 8కి వాయిదా**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ కేసులో ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై నాంపల్లి కోర్టు విచారణ జరిపింది. ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. అయితే కౌంటర్ పై ఏప్రిల్ 8 వాదనలు వింటామని తదుపరి విచారణను వాయిదా వేసింది. మరో వైపు ఇదే కేసులో రిటైర్డ్ ఏఎస్పీ వేణుగోపాల్‌రావును పోలీసులు విచారిస్తున్నారు. బంజారాహిల్స్ స్టేషన్ లో డీసీపీ విజయ్ కుమార్ ,జూబ్లీహిల్స్ ఏసీపీ ఆధ్వర్యంలో విచారణ జరుపుతున్నారు. వేణుగోపాల్ రావును విచారించిన తర్వాత ఈ కేసులో అరెస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అలాగే భుజంగరావు, తిరుపతన్నలు ఏప్రిల్ 6 వరకు జ్యూడిషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీళ్లిద్దరు చంచల్ గూడ జైలులో ఉన్నారు. వేణుగోపాల్ రావు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేసి పదవీ విరమణ పొందారు. అనంతరం వేణుగోపాల్ రావును ఎస్ఐబీలో అడిషనల్ ఎస్పీ(ఓఎస్డీ)గా అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు నియమించారు.

# ఫోన్‌ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు : కేటీఆర్

కుట్రపూరితంగా ప్రస్తావిస్తున్నారని మండిపడ్డారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగేలా మాట్లాడుతున్న వీరిపై న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ముగ్గురు నేతలతో పాటు కొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లకు కూడా కేటీఆర్ మరో మారు నోటీసులు పంపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి అయినా సరే వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు.

**ప్రియమైన ప్రధాని కాదు.. పిరమైన ప్రధాని..**

పార్లమెంట్ ఎన్నికల్లో రాముడికి మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాముడి పేరు చెప్పి రాజకీయంగా లాభం పొందేందుకు బీజేపీ ప్లాన్ చేస్తుంది అని కేటీఆర్ మండిపడ్డారు. వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో బీజేపీ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారు. చేవెళ్ల, మల్కాగ్‌జగిరి, నల్లగొండ, వరంగల్‌లో మన పార్టీకి చెందిన వారినే బీజేపీ నాయకులు అభ్యర్థులుగా ప్రకటించారు. సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి ఒక్కరే ఒరిజినల్ బీజేపీ. కాబట్టి మన నేతలతోనే మనకు పోటీ నెలకొంది. బీజేపీకి అభ్యర్థులు లేరు.. కేడర్ దిక్కు లేదు అని కేటీఆర్ తెలిపారు.ఈ దేశంలో మోదీ హవా అంత బాగుంటే.. ఇతర పార్టీల నుంచి నాయకులను ఎందుకు తీసుకెళ్తున్నారు.. చిన్న కార్యకర్తను పెట్టిన గెలవాలి కదా..? ఇవాళ మాట్లాడితే రాముడికి దండం పెడుదాం.. మోదీకి ఓటు వేద్దాం అని అంటున్నారు. హిందువులం కాబట్టి తప్పకుండా దండం పెడుతాం.. కానీ ఓటు వేసే ముందు చేవెళ్లకు బీజేపీ ఏం చేసిందని ఆలోచించి ఓటు వేయాలి. రైలు లైన్ ప్రకటించారా..? ఒక ఫ్యాక్టరీ పెట్టిండా..? ఏదీ లేదు. ఉన్న ఐటీఐఆర్‌ను రద్దు చేసి పిల్లల నోట్లో మట్టి కొట్టినందుకు మోదీకి ఓటు వేయాల్నా..? అని ప్రశ్నించారు.ఈ పదేండ్లలో పేదలకు మోదీ చేసిందేమీ లేదు.. కాబట్టి దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తుంది. మెడికల్ కాలేజీ ఇవ్వలేదు, ఇంజినీరింగ్, నవోదయ పాఠశాలలు ఇవ్వలేదు. ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. అలాంటి దిక్కుమాలిన పార్టీకి ఓటు వేయాల్నా..? రైతుల ఆదాయం డబుల్ కాలేదు. 2 కోట్ల ఉద్యోగాలు అన్నడు ఇవ్వలేదు. పెట్రోల్ డిజీల్ ధరలు పెంచినందుకు ఓటు వేయాల్నా..? పప్పు, నూనె, చింతపండు పిరం చేసినందుకు ఓటు వేయాల్నా..? నిత్యావసరల ధరలు పెరిగాయి.. కాబట్టి మోదీ ప్రియమైన ప్రధాని కాదు.. పిరమైన ప్రధాని.. రాముడి బొమ్మకు మొక్కుతాం.. కానీ చేవెళ్లలో బీజేపీని పండబెట్టి తొక్కుతాం అని చెప్పండి అని కేటీఆర్ కార్యకర్తలకు సూచించారు.చేవెళ్ల ఎంపీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ పడుతున్న రంజిత్ రెడ్డితో పాటు పట్నం మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వీరిద్దరిని శిక్షించాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.మంత్రి కావాలని రాజకీయాల్లోకి వచ్చినప్పట్నుంచి కలలు కన్నాడు పట్నం మహేందర్ రెడ్డి.. ఆ కలను కేసీఆర్ నెరవేర్చారు. ఒకసారి కాదు.. రెండు సార్లు మహేందర్ రెడ్డికి మంత్రి అవకాశం కల్పించారు. చేవెళ్ల ప్రజలకు తెలియని అనామకుడైన రంజిత్ రెడ్డిని కేసీఆర్ ఎంపీగా గెలిపించారు. ఇవాళ పార్టీకి ద్రోహం చేసి వెళ్లిపోయిన వీళ్లిద్దరిని శిక్షించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తినైనప్పటికీ గుండె ధైర్యం ఉన్న నాయకుడిని.. నేను వారితో పోటీ పడుతానని ముందుకు వచ్చారు కాసాని జ్ఞానేశ్వర్. అలాంటి వ్యక్తిని మనం గెలిపించుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.ఇవాళ రంజిత్ రెడ్డి రన్నింగ్ రెడ్డిగా, బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి విశ్వాసం లేని రెడ్డిగా మారారు. వీరిద్దరూ మిమ్మల్ని తక్కువ అంచనా వేస్తున్నారు. మోదీ, రేవంత్ దొరికారని వీళ్లు సంబురపడిపోతున్నారు. ఈ ఇద్దరు దిక్కులేని నాడు మీరు గెలిపించారన్న విషయాన్ని ఆ ఇద్దరు నాయకులు మరిచిపోతున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వారి కోసం పని చేశారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్టు.. గెలిపించిన వారిని వదిలేసి ఇతర పార్టీలకు వెళ్లారని కేటీఆర్ మండిపడ్డారు.

**ఫోన్ ట్యాపింగ్ కాదు..వాటర్ ట్యాప్‌పై దృష్టి పెట్టండి**

తెలంగాణలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నా రు. గొంతు ఎండి మంచినీళ్లు మహాప్రభో అని అంటున్నారని, చుక్క నీటికోసం అల్లాడుతున్నారని చెప్పారు. మహిళలు బిందెలు పట్టుకుని తిరగాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో నీటికోసం అల్లాడాల్సిన పరిస్థితి తలెత్తలేదని వెల్లడిం చారు. ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, వివేకా నందతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆ ర్ మీడియాతో మాట్లాడారు. తాగునీళ్లు లేక ప్రజలు, సాగునీళ్లందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇది ప్రకృతి ప్రకోపం వల్ల వచ్చిన కరువు కాదని, అసమర్థ కాంగ్రెస్ వల్ల వచ్చిన కరువని ఆగ్రహం వ్యక్తంచేశారు. నీళ్లు ఉన్నా వినియోగించడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. ఫోన్‌ట్యాపింగ్ మీద కాకుండా వాటర్ ట్యాప్ మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. చేరికల కోసం పార్టీ గేట్లు ఎత్తడం కాదు.. రైతుల కోసం ప్రాజెక్టుల గేట్లు ఎత్తండని ముఖ్య మంత్రికి సూచించారు. హైదరాబాద్‌లో నేడు ఎక్కడచూసినా అక్కడ వాటర్ ట్యాంకర్లు కనిపిస్తు న్నాయన్నారు. నగరంలో ట్యాంకర్ల దందా జోరుగా సాగుతున్నదని విమర్శించారు.

## కలెక్టరేట్ ఆవరణలో చలివేంద్రం

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనం సాక్షి) :** కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీ యమని పేర్కొన్నారు. గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాల నాయకులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ చలివేంద్రంలో డీఎంహెచ్ఓ సుజాత సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు రాగి శ్రీనివాస్, మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమల శారద, సుమలత, టీఎన్జీవోస్ నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, వెలిచాల సుమంత్ రావు, మారుపాక రాజేశ్, భరద్వాజ్, నేరేళ్ల కిషన్, పోలు కిషన్ సేవియా నాయక్, రమేష్ గౌడ్ శంకర్ యాదవ్, కొండయ్య, మన్మీత్ సింగ్, కాళిచరణ్, ప్రభాకర్ రెడ్డి కేశవరెడ్డి, లింగయ్య పలువురు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు నాకు రోల్ మోడల్!

- కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ



**రామగిరి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** తనను పార్లమెంటు సభ్యుడిగా గెలిపిస్తే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. తనకు మద్దతుగా నిలిచిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కు శ్రీధర్ బాబు ఆశీర్వాదంతోనే తనకు పెద్దపల్లి టికెట్ వచ్చిందన్నారు. కాకా వెంకటస్వామి చేసిన సేవలను తాను కోనసాగిస్తానని అన్నారు. తాను 2004లో మొదటి సారి మంత్రి శ్రీధర్ బాబును కలిశానని, అప్పుడే ఆయనతో మీరే నా రోల్ మోడల్' అని చెప్పానని వంశీకృష్ణ అన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే కచ్చితంగా కష్టపడి పనిచేస్తానని నియోజక వర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.

# ఖాకీలకు అవినీతి మరక

- ఆరోపణలు ఫిర్యాదులతో సిఐ బదిలీ, అటాచ్
- ప్రక్షాళన దిశగా జిల్లా ఎస్పీ
- ముగ్గురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఖాకిలకు అవినీతి మరకలుంటాయి. దీంతో వెంటనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రక్షాళనలో భాగంగా చర్యలు చేపట్టారు. పోలీస్ స్టేషన్లో గత కొద్దిరోజుల క్రితం సిఐ కరుణాకర్ తో పాటు 12 మంది సిబ్బందిపై అవినీతి ఆరోపణలు రావడంతో అయన శాఖ పరమైన విచారణ చేపించగా వారిపై అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో చర్యలు తీసుకున్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని మూలవాగు నుండి ప్రతినిత్యం ఇసుక అక్రమ రవాణ జరుగుతుండగా ఇసుక అక్రమ రవాణ దారుల నుండి నెల నెల మామూళ్ల రూపంలో డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.వీటితో పాటు పట్టణంలోని పలువురు వ్యాపారుల నుండి,న్యాయం కోసం స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితుల నుంచి డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి.ఇవన్నీ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో ఎస్పీ అఖిల్ మహాజన్ విచారణ చేపించారు. వారం రోజుల క్రితం ఐదుగురు కానిస్టేబులు ఐదుగురు హెూం గార్డులను జిల్లా ఎఆర్ హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేశారు. అనంతరం సిఐ కరుణాకర్ ను మల్టీ జోన్ హైదరాబాద్ కు బదిలీ అటాచ్ చేస్తూ ఐజి రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రోజుల క్రితం మరో ఇద్దరు కానిస్టేబులపై ఆరోపణలు రావడంతో వీరిని కూడా ఏఆర్ హెడ్ క్వార్టర్కు అటాచ్ చేస్తూ జిల్లా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. అటాచ్ చేసిన వారిలో ముగ్గురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ మంగళవారం రాత్రి ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో స్టేషన్లో రైటర్ విధులు నిర్వహిస్తున్న శంకర్, కానిస్టేబుల్ అరుణ్, సురేష్ ఉన్నారు.పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 12 మంది సిబ్బంది,సీఐ పై చర్యలు చేపట్టడంతో మిగిలిన సిబ్బందిలో భయాందోళన మొదలైంది.ముగ్గురు కానిస్టేబుల్లను సస్పెన్షన్ చేయడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇంక ఎవరెవరు సస్పెండ్ కానున్నారనే ఉత్కంఠ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోంది. ఏది ఏమైనప్పటికీ అవినీతి అధికారులు,సిబ్బందిపై ఉక్కుపాదం మోపుతున్న జిల్లా ఎస్పీపై జిల్లా ప్రజలు అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

## బండి సంజయ్ నాటకాలు ఇక సాగవ్

- ఐదేండ్లలో ఒక్క వాగ్దానమైనా నెరవేర్చలేదు
- రైతులు ధర్నా చేస్తే రబ్బర్ బుల్లెట్లతో దాడి చేసి గాయపరిచిన చరిత్ర బిజెపిది
- బిఆర్ఎస్ నాయకులు రైతుల వద్దకు వెళ్లి క్షమాపణ చెప్పాలి
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజం



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనం సాక్షి) :** ఎన్నోసార్లు రైతులపై రబ్బరు బుల్లెట్లతో దాడి చేసి గాయపరిచిన చరిత్ర భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానిది అని ఎంపి బండి సంజయ్ కుమార్ దొంగ దీక్ష చేసినంత మాత్రాన ప్రజలెవరూ నమ్మరని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత పార్లమెంట్ ఎన్నికలలో బండి సంజయ్ కుమార్ ఇచ్చిన ఏ హామీ నెరవేర్చకపోగా స్మార్ట్ సిటీ పనులలో జరిగిన అవినీతి పై ఏఒక్క రోజు మాట్లాడలేదని నరేందర్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు నిధులు సరిపోకుంటే కేంద్రం నుంచి తీసుకొస్తానని సంజయ్ కుమార్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కన్న తల్లికి అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చెపిస్తానని అన్నట్టు అతను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంటుకు అయిదేళ్లలో ఒక్క రూపాయి నిధులు తీసుకరాని వ్యక్తి ఆరు గ్యారంటీలకు తెస్తాడా అని ఎద్దేవా చేశారు. వంద రోజులలో ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని నరేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కార్చుతున్నారని వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడడం వల్ల మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోయిందని అందువల్ల ఈ రోజు రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ దుస్థితికి కారణమైన బిఆర్ఎస్ నాయకులు రైతుల వద్దకు వెళ్లినప్పుడు క్షమాపణ చెప్పాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రవణ్ నాయక్, బొబ్బిలి విక్టర్, దండి రవీందర్, కుర్ర పోచయ్య, జీడి రమేష్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, బత్తినీ చంద్రయ్య, మెతుకు కాంతయ్య, విద్యా సాగర్, కూన దామోదర్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, మంజుల, తిరుమల, రజిత రెడ్డి, పొరండ్ల రమేష్, నెల్లి నరేష్, సర్వర్ ఖాన్, కీర్తి కుమార్, పెద్దిగారి తిరుపతి, శేహెన్ష, ఇమ్రాన్, కొట్టే ప్రభాకర్, గడమల్ల శ్రీనివాస్, మామిడి సత్యనారాయణ రెడ్డి, అశ్రఫ్, మహమ్మద్ భారీ, బషీర్, జిలకర రమేష్, లింగంపల్లి లక్ష్మణ్, అజ్మత్,సొహెల్, సాయిరాం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

**వేములవాడ గ్రామీణం ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజి పేట నక్కవాగుపై రూ11.50 కోట్లతో నిర్మాణం అవుతున్న హై లెవల్ బ్రిడ్జిని బుధవారము మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చెన్నమనేని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మాజీ పేట, బొల్లారం,లింగంపేట, కోనారావుపేట మండల గ్రామాలలోకి వెళ్లే ప్రజలకు నూతనంగా ఏర్పడే బ్రిడ్జి ద్వారా సౌకర్యం కలుగుతుందన్నారు.వేములవాడ రూరల్ మండలం కోనారావుపేట మండలం,నిజామాబాద్ జిల్లా గ్రామాలు నుండి వర్షాకాలంలో వేములవాడ రావడానికి వరదల దృష్ట్యా ప్రధానమైన ఆర్ అండ్ బి రహదారిలో నక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని గత ప్రభుత్వాన్ని కోరగా రూ 11.55 కోట్లు మంజూరీ చేసిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయని అయన సంతోషం వ్యక్తం చేశారు.అయన వెంట రూరల్ సెస్ డైరక్టర్ ఆకుల దేవరాజం, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల వెంకటేష్, సుమన్, మాజీ ఎంపీటీసీలు అంజయ్య, సంతోష్,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణకు బీజేపీ చేసింది శూన్యం

- దేశ భవిష్యత్తుకు రానున్న పార్లమెంట్ ఎన్నికలు కీలకం
- 6న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సభ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమీ లేదని, బీజేపీతో తెలంగాణకు నష్టమేనని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు రానున్న పార్లమెంట్ ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. బీజేపీ మరలా కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశం ప్రమాదంలో పడుతుందని అన్నారు.సిట్టింగ్ ముఖ్యమంత్రుల అరెస్టు, ప్రతిపక్ష నాయకులను దర్యాప్తు సంస్థలతో ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అకౌంట్స్ ఫ్రీజ్ చేసి ఎన్నికల ప్రచారానికి ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు.రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న హామీలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ నామమాత్రంగా మిగులుతుందని, బీఆర్ఎస్ పార్టీ తన ఉనికిని కాపాడుకునేందుకే అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించామని, మద్దతు ధర అందిస్తామన్నారు.ఈనెల 6న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఎన్నికల ప్రచార సభకు లక్షలాదిగా కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 13 లేదా 14 ఎంపీ సీట్లలో విజయం సాధిస్తుందని, నల్లగొండ ఎంపీ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు చకిలం రాజేశ్వరరావు, అంజద్ అలీ,కక్కిరెని శ్రీనివాస్,రమేష్, శబరి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బ్రాండ్ పేదలకు దూరం



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 2 (జనం సాక్షి) :** పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో సామాన్యులు పడుతున్న ఇబ్బంది నుంచి కొంత ఉపశమనం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం భారత్ బ్రాండ్ పేరుతో రాయితీపై నిత్యావసర సరుకులను అందిస్తోంది. ఈ బ్రాండ్ కింద ఉల్లిగడ్డ ధర పెరిగిన సమయంలో రాయితీపై ఉల్లిగడ్డను విక్రయించారు. దీని ధర తగ్గడంతో ప్రస్తుతం శనగపప్పు, గోధుమపిండి, బియ్యం పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వం బాగున్నా.. ఆచరణలో పూర్తి స్థాయిలో పేదలకు చేరడం లేదు. సరుకుల విక్రయాలను మొబైల్ స్టోర్స్ పేరిట అడపదడపా వాహనాలపై పెట్టి విక్రయిస్తున్నారు. ఆ మొబైల్ వాహనం విక్రయించే సమయంలో అక్కడ అందుబాటులో ఉన్నవారికి రాయితీ సరుకు దక్కుతోంది.

### పేదల కడుపు నిండేదెప్పుడు?

బియ్యం ధరలు పెరిగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం భారత్ బియ్యం పేరిట రూ.29కే కిలో బియ్యం చొప్పున మార్కెట్లో విక్రయిస్తోంది. బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం రూ.50 నుంచి రూ.60ల వరకు వాటి రకాలను బట్టి విక్రయిస్తున్నారు. భారత్ బియ్యం కిలో రూ.29కే విక్రయిస్తుండటం సామాన్యులకు ఊరటే. కానీ.. క్షేత్రస్థాయిలో ఆచరణలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. భారత్ బియ్యం జిల్లాలో భారత్ బియ్యం పేరొందిన స్టోర్స్లో మాత్రమే లభిస్తున్నాయి. ఈ బియ్యం వచ్చిన ఆ స్టాక్స్ ఆన్లైన్ విక్రయాలకే సరిపోతుందని ఆ నిర్వాహకులు కొనుగోలుదారులకు చెబుతున్నారు. దీంతో మధ్య తరగతి ప్రజలు భారత్ బియ్యం కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోతోంది. సామాన్య ప్రజలు సరుకులను సమీపంలోని కిరాణం దుకాణాలు, రైతు బజార్లలో కొనుగోలు చేస్తారు. కానీ.. పేరొందిన స్టోర్స్కు వెళ్లే అవకాశాలు తక్కువ. దీంతో ఆన్లైన్పై అవగాహన కలిగిన ఉన్నత కుటుంబాలకే ఈ బియ్యం అందుతోంది.

### మొబైల్ స్టోర్స్ వద్దు.. రైతు బజార్లు ముద్దు..

మొబైల్ స్టోర్స్ విక్రయాల పేరిట జరుగుతున్న మోసాల్ని అరికట్టాలంటే స్థిరమైన వ్యాపారులకు భారత్ బ్రాండ్ను విక్రయించడానికి అవకాశం కల్పించాలి. ప్రజలు ఎక్కువగా సందర్శించే రైతు బజార్లు, కూరగాయల మార్కెట్లలో వీటిని అందుబాటులో పెట్టాలి. ప్రైవేట్ వ్యాపారులకు బదులు మార్కెటింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండే రైతు బజార్లలో స్థిరమైన దుకాణాలను ప్రారంభించి విక్రయిస్తే సామాన్యులకు బియ్యం అందే వీలుంటుంది.

### వాహనాలపై విక్రయం..

భారత్ బ్రాండ్ కింద ఫిబ్రవరి నుంచి బియ్యం, శనగపప్పు, గోధుమ పిండి విక్రయిస్తున్నారు. ఈసరుకులను వాహనాలపై పెట్టి రద్దీగా ఉన్న ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. ఇలా విక్రయించే సమయంలో కొనుగోలు దారుల నుంచి ఫోన్ నంబర్ సేకరించాల్సి ఉంటుంది. ఒక్కరికి ఒక ప్యాకెట్ మాత్రమే ఇవ్వాలి. గడిచిన రెండు నెలల్లో వేళ్లపై లెక్కించే మేరకే వాహనాలపై సరుకులను విక్రయించారు. ఆపై వాటి ఉనికే లేకుండా పోయింది. శనగపప్పు బహిరంగమార్కెట్లో రూ.90ల నుంచి రూ.110ల వరకు వాటి నాణ్యతను బట్టి అమ్ముతున్నారు. భారత్ బ్రాండ్ కింద విక్రయిస్తున్న శనగపప్పు రూ.60కే అందిస్తున్నారు.

## కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్సులు



**ఖానాపూర్ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్టీసీ ఆదరణ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల శాతం పెరిగినా బస్సుల సంఖ్య పెరగడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం బస్సు ట్రిప్పులు పెంచక ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళలు ఆగ్రహిస్తున్నారు. ఖానాపూర్ నుండి నిర్మల్ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలు కిక్కిరిసి ప్రయాణిస్తున్నా ఆర్టీసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు ట్రిప్పులను పెంచాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా అవకాశాలు వస్తాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మండే ఎండలకు మనిషే కారకుడు



గత రెండు రోజులుగా మన రెండు తెలుగు రాష్ట్రాలలో ఎండలు తీవ్రంగానే ఉన్నాయి. ఇలా ఉండ బోతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తూనే ఉంది. దీనంతటికీ కారణం వాతావరణములో వస్తున్న మార్పులే. మానవ, సహజ కారకాలు రెండూ భూమి వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. అయినా భూతాపం పెరగడానికి అధిక కారకుడు మాత్రం మనిషే..! భూమి వేడెక్కడాన్ని భూతాపం లేదా గ్లోబల్ వార్మింగ్ అంటారు. దీనికి కారణం వాతావరణంలో పెరుగుతున్న గ్రీన్హౌస్ వాయువులే ! వాతావరణంలో వేడిని బంధించే వాయువులను గ్రీన్‌హౌస్ వాయువులు అంటారు. పగటిపూట సూర్యుడు భూమి యొక్క వాతావరణాన్ని వేడి చేస్తాడు. రాత్రి సమయంలో భూమి చల్లబడినప్పుడు వేడి తిరిగి వాతావరణంలోకి ప్రసరిస్తుంది. ఈ ప్రక్రియలో భూవాతావరణంలోని గ్రీన్హౌస్ వాయువుల ద్వారా వేడిని గ్రహించబడుతుంది. ఇది భూమి యొక్క ఉపరితలం వేడెక్కేలా చేస్తుంది. సూర్యుని నుండి ఉష్ణశక్తి భూమికి చేరినప్పుడు భూమి ఈ శక్తిలో కొంత భాగాన్ని గ్రహిస్తుంది. మిగిలిన భాగాన్ని వేడిగా అంతరిక్షంలోకి ప్రసరిస్తుంది. భూమి యొక్క ఉపరితల ఉష్ణోగ్రత ఇన్కమింగ్ మరియు అవుట్గోయింగ్ శక్తి మధ్య ఈ సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది. శక్తి సమతుల్యతలో మార్పు ఫలితమే భూమి యొక్క సగటు ఉష్ణోగ్రత వెచ్చగా లేదా చల్లదనాన్ని నిర్ణయిస్తుంది. ఇది దిగువ వాతావరణంలో భూమిపైన, మహాసముద్రాలలో అనేక ఇతర మార్పులకు దారితీస్తుంది.

**గ్రీన్‌హౌజ్ లేదా హరిత వాయువులు :** కార్బన్‌డైయాక్సైడ్, మీథేన్, న్కైట్రస్ ఆక్స్కైడ్, ఫ్లోరినేటెడ్లను గ్రీన్హౌస్ వాయువులనంటారు. మానవ కార్యకలాపాల కారణంగా పారిశ్రామిక విప్లవం నుండి కీలకమైన గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రతలు పెరిగాయి. కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ సాంద్రతలు గత యెనిమిది లక్షల సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా ఇప్పుడు భూమి యొక్క వాతావరణంలో అధికంగా ఉన్నాయి. పారిశ్రామిక పూర్వ కాలంలో ఉష్ణోగ్రతతో పోలిస్తే రెండు డిగ్రీల సెల్సియస్ పెరుగుదల సహజ పర్యావరణం మానవ ఆరోగ్య శ్రేయస్సుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపడంతోపాటు వాతావరణంలో ప్రమాదకరమైన మార్పులు సంభవించే ప్రమాదం ఉంది. ఈ కారణాన ఉష్ణోగ్రత పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేయాలని అంతర్జాతీయంగా నిర్ణయించడం జరిగింది. మానవ ప్రేరిత భూతాపం ప్రస్తుతం దశాబ్దానికి 0.2 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతోంది. సంవత్సరానికి సుమారు 30 బిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌ను వాతావరణంలోకి విడుదలవుతుంది. పారిశ్రామిక పూర్వ కాలం నుండి ప్రస్తుతానికి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ , మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాయువుల సాంద్రతలు వరుసగా 48శాతం, 250 శాతం, 20 శాతం ఎక్కువగా ఉన్నాయి. 18 వ శతాబ్దం నుండి దాదాపు 280 పార్ట్స్ పర్ మిలియన్ (పి.పి.యం) నుండి 414 పి.పి.యంకి, 722 పార్ట్స్ పర్ బిలియన్ ( పి.పి.బి ) నుండి 1867 పి.పి.బికి, 270 పి.పి.బి నుండి 332 పి.పి.బి కి పెరిగాయి.

**పెరగడానికి కారణాలు:** బొగ్గు, చమురు, శిలాజ ఇంధనాలను కాల్చడం వలన కార్బన్డయాక్సైడ్ , నైట్రస్‌ఆక్సైడ్లు, ఆవులు గొర్రెలు తమ ఆహారాన్ని జీర్ణం చేసేటప్పుడు మీథేన్, నైట్రోజన్ ఎరువులు నైట్రస్‌ఆక్సైడ్లును, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లునుండి క్లోరో ఫ్లోరో కార్బన్లు, ఫోమింగ్ యేజెంట్లు, మంటలు ఆర్పే యంత్రాలు, ద్రావకాలు, పురుగుమందులు , ప్రోపోలెంటలు నుండి క్లోరోఫ్లోరో కార్బన్‌లు, హైడ్రోక్లోరోఫ్లోరోకార్బన్‌లు, హైడ్రోఫ్లోరోకార్బన్‌లు, పెర్ఫ్లోరోకార్బన్‌లు, సల్ఫర్ హెక్సాఫ్లోరైడ్‌లు వంటి ఎఫ్ - గ్యాస్లు వెలువడుతున్నాయి. అటవీ నిర్మూలన, వాహనాల అధిక వినియోగం, పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ కార్యకలాపాలు గ్లోబల్ వార్మింగ్కు కారణాలు. సూర్యుని హానికరమైన రేడియేషన్ల నుండి భూమి యొక్క ఉపరితలాన్ని రక్షించడానికి ఓజోన్ పొర బాధ్యత వహిస్తుంది. కానీ ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్‌ల నుండి విడుదలయ్యే క్లోరోఫ్లోరోకార్బన్లు ఓజోన్ పొర క్షీణతకు దోహదం చేయడం వలన సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమిని చేరి తద్వారా భూమి యొక్క ఉష్ణోగ్రత పెరుగుతుంది. వాతావరణంలోని ఏరోసోల్స్ వాతావరణాన్ని ప్రభావితం చేస్తాయి. ఏరోసోల్‌లు చాలా చిన్నవిగా ఉండే సూక్ష్మ (ఘన లేదా ద్రవ) కణాలు, పెద్ద కణాల వలె త్వరగా ఉపరితలంపై పడకుండా, అవి రోజుల నుండి వారాల వరకు గాలిలో నిలిపివేయబడతాయి. శిలాజ ఇంధనాలు జీవపదార్థాలను కాల్చడం వంటి మానవ కార్యకలాపాలు ఈ పదార్థాల ఉద్గారాలకు దోహదం చేస్తాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వలె కాకుండా ఏరోసోల్‌ల వాతావరణ ప్రభావాలు అవి దేనితో తయారు చేయబడ్డాయి, అవి ఎక్కడ విడుదలవుతాయి అనే దానిపై ఆధారపడి ఉంటాయి. వాటి రంగు ఇతర కారకాలపై ఆధారపడి ఏరోసోల్స్ సూర్యరశ్మిని గ్రహించవచ్చు లేదా ప్రతిబింబిస్తాయి. సూర్యరశ్మిని ప్రతిబింబించే ఏరోసోల్‌లు, అగ్నిపర్వత విస్ఫోటనాల నుండి కణాలు లేదా బొగ్గును కాల్చడం నుండి వెలువడే సల్ఫర్ ఉద్గారాలు వంటివి శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. నలుపు కార్బన్ (మసిలో ఒక భాగం) వంటి సూర్యరశ్మిని గ్రహించేవి వార్మింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (అనేది జాతీయ అంతర్జాతీయ వాతావరణ రాజకీయాలలో పారదర్శకతను ప్రారంభించడానికి ఒక సాధనం. ఇటీవల విడుదల చేసిన క్లైమేట్ చేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (సిసిపిఐ) 2024లో మనదేశం 7 వ స్థానంలో ఉంది. గత యేడాది 8వ స్థానంలో ఉండేది. డెన్మార్క్, ఎస్టోనియా, ఫిలిప్పీన్స్ దేశాలు వరుసగా 4వ, 5వ, 6వ స్థానాలలో నిలిచాయి. మొదటి మూడు స్థానాలు ఏ దేశానికీ కేటాయించలేదు.

**పరిష్కారాలు :** పారిస్ ఒప్పందంలో నిర్ణయించిన విధంగా మనం గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 సీకి పరిమితం చేయాలి. శిలాజ ఇందనాలతో నడిచే వాహనాల స్థానంలో బ్యాటరీ వాహనాలను వాడాలి. ఇందుకు ప్రజలను ప్రోత్సహించాలి. సోలార్, గాలి మరలనుపయోగించి విద్యుత్తును తయారు చేసుకోవాలి. గ్రీన్హౌస్ వాయువులను విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులు బదులుగా బయో ఫెర్టిలైజార్స్ వాడాలి. వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యం కారకాలను గుర్తించి వాటిని అపే ప్రయత్నాలు కొనసాగించాలి. కార్బన్ పన్నులను పెంచాలి. ఎక్కువ సంఖ్యలో మొక్కలను నాటాలి. ప్లాస్టిక్లలకు ప్రత్యామ్నాయాలు వెతకాలి. అవసరం మేరకే ఇంట్లో విద్యుత్తును వాడాలి. అధికంగా ఎ.సిలు వాడకూడదు. వ్యక్తిగత వాహనాలకు బదులుగా పబ్లిక్ ట్రాన్స్పోర్టు వినియోగించాలి. అత్యవసరం అయితేనే విమానాల్లో ప్రయాణించాలి. ప్రజలందరికీ గ్లోబల్ వార్మింగ్ గురించి చైతన్య పరచాలి. ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా భూతాపాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి.



జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

# పతంజలి రాందేవ్ ఖేల్ ఖతం?

***యోగా గురువు గా పరిచయం అయి, పతంజలి పేరిట పలు ప్రొడక్ట్స్ తయారీ, దానికి భారీగా మీడియా లో కోట్ల విలువగల ప్రకటనలు ఇవ్వడం, తద్వారా మందుల వ్యాపారం కూడ చేసాడు. కరోనా కాలం లో మందు తయారు చేసి, కేంద్ర మంత్రుల ద్వారా దానిని ప్రారంభించడం చేసాడు. బీజేపీ ప్రభుత్వం లో రాందేవ్ చాలా పెద్ద ఐకాన్,విఐ పి అయిపోయాడు. డాక్టర్ లను అవహేళన చేయడం, డాక్టర్ లకు కరోనా గురించి ఏమి తెలుసనీ, టర్ టర్ అంటూ ఎద్దేవా చేసే మాటలు, తానేదో సమాజ ఉద్దారకుడి లాగా పదే పదే మీడియా ముందుకు వచ్చి మాట్లాడడం, పీఎం మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా కు దగ్గర మనిషిగా ఉంటూ వస్తున్నాడు. అహం పెరిగి, రాందేవ్ బాబా నెత్తి మీద తనను మించిన వాడు లేడు అంటూ పరిస్థితి విర్రవీగే కాడికి వచ్చింది. సుప్రీం కోర్ట్ పతంజలి ప్రకటనలు ఇవ్వవద్దు అని ఆదేశించినప్పటికి ప్రకటనలు, ఇవ్వడం, పెద్ద పెద్ద స్టేట్ మెంట్ లు ఇవ్వడం మొదలు పెట్టాడు. దీనితో ఈ నెల రెండున సుప్రీం కోర్ట్ ముందు తనని క్షమించాలని రాందేవ్ కోరాడు. రాందేవ్, ఆయన అనుచరుడు బాలకృష్ణ లు రెండు చేతులు జోడించి కోర్ట్ కు క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. ఈయన ఈ దొంగ బాబా బ్లాక్ మనీ కోసం మాట్లాడుతాడు, పీఎం మోదీజీ చెప్పే అచ్చే దిన్ కోసం మాట్లాడుతాడు. జర్నలిస్ట్ లు ప్రశ్నలు అడిగితే నీకు నేను జవాబు ఎందుకు చెప్పాలి? అంటాడు? రాందేవ్***

## దంత్ మంజన్ సంగతేంది?

పతంజలి దంత్ మంజన్ వెజిటేరియన్ అంటాడు, సముద్రం లో ని చేపల బొక్కలతో తయారు అయ్యే దంత్ మంజన్ వెజిటేరియన్ ఎలా అవుతుంది? అని కూడ వాదన ఉన్నది,అనే ప్రశ్నలకు సమాధానం లేదు!దేశంలో అతి ఉత్తమ న్యాయ స్థానం ఆదేశాలను దిక్కరించి ప్రెస్ కాన్ఫరెన్స్ ఎట్లపెడుతారు, ఇందుకు సంబందించిన పరిణామాలు ఎదుర్కొడానికి సిద్ధంగా ఉండండి అంటూ సుప్రీం కోర్ట్ పేర్కొన్నది.మీరు ఎంత పెద్దవారు అయినా కావచ్చు, కాని ఈ దేశం చట్టం మీ కన్నా చాలా ఎత్తులో ఉందని గుర్తు పెట్టుకోండి, అంటూ రాందేవ్, బాలకృష్ణ లను కోర్ట్ హెచ్చరించింది.ఈ నెల 10 న మళ్ళీ కోర్ట్ ముందు హాజరు కావాలని కోర్ట్ పేర్కొన్నది.



## హద్దులు దాటి మాట్లాడుతాడు!

బాబా రాందేవ్ ఆయన శిష్య గణం కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం మద్దతు ఉన్నదని హద్దులు దాటి గత కొన్ని ఏండ్లుగా ఎవరినీ కేర్ చేసేది లేదు, చిత్తం వచ్చినట్లు మాట్లాడుడు, చివరికి సుప్రీం కోర్ట్ ఆదేశాలను కూడ ఖాతరు చేయక పోవడం వల్ల రాందేవ్ పరిస్థితి ఇప్పుడు గందరగోళంగా మారింది. ఐఎంఎ గత ఏడాది నవంబర్ 21 న ఆలోపతి వైద్యమ్ పైన రాందేవ్ కు చెందిన పతంజలి, మీడియా లో తప్పుడు ఆరోపణలు చేయడం జరిగింది అని దాఖలు చేసిన పిటిషన్ మీద సుప్రీం కోర్ట్ మందలించి, అలాంటి ప్రకటనలు చేయవద్దని హెచ్చరించడం జరిగింది. అయినా ప్రకటనలు మానలేదు! దీనితో కోర్ట్ అగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల 10 న రాందేవ్, బాలకృష్ణ లు కోర్ట్ ముందుకు రావాల్సి ఉన్నది. రాందేవ్ బాబా కు అసలు వైద్యం గురించి ఉన్న తెలివి తేటలు ఎంత? ఆయన ఏం చదువుకున్నారు, ఆయన తయారు చేసిన కరోనా ముందుకు కేంద్రం ఏ లెక్కన సపోర్ట్ చేసింది.పతంజలి ప్రొడక్ట్స్ కు ఉన్న గ్యారంటీ లెక్క ఏమిటి?

## వేల కోట్లు ఎలా వచ్చాయి!

అసలు ఒక మాములు యోగా బాబా వేల కోట్ల ఆస్తులకు యజమాని ఎలా అయ్యాడు? ఇతనికి ప్రభుత్వం, రాజకీయ పార్టీ ల నేతల మద్దతు ఎందుకు? ఈయనకు జైల్లో యావజ్జివ శిక్ష అనుభవిస్తూ పలు మార్లు పేరోల్ మీద వచ్చి రాజకీయ ప్రచారం చేస్తున్న దేరాబాబా అలియాస్ రామ్ రహీం కు తేడా ఏమిటి? భారతదేశం కు పట్టిన ఈ దొంగ బాబాల జాడ్యం ఎప్పుడు వదులుతుంది? పొలిటికల్ పార్టీ లకు బాబా ల ఫండింగ్ కూడా ఉంటుందా? గోది ( ఒడిలో ) మీడియా అయితే కేవలం ప్రకటనల రెవిన్యూ కోసం వీరి గురించి ఒక్క వాస్తవం చెప్పరు! చూపరు రాయరు!సభ్య సమాజం మెల్కున్న నాడు ప్రభుత్వం లకు రాజకీయ పార్టీ లకు పట్టిన గతే మీడియా కు సైతం పట్టక మానదు! అందుకే బీ అలర్ట్!

## రామ్ దేవ్ దుకాణం బంద్ కావాలి!

రాందేవ్ బాబా దుకాణం బంద్ కావాలి! ఆయన గుడ్డి భక్తులకు బుద్ది రావాలి!ఆయన సమాజాన్ని తప్పుదారి పట్టించే, కరోనాలో ప్రాణాలు సైతం పణంగా పెట్టి సేవలు అందించిన, ప్రాణాలను కోల్పోయిన వైద్యులను అవహేళన చేసిన దొంగ బాబా ఆటకు ముగింపు పలకాలి! జాగో ఇండియా జాగో! ఆజ్ నహి తో ఫిర్ కభీ నహి!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# ఓట్ల కాలం ప్రగతికి దారి 'దీపం' కావాలి

ఐదేళ్లకోసారి ఓటు వేసే కాలం
ప్రభుత్వాలను నిర్మించే కాలం
జాతి తల రాతను మార్చే కాలం దేశ ఐక్యత
భద్రత సుస్థిరత సంక్షేమం స్వావలంబన సమగ్రత
సార్వభౌమత్వ రక్షకులకు ఓటు వేసే కాలం
రాజకీయ పార్టీల విచిత్ర వేషధారణ నాటకాల
కాలం
ఆయారం గయారం జంప్ జిలానీలకు చరమ
గీతం పాడే కాలం ఊచితాల ఊహల్లో ఓటరును
ఊరడించే కాలం
గ్యారంటీల నినాదాలతో ఓటర్లకు గాలం వేసే
కాలం
స్కీముల స్కాముల దోపిడీ దొంగల పీడనకు
విముక్తి పలికే కాలం సారా చీరల పంపిణీ
కాలం మాయా మాటల మాంత్రికుల కాలం
చుక్క బొక్క బీరు బిర్యానీకి
లొంగి పోయే కాలం మనీ మద్యం ఏరులై పారే
కాలం ఊసర వెల్లుల్లాగ రంగులు మార్చిన పార్టీ
ఫిరాయింపు దారులకు బుద్ధి చెప్పే కాలం బూతు
మాటలు పలికిన నాయకులకు పోలింగ్
బూతులోనే ఓటుతో బుద్ధి చెప్పే కాలం చట్టం
చేయని పని ఓటర్లు చేసే కాలం
ఓటుతో నేర చరితులను అడ్డుకునే కాలం
అక్రమార్కులను అడ్డుకొని
అభివృద్ధి ప్రగతి శీలురను ఎన్నుకునే కాలం
ఉచితాలకు వివిధ ప్రలోభాలకు లొంగకుండా
ఉత్తమ ప్రజా ప్రతినిథులను ఎన్నుకునే కాలం
ఓటుతో అవినీతి అంతానికి బాటేయి
ప్రజాస్వామ్యానికి పీటెయ్యి
ఓటు వజ్రాయుధం ఓటును
అంగట్లో అమ్ముకోకు
జాతి తలరాతను మార్చేది ఓట్ల కాలమే
ఓటరు దేవుల్లే పార్టీల గెలుపు ఓటములు
నిర్ణయించే శక్తి
ఓటరు తెలివితో ఓటు వేయాలి
ఎన్నికల హామీలను అమలు చేయని నాయకుల పై
వేటు వేయాలి
ఓటు ప్రగతికి దారి దీపం కావాలి



నేదునూరి కనకయ్య
ఫ్రీలాన్స్ రచయిత సామాజిక ఆర్థిక విశ్లేషకులు
9440245771

# జ్ఞాపకం

దానం మాటొస్తే కర్ణుడు
ధర్మం గుర్తొస్తే ధర్మరాజు
వీరత్వమంటే అభిమన్యుడు
విజయుడు అంటే అర్జునుడు!
సత్యశీలుడంటే హరిశ్చంద్రుడు
పితృవాక్య పాలకుడంటే రాముడు
సోదరుడు అనగానే లక్ష్మణుడు
స్నేహితుడు అనగానే కృష్ణుడు!
ఇలా ఎన్నో జ్ఞాపకాలు ఇచ్చిన
ఇతిహాసాలున్న చరిత్ర మనది!
లినిన్ను నీవు గుర్తుతెచ్చుకుంటే
లినీకొచ్చే జ్ఞాపకం ఏమిటి?

జగ్గయ్య.జి
9849525802

# జీవితానికి ఆవేదన

జీవితానికి ఆ విధంగా పర్లేదు
ఆవేదంలో యంత్రంలో మనిషి చిక్కి శిల్యమైపోతున్నాడు
యంత్ర భూతముల మారిన మనిషి చివరికి ఏకాంత తీరంలో సేద తీర్చుకుంటున్నాడు
పండుగలు పర్వదినాలు వివిధ రకాల బాధ్యతలను
తీసుకుంటూనే సాగిపోతున్నాడు మానవ జీవితం నేడు కష్టాల కడలిలో కూరుకు పోయింది
ఒక్కసారైనా సంతోష సముద్రంలో ఓలాలాడాల్సిన అవసరం ఉంది
అది ఒక్క పండుగని సంతోష దినం రోజు
ఎవరైనా ఎప్పుడైనా మానవ జీవితంలో సుకాలమయం కావాలి అని కోరుకుంటారు
సర్వేజనా సుఖినోభవంతు అన్నది అందుకే....

డాక్టర్ అంజనా శ్రీ
ఖమ్మం భువనగిరి కోట

# ఈశాన్య రాష్ట్రంలో ఉద్భవించిన గొప్ప శాస్త్రవేత్త సోనమ్ వాంగ్ చుక్

సకల చరాచర జగత్తులో సమస్త ప్రాణికోటికి జీవనాధారం 'నీరు'. నీరు లేనిదే జీవరాశి మనుగడ లేదనడంలో అతిశయోక్తి లేదు. ప్రాణమున్న ప్రతి జీవికి గాలి తర్వాత అత్యవసరమైన ప్రకృతి వనరు నీరు. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల కొద్దీ ప్రజలను ప్రభావితం చేసే తీవ్రమైన సమస్య నీరు. వాతావరణంలో అనేక మార్పులు, వేగవంతమైన పట్టణీకరణ, జనాభా పెరుగుదల, కాలుష్యం, భూగర్భ జలాల మితిమీరిన వాడకం మరియు వర్షపు నీరు తిరిగి భూమి లోకి ఇంకక పోవడం వల్ల నీటి కొరత ఏర్పడుతుంది. ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు మందికి సురక్షితమైన మంచినీరు అందుబాటులో లేదని, దాదాపు సగం మందికి తగిన నీటి పరిశుభ్రత సేవలు లేవని ఐక్యరాజ్యసమితి నివేదించింది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నాయి. అంతేకాదు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న దేశాల్లో భారత్ కూడా ఒకటని కొందరికి మాత్రమే తెలుసు.

లడఖ్ భారతదేశంలోనే అత్యంత అందమైన ప్రదేశం. అద్భుతమైన సహజ ప్రకృతి దృశ్యాలు, ప్రత్యేకమైన సాంస్కృతిక వారసత్వానికి ప్రసిద్ధి చెందింది ఈ ప్రాంతం. హిమాలయాలకు పశ్చిమాన చివరలో ఉన్న లడఖ్ నాలుగు ప్రధాన పర్వత శ్రేణులను కలిగి ఉంది. హిమాలయా, జన్స్కార్, లడఖ్ మరియు కారకోరం అన్నీ దాని గుండా వెళుతుంటాయి. ఇది సముద్ర మట్టానికి 3,000 మరియు 8,000 అడుగుల మధ్య ఉంటుంది. ఇది సింధు నదీ పరీవాహక ప్రాంతంలో ఉంది. చాలా ఎత్తైన ప్రదేశం కారణంగా లడఖ్ వాతావరణం చాలా పొడిగా మరియు చల్లగా ఉంటుంది. లడఖ్లో రాత్రి ఉష్ణోగ్రతలు -30ళీ%జ% కంటే తగ్గుతాయి. ఎడారి ప్రాంతం కావడం చేత ఇక్కడ వృక్షసంపద చాలా తక్కువగా ఉండడం తో పాటు చాలా తక్కువ వర్షపాతం ఉంటుంది. తాగు మరియు వ్యవసాయానికి ప్రధాన నీటి వనరు హిమ నదీ కరిగే నీరు. ఈ ప్రాంతం అధిక ఎత్తులో ఉన్నందున, వాతావరణ మార్పుల కారణంగా హిమ నదీ కరిగే నీరు దిగువ ప్రాంతానికి ప్రవహిస్తుంది మరియు అందువల్ల లడఖ్ ప్రాంతంలో ఏప్రిల్-మే నెలలలో తీవ్రమైన నీటి సంక్షోభం ఉంటుంది. ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రయోగాలు చేసినా ఫలితం లేకపోయింది. నీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో అక్కడి ప్రజలు వలస బాట పట్టారు.

సోనమ్ వాంగ్ చుక్ అనే మెకానికల్ ఇంజనీర్ ఒకరోజు వంతెన కింద నడుచుకుంటూ వెళ్తుండగా, వంతెన కింద భాగం మంచుతో కప్పబడి ఉండటాన్ని గమనించాడు. వాతావరణం కారణంగా చుట్టుపక్కల మంచు కరిగిపోయినా వంతెన కింది భాగం కరగలేదు. బ్రిడ్జి క్రింది భాగాన మంచు ఎందుకు కరగడం లేదో తెలుసుకోవడానికి అనేక ప్రయోగాలు చేసిన తర్వాత సూర్యకాంతి లేనందున మంచు కరగలేదు అనే విషయాన్ని తెలుసుకున్నారు. లడఖ్లో మంచును సూర్యుడి నుండి నీడగా ఉంచగలిగితే మంచు ఎక్కువ కాలం ఉంటుందని వాంగ్ చుక్ గ్రహించాడు. నీటి సమస్యను ఎదుర్కోవడానికి సోనమ్ వాంగ్ చుక్ కి వచ్చిన సరికొత్త ఆలోచనే "మంచు స్తూపం. గురుత్వాకర్షణ శక్తిని ఉపయోగించి ఒక పొడవైన పైపును ఆధారంగా చేసుకుని పైనుండి వాటర్ ని స్ప్రింక్లర్ సిస్టమ్ ద్వారా కిందకి పంపించారు. శీతాకాలపు రాత్రులలో బయట -30 నుండి -50ళీసి ఉండడం వలన పై నుండి నీరు భూమికి చేరే సమయానికి ఘనీభవిస్తుంది మరియు నెమ్మదిగా దాదాపు 30 నుంచి 50 మీటర్ల ఎత్తులో భారీ కోన్ లేదా మంచు స్థూపం ఏర్పడుతుంది. ఫిబ్రవరి 2014లో దాదాపు 150,000 లీటర్ల శీతాకాలపు నీటి ప్రవాహాన్ని నిల్వ చేయగల మంచు స్తూపం ఎవరు ఊహించని విధంగా నిర్మించారు. ఆ తర్వాత క్రమక్రమంగా మంచు స్థూపాల



సంఖ్య పెంచడం జరిగింది. ప్రస్తుతం 27 మంచు స్థూపాలు ఏర్పాటు చేశారు. అలా ఏర్పాటు చేసిన ప్రతి మంచు స్థూపం నుండి రోజుకు 5000 లీటర్ల నీటిని విడుదల చేయడం సోనమ్ వాంగ్ చుక్ ప్రతిభకు నిదర్శనం. సోనమ్ వాంగ్ చుక్ కృషి ఫలితమే నేడు లడఖ్ ప్రాంతంలో నీటి సమస్యకు పరిష్కారం లభించిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**బాల్యమంతా అవమానాలే:** పుట్టిన ఊరిలో స్కూల్ లేకపోవడంతో 9 ఏళ్ల వరకు తల్లి దగ్గర చదివాడు.తర్వాత తండ్రి రాజకీయ ప్రభావంతో మంచి స్కూల్లో అడ్మిషన్ పొందారు. స్కూల్లో టీచర్లు చెప్పే ఇంగ్లీషు పాఠాలు అర్థం కాక చాలా ఇబ్బంది పడేవారు. 9 ఏళ్ల వరకు అమ్మ నేర్పిన స్థానిక భాష మాత్రమే తెలిసిన అతడికి స్కూల్లో టీచర్లు చెప్పే పాఠాలు వింతగా అనిపించి వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మౌనంగా ఉండేవాడు. అందుకే స్కూల్లో అందరూ అతన్ని చదువురాని మొద్దు అని పిలిచేవారు. తోటి విద్యార్థుల అవమానము భరించలేక ఒంటరిగా ఢిల్లీకి పారిపోయాడు. చదువుపై ఆసక్తితో ఢిల్లీలోని విశేష్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ని కలిసి తన పరిస్థితిని వివరించి, తాను రాజకీయ నాయకుడి కుమారుడని, చదువు పూర్తయ్యే వరకు తన ఆచూకీ తల్లిదండ్రులకు మరియు ఎవరికీ చెప్పవద్దని కోరాడు. కొన్ని సంవత్సరాల తర్వాత, వాంగ్ చుక్ తన చదువులో చురుకైన విద్యార్థి గా పేరు పొందాడు. అనంతరం ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు నిజం చెప్పి వారి వద్దకు పంపించేందుకు ప్రయత్నించారు. తల్లిదండ్రుల వద్దకు చేరిన తర్వాత చదువు ఆగకుండా కొనసాగించాడు. వాంగ్ చుక్ ఆర్థిక నిపుణుడిగా ఎదగాలని అతని తండ్రికి బలమైన కోరిక ఉండేది. శ్రీనగర్ ఎన్ఐటీలో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి కొన్ని అనుకోని కారణాల వల్ల మళ్లీ తల్లిదండ్రుల నుంచి విడిపోయారు. తన తండ్రి కోరిక తీర్చనందుకు తండ్రి వాంగ్ చుక్ ను అసహ్యించుకున్నారు. సోనమ్ వాంగ్ చుక్ బాల్యం కష్టాలు మరియు కన్నీళ్లతో సాగింది. లడఖ్ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆయన SECMOL విద్యాసంస్థలు స్థాపించారు.

వాంగ్ చుక్ విద్యా విధానం విప్లవాత్మకమైనది. అతను 1988లో స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్మెంట్ ఆఫ్ లడఖ్ SECMOLని స్థాపించారు. ఈ సంస్థ ఆచరణాత్మక, పర్యావరణ అనుకూల విద్యపై దృష్టి సారించింది. విద్యావ్యవస్థలో గొప్ప మార్పు అవసరమని భావించి విద్యార్థుల బృందంచే స్థాపించబడింది. 10వ తరగతి పరీక్షల్లో విఫలమైన మరియు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించినప్పటికీ వారి విద్య అంతరాన్ని అనుభవించిన లడఖ్ యువతకు ప్రవేశ అవకాశాలను అందించడంలో ఈ సంస్థ ప్రత్యేకత ఉంది. ఇది ఎక్కువగా వారి మాతృభాష లడఖీలో బోధించబడుతుంది. విద్యావేత్త "వాంగ్చుక్" ప్రతి విద్యార్థికి మాతృబాష తప్పనిసరని లడఖీ భాషను పెంపొందించారు. అలాగే వికలాంగ అభ్యర్థులు, అనాథలు మరియు తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ ఇవ్వబడుతుంది. పాఠశాలలో పేద విద్యార్థులకు స్పాన్సర్షిప్ మద్దతును కూడా అందిస్తుంది. SECMOL సాంప్రదాయేతర పాఠశాల గా నిలుస్తుంది. సాంప్రదాయ సంస్థ వలె కాకుండా, ఇది ప్రామాణిక పాఠ్యాంశాలకు కట్టుబడి ఉండదు. బదులుగా, విద్యార్థులకు ప్రాక్టికల్ సైన్స్ మరియు సామాజిక సమస్యల నుండి పబ్లిక్ స్పీకింగ్, గార్డెనింగ్, జంతువులు మరియు చెట్ల సంరక్షణ, లడఖీ పాటలు, నృత్యం మరియు సాంస్కృతిక విద్య లాంటి విభిన్న అంశాలలో శిక్షణ ఇస్తారు. %ూజుజమీూా% లో, ప్రాథమిక దృష్టి విద్యావిషయక పరిజ్ఞానంపై కాదు, విద్యార్థులలో ఆచరణాత్మక మరియు సామాజిక లక్షణాలు మరియు నైపుణ్యాలను అందిస్తుంది.

SECMOL సోలార్ హీటెడ్, ఎకో-ఫ్రెండ్లీ భవనాలను డిజైన్ చేయడం, నిర్మించడంలో యువతకు 2 సంవత్సరాల కోర్సు నిర్వహించింది. SECMOL పూర్తిగా సౌరశక్తితో పనిచేస్తుంది.

ఒకప్పుడు లడఖ్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 5 శాతం మాత్రమే. ఈ కారణంగా విద్యాసంస్థలకు బీజం ఏర్పడింది. లడఖ్ ప్రాంతంలో కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులకు శిక్షణ ఇచ్చారు. ఆ తర్వాత పిల్లలకు అర్థమయ్యే రీతిలో తల్లిదండ్రులు పాఠాలు బోధించారు. దీంతో విద్యార్థుల నైపుణ్యం బయటకు రావడమే కాకుండా తక్కువ సమయంలో 75 శాతం ఉత్తీర్ణత సాధించింది. లడఖ్ ప్రాంతంలో విద్యార్థులకు విద్యను అందించడంలో ఆయన గొప్ప కృషి చేశారు. "మంచు స్థూపం" కొండ ప్రాంతాలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించడంలో మరో మార్గదర్శక ఆవిష్కరణ. 2021లో, అతను లడఖ్ ప్రాంతంలోని సియాచిన్ మరియు గాల్వాన్ లోయ వంటి అత్యంత శీతల ప్రదేశాలలో ఆర్మీ సిబ్బంది ఉపయోగించగల పర్యావరణ అనుకూలమైన సోలార్ హీటెడ్ టెంట్ కూడా నిర్మించారు. లడఖ్లోని భీకరమైన శీతాకాలాలను ఎదుర్కొనేందుకు మట్టితో తయారు చేసిన తక్కువ ధర సౌర-వేడితో కూడిన భవనాలను రూపొందించడంలో కూడా అతను కీలక పాత్ర పోషించాడు.వాంగ్ చుక్ వ్యక్తిత్వం 2009 చిత్రం '3 ఇడియట్స్ లో అమీర్ ఖాన్ కాల్పనిక పాత్ర ఫున్సుఖ్ వాంగ్డు కు స్ఫూర్తినిచ్చింది.

**ప్రత్యేక రాష్ట్ర హెూదా కోసం పోరాటం:** లడఖ్ ప్రాంతానికి రాష్ట్ర హెూదా కల్పించాలని, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్లో చేర్చాలని తదితర డిమాండ్లతో మార్చి 6 నుంచి అత్యంత కఠినమైన వాతావరణంలో కొనసాగిన ఆయన దీక్షకు దేశవ్యాప్తంగా మద్దతు లభించింది. లడఖ్ కు రాష్ట్ర హెూదా కల్పించడం, గిరిజన తెగలను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ లో చేర్చడం ద్వారా స్థానిక స్వపరిపాలన అవకాశం కల్పించడం, స్థానికులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయాలన్నది వారి డిమాండ్లలో ప్రధానాంశాలు. పర్యావరణం కోసం ధిక్కార స్వరాన్ని వినిపించారు. లెక్కలేనన్ని ఆవిష్కరణలకు ఆద్యుడు సోనమ్ వాంగ్ చుక్. 2018లో రామన్ మెగసెసే అవార్డు పొందారు. ఐసీఏ పురస్కారం, సోషల్ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ , రోలెక్స్ అవార్డ్ , ఇంటర్నేషనల్ టెర్రా అవార్డుతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి.



- కోట దామోదర్
9391480475

# చేవెళ్లలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయం

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్




**వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలుస్తాడని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ నియోజకవర్గంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల సన్నాహాక సమావేశంలో భాగంగా వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులుగా గెలపొందిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి గడ్డం డాక్టర్ రంజిత్ రెడ్డి ఇలా పనితీరు చూస్తే తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకంగా తయారైందని ఆయన ఆరోపించారు. అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి తప్ప పరిగి, వికారాబాద్, తాండూర్, చేవెళ్ల మిగతా నియోజకవర్గాలను పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ఎంపీగా గెలిచి ఇతర పార్టీలకు వెళ్లడం సరైన పద్ధతి కాదన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు ఈసారి గట్టిగా బుద్ధి చెప్పాలని 96 కులాలను ఏకం చేసి పేద బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ప్రాంత ప్రజలు అమాయకులు కాదని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా అరాచకాలు 100 రోజుల్లోనే అర్థమైందని ఆమె అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందని ఆమె ప్రశ్నించారు. నిత్యవసర ధరలు పెంచినందు కా డీజిల్ పెట్రోల్ వంటగ్యాస్ ధరలు ఆకాశాన్ని అన్యాయాన్ని ఆమె ఆరోపించారు. శ్రీరామచంద్రుని పూజిద్దాం బిజెపిని తొక్కుదాం అని ఆమె అన్నారు. మంజూరు మస్జిద్‌ల పేరుతో కాలయాపన చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ఓట్లు వేస్తే రాజ్యాంగం మార్చి దేశాన్ని తాకట్టు పెడతారని ఆమె అన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఎమ్మెల్యే కాలే యాదయ్య జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర రెడ్డి, గయువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు అనంతరెడ్డి, గోపాల్ ముదిరాజ్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్‌లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాప్రా డివిజన్‌లో నెమళ్లకు ప్రాణహాని

**కాప్రా, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

జాతీయ పక్షి నెమళ్లకు కష్టం వచ్చి ఇండ్ల మధ్యన బిక్కు బిక్కు మంటూ తిరుగుతున్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా డివిజన్ ఎల్లారెడ్డి గూడ మల్లారెడ్డి గార్డెన్ వెనుక మల్లికార్జున నగర్ కు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలోని చెట్ల మధ్యన 10 నుంచి 20 వరకు నెమళ్ళు ఆవాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నాయి. ఇటీవల అట్టి స్థలంలోని చెట్లను నరికి వేయడంతో ఆవాసం కోల్పోయిన నెమళ్ళు ఇండ్ల మధ్యన బిక్కుబిక్కుమంటూ తిరుగుతున్నాయి. కుక్కలు వెంట పడుతున్నాయి నెమళ్లకు ప్రాణహాని పొంచి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్, సర్కిల్ వన్యప్రాణి విభాగము అటవీ శాఖ అధికారులు స్పందించి కాప్రా ఎల్లారెడ్డి గూడలో నెమళ్ళ సంరక్షణ చర్యలు చేపట్టాలని మల్లికార్జున నగర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఎయిర్ పోర్టులో 12 కిలోల బంగారం పట్టివేత

### మార్చి నెలలో 27 కేసులు నమోదు

**శంషాబాద్, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

గత మార్చి నెలలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెద్ద ఎత్తున బంగారం పట్టుబడింది. ఎయిర్పోర్ట్ కస్టమ్స్ అధికారులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ రూపాలలో ఎయిర్పోర్టుకు తీసుకువచ్చిన 12 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మార్చి నెల మొత్తం బంగారం అక్రమంగా తరలిస్తున్న కారణంగా నిందితులపై 27 కేసులు నమోదు చేశారు. ప్రధానంగా నిందితులు చెక్ ఇన్ బ్యాగేజీ, శరీర అంతర్గత భాగాలలో రహస్యంగా దాచి ఉంచగా, వస్తువులలో దాచడంతో పాటు వస్తు రూపంలోకి మార్చుకొని పేస్టు లాగా తయారుచేసి బంగారాన్ని అధికారులు గుర్తించారు. ఇందులో కస్టమ్స్ అధికారులు ముందస్తు సమాచారం మేరకు అప్రమత్తమై తనిఖీల్లో భాగంగా గుర్తించి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేశారు. 2023-24 వార్షిక సంవత్సరంలో 132 కిలోల బంగారం సీజ్ చేశారు. అక్రమంగా బంగారం తరలిస్తున్న కారణంగా 247 కేసులు నమోదు చేసి 31 మందిని అరెస్టు చేశారు.

# దేశం సుభిక్షంగా సుస్థిరంగా ఉండాలంటే మళ్ళీ మోడీ రావాలి

- మల్కాజ్గిరి నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్
- ఎల్బీనగర్, డిఫెన్స్ కాలనీలలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో ఈటల

ఎల్బీనగర్, ఏప్రిల్ 3(జనం సాక్షి)

ఎన్నికలలో రెండవసారి గెలుపొందడమంటేనే మామూలు కాదు. అలాంటిది మూడవసారి ఎన్నికలలో గెలుపొందడం అనేది అద్భుతమనే చెప్పాలి. నేడు యావత్ భారతదేశం ప్రధాని నరేంద్ర మోదీని మూడవసారి ప్రధానిగా ఉండాలని కోరుకుంటున్నారు. ఆయన మాట్లాడడమే ఒక మెసేజ్ లాంటిందని మల్కాజ్గిరి నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆయన ప్రెస్‌మీట్‌లలో, ఇతర కార్యక్రమాలలో పాల్గొనరు. ఆయన ఏది మాట్లాడినా అది ఒక సందేశం ఇస్తున్నట్లే ఉంటుంది. ప్రపంచానికే భారత్‌ను తిరిగి విశ్వగురు స్థానంలో నిలబెట్టారు. యోగాని ప్రపంచానికి పరిచయం చేసి, అంతర్జాతీయ యోగాడేను ప్రపంచవ్యాప్తంగా పాటించేలా చేశారు మోదీ. భారతీయ సంస్కృతిని, విశ్వాసాన్ని సమున్నతంగా నిలిపేవాడే నిజమైన పాలకుడు అనేది మోదీ భావన. దేశ సంస్కృతిని కాపాడడం కూడా పాలకుని విధి. గతంలో పాలకుల అఘాయిత్యాల వల్ల భారతీయ ప్రముఖ దేవాలయాలు ఎన్నో దోపిడీకి గురయ్యాయి. అలాంటి దేవాలయాలను ఎన్నో పునరుద్ధరించారు. ప్రతీ ఊరికీ గుడి ఉండాలని ప్రజలు కోరుకుంటారు. మన పురాణాలలో ప్రముఖ ఇతిహాసమైన రామాయణానికి గౌరవం ఇచ్చి, అయోధ్య రామాలయాన్ని తిరిగి నిలబెట్టి ప్రజల మనస్సులు చూరగొన్నారు. ఇతర మతాల వారితో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా, దశాబ్దాల తరబడి హిందువులు కోరుకుంటున్న మందిర నిర్మాణం జరిగేలా చేశారు ప్రధాని మోదీ. దేశం సుభిక్షంగా సుస్థిరంగా ఉండాలంటే మళ్ళీ మోడీ రావాలి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనేది ప్రజల నినాదం. అందులో మల్కాజిగిరి కూడా ఉండాలని,



నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి,కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి, అత్తాపూర్, లక్ష్మీ గుడా లో వెలసిన అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కు పాదం మోపారు. బుధవారం ఏసిపి అబ్దుల్ ఖాదర్ దగ్గరుండి శివరాం పల్లి సర్వే నెంబర్ 55 లోని మూడు అక్రమ నిర్మాణాలు, అత్తాపూర్ లోని కోర్టు కేసులోని అక్రమ నిర్మాణం, లక్ష్మి గూడా లోని అక్రమ షెడ్డు నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఏసిపి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ పర్మిషన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని పర్మిషన్ ఒక విధంగా తీసుకొని నిర్మాణాలు ఇష్టానుసారంగా చేస్తే కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు కబీర్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**రాజేంద్రనగర్, ఎప్రిల్ 3 (జనం సాక్షి)**

మహిళ హత్య కేసులో నిందితుడైన పాత నేరస్తున్ని సైబరాబాద్ రాజేంద్రనగర్ ఎస్‌ఓటి పోలీసుల టీమ్ పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 30న ఆరాంఘర్‌లో గుర్తు తెలియని మహిళ హత్య కేసులో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో తప్పించుకు తిరుగుతున్న వల్లెపు శ్రీనుగా షాద్నగర్‌లోని ఫరూక్ నగర్ మండలం వెల్జెర్ల గ్రామంకు చెందిన నేరస్తుడుగా సైబరాబాద్ రాజేంద్రనగర్ ఎస్వోటీ పోలీసులు గుర్తించి నిందుతున్ని అరెస్టు చేసి మైలార్ దేవ్ పల్లి పోలీసులకు అప్పగించారు. ఇంతకు ముందు ఇతను ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో కూడ నిందితుడుగా పోలీసులు నిర్ధారించారు.



## పండ్ల వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం చూపాలి

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 3, (జనం సాక్షి)**

కొత్తపేట్ పాత పండ్ల మార్కెట్ పరిధిలో పండ్ల వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తుల ప్రధాన సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని బాదితులతో పాటు అందికారులను ప్రజానాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పండ్ల వ్యాపారం చేసుకునే కొత్తపేట మార్కెట్ వ్యాపార సముదాయ వర్తక సంబంధిత అధికారులను కలవడానికి బాధితులతో పాటు ప్రజా నాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి కలిసి వారికి న్యాయం జరిగేలా చూడాలని ప్రత్యామ్నాయ స్థలం సముదాయం లో కేటాయించాలని కోరడం జరిగిందని తెలియజేశారు.

# పార్లమెంటులో తెలంగాణ గొంతు వినిపించాలి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 03(జనం సాక్షి)**

పార్లమెంట్లో తెలంగాణ గొంతు వినిపించాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అత్యధికంగా టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. బుధవారం మల్కాజ్గిరి పార్లమెంటు ఎన్నికల సన్నాక సమావేశంలో భాగంగా చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తోడుగా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. జాతీయ పార్టీలు వారి స్వప్రయోజనాల కోసం మాత్రమే పని చేస్తాయని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మాత్రమే రాష్ట్రం కోసం పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. అనంతరం టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్‌లో చల్లని రూపాయి మల్కాజిగిరిలో ఇలా చెల్లుబాటు అవుతుందని ప్రశ్నించారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా పని చేసిన సునీత మహేందర్ రెడ్డికి మల్కాజ్గిరి పై ఇలాంటి అవగాహన లేదని ఆయన ఎద్దేవ చేశారు. మల్కాజిగిరి నుండి పార్లమెంట్కు ఎన్నికైన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుత్బుల్లాపూర్ కు ఏమైనా చేశారా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ శశాంక



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 03 (జనం సాక్షి):**

వేసవిలో తాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ శశాంక వేసవి నీటి ఎద్దడిపై సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరిపడా ఉందని, సరైన ప్రణాళికతో సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయంగా చేతి పంపులు మరమ్మతు చేయించడమే కాకుండా అవసరమైతే వ్యవసాయ బోర్లను లీజుకు తీసుకొని తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చూడాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున జిల్లాలో ఏ ఒక్కరూ వడదెబ్బకు గురి కాకుండా చూడాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వడదెబ్బకు చికిత్స అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఉపాధి కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లి మధ్యాహ్నం 12 వరకు తిరిగి వచ్చేలా చూడాలని పిడి డిఆర్డీఎను ఆదేశించారు. పని ప్రదేశాల్లో చలువ పందిళ్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలో తండాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా తాగునీటి ఎద్దడి ఏర్పడితే నీటి సమస్యను పరిష్కరించడం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని జిల్లా పంచాయతీ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెం. 9347492260కు ఫోన్ ద్వారా గాని, వాట్సప్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, పిడి డిఆర్డీఏ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి అంజయ్య

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 3 (జనం సాక్షి):

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య అన్నారు. బుధవారం బుధవారం యాచారం మండలం నంది వనపర్తి గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పి అంజయ్య మాట్లాడుతూ గత సంవత్సరం పని చేసిన కులీ డబ్బులు నేటికి రాక పోవడంతొ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. గతంలో గ్రూపులు మేట్ల సిస్టం వుండటం వల్ల కూలీలకు ఇబ్బంది లేకుండ వుండేది డబ్బులు కూడా ప్రతివారం వచ్చేది పే స్లిప్పులు వుండటం వలన కూలీ డబ్బులు ఎంత వచ్చేది తెలిసేది ఒకవేళ డబ్బులు రాకపోయినా. స్లిప్పులు వుంటే అధికారుల దగ్గరికి వెళ్ళి అడగటానికి అవకాశం ఉండే ఇప్పుడు పెస్లిప్పులు ఇవ్వడం లేదు కనుక ఫలితంగా ప్రతి సంవత్సరం ఒక కులీ వారం డబ్బులు కోల్పోవల్సి వస్తుంది. ప్రజలమీద భరాల భారాలు మోపింది. కూలీల రెక్కల కష్టం మాత్రం పెంచడం లేదు రోజు కూలి 600 రూపాయలు పెంచాలి సంవత్సరానికి 200రోజులు పని కల్పించాలి. గతంలో వున్న అవకాశాలు మళ్లీ కల్పించాలి. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు (కొత్త పని ప్రారంభమైన) కల్పించడం లేదు. కొలతలు రద్దుచేయాలి. ఫోటో క్యాచర్ తీసి వేయలి. ఉపాధి హామీ చట్టం నీరు పేదలకు కరువులో ఎంతగానో ఉపయోగ పడుతుంది అట్లాంటి చట్టాన్ని ఓర్వలేక బిజెపి ప్రభుత్వం అనేక మార్పులు తెచ్చి క్రమంగా ఉపాధినీ రద్దు చేసే ప్రయత్నం చేస్తోంది కాబట్టి బిజెపి తగిన బుద్ధి చెప్పటం కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి ఉపాధి చట్టాన్ని కాపాడుకోవలనీ కూలీలు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సంద్భంగా ఉపాధి కూలీల కమిటీ వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా నాయకులు యం జంగయ్య పాల్గొన్నారు.

# దంచి కొడుతున్న ఎండలు

- కనీస సౌకర్యాలకు నోచుకోని ఉపాధి హామీ కూలీలు
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్




**కొడంగల్ ఏప్రిల్ 03 (జనం సాక్షి):**

రాష్ట్రంలో ఎండ తీవ్రత చాలా అధికంగా ఉందని ఉపాధి హామీ కూలి పనులు చేస్తున్న వారికి ప్రభుత్వం కనీస సౌకర్యాలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు దంచి కొడుతున్న ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎండ వేడిమికి తట్టుకోలేక సేద తీరడానికి టెంట్లు తదితర సౌకర్యాలను కల్పించకపోవడం శోచనీయమని ఒకవేళ కూలీలకు ఏదైనా జరగరానిది జరుగుతే ప్రభుత్వ అధికారులు, మరియు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిన ఉంటుందని హెచ్చరించారు. ఉపాధి హామీ కూలీలకు 200 పని దినాలు కల్పించాలని ఇప్పుడున్న పరిస్థితుల్లో నిత్యవసరాలను దృష్టిలో పెట్టుకొని దినసరి కూలీ 800 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గైడ్లెన్స్ పాటించడం లేదంటూ ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించకుండా ప్రభుత్వ సొమ్మును అధికారులు దుర్వినియోగం చేస్తున్నారా అని ప్రశ్నించారు.వారం రోజులలోపు ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస సౌకర్యాలు కల్పించకపోతే ఉపాధి హామీ కూలీ పనులు చేస్తున్న కూలీలతో ధర్నా నిరసన కార్యక్రమాలు చేపడతామని అధికారులపై కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.



## కొత్త వర్టికల్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల నిర్మాణం

### స్థలాన్ని పరిశీలించిన ఎండీ సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ తదితర ప్రాంతాల్లో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా నూతనంగా అత్యాధునిక వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు నీటి ఊరట కలిగించేలా ఈ చర్యలు చేపట్టనుంది. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్ల నుంచి అదనంగా సరఫరా చేసే నీటిని శుద్ధి చేయడానికి గండిపేట్ కాండూట్ మీద ఈ వర్టికల్ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లను నిర్మిస్తారు. బుధవారం రోజున గండిపేట్ కాండూడ్ మీద గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ ప్రాంతాల్లో 3 ఎమ్ఎల్డీల సామర్థ్యం కలిగిన 3 అత్యాధునిక వర్టికల్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మించడానికి అనువైన స్థలాన్ని ఎండీ సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్లే జలమండలి ట్యాంకర్లకు డిమాండ్ ఏర్పడిందన్నారు. గండిపేట్, కోకాపేట్, పుప్పాలగూడ సమీప ప్రాంతాల్లో అదనంగా 9 ఎంఎల్డీల మంచి నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్లను రోజూ 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

# ఈవీఎంలు, వీవీ ప్యాట్ల మొదటి దశ విజయవంతం



### జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని 296 పోలింగ్ స్టేషన్లు, 11 ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీవీ ప్యాట్ల ను మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఎంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా, స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కంట్రోల్ యూనిట్లు 125 శాతం, బ్యాలెట్ యూనిట్లు 125 శాతం వివిప్యాట్ లు మాత్రం 140 శాతం తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీనిప్రకారం ప్రస్తుతం ఈ.వి.యం గోదాంలో నుండి 383 బ్యాలెట్ యూనిట్లు, 383 కంట్రోల్ యూనిట్లు 429 వివిప్యాట్ లను ఎంచుకొని పార్లమెంట్ ఎన్నికలకు ఎఆర్ఒ అయిన యం. నగేష్ అదనపు కలెక్టర్ రెవెన్యూకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఎంచుకున్న ఈవియమ్‌ల జాబితా రాజకీయ పార్టీలకు అందజేసారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైనట్లు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఆర్.ఎస్ నుండి సయ్యద్ జమీల్, కాంగ్రెస్ నుండి వేనాచారీ, టిడిపి కే. శంకర్, సిపియం నుండి యం. పరమేశ్వరా చారి, బిజెపి. నుండి డి. ప్రవీణ్, యంఐయం నుండి యంఎ రహీమ్, సిపిఐ (యంఎల్,) డి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీల కాంగ్రెస్‌ను ఓడించాలి

- డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- కాంగ్రెస్ పాలనలో కరువు, విద్యుత్ సమస్యలు
- భారాసను భారీ మెజార్టీతో గెలిపించాలి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్లు నిజమైన పాలన అందించిన భారాస ల మధ్య జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల్లో భారాస విజయం ఖాయమని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. లోక్ సభ ఎన్ని కల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేసిన ప్రజలు వంద రోజుల్లోనే మోసపో యారన్నారు. గత పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడు కోరుకుంటున్నారని తెలిపారు. రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరించి కాంగ్రె స్‌లో చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలపై భారాస నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ భయబ్రాంతులకు గురిచే చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయన్న ఆయన సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు చావు అంచుల్లోకి వెళ్తున్నారని అవేదన చెందారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యేగా పనిచేసిన మల్లు రవి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. భారాస ఎంపీగా గెలిచి పార్టీ మారిన రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు. ఆయన కుమారుడిని బిజెపి ఎంపీగా గెలిపిస్తే 600 ప్రశ్నలు అడుగగలడానని ఎద్దేవా చేశారు.అధికార పార్టీ నేతలు భారాస నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.



**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ**

బీఆర్ఎస్ నేతలను భయబ్రాంతులకు గురి చేసి, కాంగ్రెస్‌లో చేర్చుకుంటూ భారాసను ఖాళీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడమంటే తెలంగాణ ఉద్యమ కారులను అవమానించడమేనన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కేవలం రెండు శాతం ఓట్లేనని తెలిపిన ఆయన కాంగ్రెస్ నాయకులు అధికారం రాగానే ఎగిరెగిరి పడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకటించినా ఇంతవరకు అమలు కాలేదన్నారు.

**మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ**

కాంగ్రెస్ నాయకులు అధికారం అండతో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బెదిరింపులకు కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్న ఆయన కార్యకర్తలపై పోలీసులు పెట్టే అక్రమ కేసులపై అవసరమైతే నల్ల కోట్లు తొడుక్కొని కోర్టుల్లో వాదించేందుకు తాను, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా గత ప్రభుత్వ హయాంలో ఎంతో మంది పేద పిల్లలను కార్పోరేట్ స్థాయిలో సంక్షేమ గురుకులాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేలా కృషి చేశారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ లను చిత్తుగా ఓడించి నాగర్ కర్నూల్‌లో భారాస అభ్యర్దిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సన్నాహక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయి చంద్, పార్టీ రాష్ట్ర బిఅరెస్ నేత, రంగినేని అభిలాశ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి భీముడు పలువురు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.
- జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్.

**గద్వాల నడిగడ్డ, మార్చి 3 జనం సాక్షి.**



ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి చికిత్స, అవసరమైన మందులు పొందాలని అన్నారు. ఓ.ఆర్. యస్. ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

# అంగన్ వాడీ ప్రీ స్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో గల అంగన్ వాడి ప్రీ స్కూల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రీ స్కూల్‌లో తరగతి గదులను పరిశీలించారు. ప్రీ స్కూల్ పరిసరాలతో పాటు వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూడాలని చెప్పారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందజేయాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. విద్యా బోధన హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం వేసవి ఉన్నందున పిల్లలను వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి అంగన్వాడి టీచర్లకు ఆయన సూచించారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 03(జనం సాక్షి)**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయం గోపాలపేట మండల పరిధిలోని ధనసింగ్ తండాలో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్, ప్రత్యేక అధికారి లక్ష్మి బాయితో కలిసి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం వద్ద మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అధిక సంఖ్యలో హమాలీలను నియమించుకోవాలని, వెనువెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించేవిధంగా పక్కా ప్రణాళికతో పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన అన్నదాతలు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకుండా కనీస మద్దతు ధర కల్పించి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు తాగు నీరు, చలువ నీడ సహా ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలనీ చెప్పారు. ఈ కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం రావచ్చని ఇంచార్జిని ఆరా తీయగా 20 వేల బస్తాలు రావచ్చని అంచనాగ తెలిపారు. అనంతరం తండాలో తాగునీటి సరఫరాపై పంచాయతీ సెక్రటరీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముందుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు.ఎమ్మార్వో శ్రీనివాసులు, యంపివో హుస్సేనప్ప, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, వ్యవసాయ అధికారులు, పిపిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కలిసికట్టుగా పనిచేసి వంశీచందర్ రెడ్డిని గెలిపించాలి

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

కలిసికట్టుగా పనిచేసి వంశీచందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్ ఎమ్మెల్యే నివాసంలో జరిగిన మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మక్తల్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి అన్ని వర్గాల వారిని కలుపుకుపోయి మక్తల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీ ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్వి రామారావు, బి.నర్సింలు, ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గీతా సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే. సిద్దార్థ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పోలీస్ పటేల్ చంద్రశేఖర్ రెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సూర్యప్రకాష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవికుమార్ యాదవ్, గోపాల్ రెడ్డి, కావాలి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 03 (జనంసాక్షి)**

ఖిల్లా ఘనపురం మండలం వెంకటం పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, క్యామా రాజు, మాజీ మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, శ్యామ్, పరశురాములు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు అభివృద్ధి చెందాలంటే యువతకే పట్టం కట్టాలి

### పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం

**మక్తల్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**



పాలమూరు అభివృద్ధి చెందాలంటే లోకల్ యువతకే పట్టం కట్టాలని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు పరిధిలో ఇప్పటివరకు గెలిచిన ఏ జాతీయ పార్టీ కూడా ఏడు నియోజకవర్గాల్లో ఉన్న యువతకు ఎలాంటి ఉపాధి మార్గాలు చూపలేదని ఆయన అన్నారు. ఉమ్మడి పార్లమెంటు యువతను మోసం చేస్తూ రాజకీయ నాయకులు పబ్బం గడుపుతున్నారని ఆయన ఆగ్రా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ ఇప్పటివరకు ఏ నియోజకవర్గంలో ఏ యువతకు ఉపాధి కల్పించారో వారు చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్ల అవసరం కోసం ఇప్పుడు పార్లమెంటు పరిధిలో వచ్చి పచ్చి అబద్దాల మేనిఫెస్టో బయటపెట్టి మరోసారి పాలమూరు పార్లమెంటు యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో బిజెపి పార్టీ అధికారంలో ఉన్నది కదా ఎందుకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉండి వరకు 100 రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న వారు చెప్పిన పేద ప్రజల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని వారు అన్నారు. యువతకు ఉపాధి కల్పించేలా ఏడు నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగప్ప రిటైర్డ్ టీచర్, జనార్ధన్, శేఖర్ గౌడ్, వబన్న, బల్ల శివన్న నర్సింలు ఉన్నారు.

# మహబూబాబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల బరిలో బీసీ సమాజ్

### బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు

**మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 03 (జనం సాక్షి)**




వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల బరిలో బీసీ సమాజ్ పోటీలో ఉంటుందని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ఓ ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థులుగా రెడ్డి సామాజిక వర్గాలకు కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ తాము ఎన్నో రోజులుగా మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రజా గర్జనల పేరుతో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు సీట్లు కేటాయించాలని వినతి పత్రాలు ఇచ్చి కోరడం జరిగిందన్నారు. కానీ అన్ని రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలకే ఎంపీ టికెట్ కేటాయించడం జరిగిందని, దీంతో మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో 65 శాతం ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎంపీ బరిలో బీసీ సమాజ్ ఉంటుందన్నారు. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు అన్యాయం చేస్తూ పార్టీలో ప్రాధాన్యతను తగ్గిస్తూ ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఈ మధ్యన చాలా జరిగాయని, ఇక చూస్తూ ఊరుకునే పరిస్థితి బీసీ సమాజానికి లేదని, భారతీయ జనతా పార్టీలో చాలా మంది బీసీ నాయకులు తమ పదవులకు సైతం రాజీనామాలు చేసి స్వచ్ఛందంగా బయటకు రావడం జరిగిందన్నారు. ఇటువంటి సంఘటనలన్నీ మనం నిశితంగా పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చి 'మన ఓట్లు మనమే వేసుకుందాం' మన బీసీ ఓట్లు మనకే అనే నినాదంతో ఈసారి పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సమావేశాలతో ముందుకెళ్లి బీసీల్లో చైతన్యాన్ని తీసుకువచ్చి అందరం ఒక తాటిపైకి వచ్చి ఈసారి బీసీనీ పార్లమెంటుకు పంపే విధంగా అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలతో కలిసి నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. అనంతరం బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబాబ్ నగర్ అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో ఎన్నో రోజులుగా బీసీ సమాజ్ ఆద్వర్యంలో చేపడుతున్న పలు కార్యక్రమాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రజా గర్జనలకు చాలా పెద్ద ఎత్తున బీసీ సమాజం నుంచి స్పందన వచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ సమాజ్ బరిలో ఉంటూ బీసీలను చైతన్యవంతం చేస్తూ ఏకతాటిపైకి తీసుకువచ్చి ఈసారి బీసీ నీ గెలిపించి, పార్లమెంట్‌కు పంపుతూ బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామని, ఇందుకుగాను అన్ని బిసి సామాజిక వర్గాలు తమకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనరాజ్, నీలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తం, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు డీకే నాయి, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్లు సవారి సత్యం, రుద్రారం సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర కన్వీనర్ శేఖర్, ఆరెకటిక సంఘం నాయకులు శ్రీనివాస్, సాగర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణిల్ చందర్, బీసీ సభ్యులు రఘు, విశ్వనాథ్, తిరుపతయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహభావానికి ప్రతీకలు

### ఓపెన్ టు ఆల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 03 (జనంసాక్షి)**

క్రీడలు స్నేహభావానికి ప్రతీకలని క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దేహదారుద్యం పెంపొందితోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కుప్పిరెడ్డి వరలక్ష్మి కుమారులు అశోక్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తన తండ్రిగారైన కుప్పిరెడ్డి చంద్రారెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ క్రికెట్ పోటీలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత విద్యతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని క్రీడలతో అంతర్జాతీయ సాయి గుర్తింపును పొందవచ్చునని వారు పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడలను స్ఫూర్తిదాయకంగా తీసుకుని ఎలాంటి సమస్య లేకుండా క్రీడ పోటీలను కొనసాగించాలని వారూ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, ఎంపిటిసి సాయిభార్గవి, రాజశేఖర్ శెట్టి, దామోదర్, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, సిద్దయ్య, నాయకులు సుదర్శన్, శేఖర్ రెడ్డి, గట్టు యాదవ్ తిరుపతిరెడ్డి నరసింహారెడ్డి, యువకులు భాస్కర్ రెడ్డి కురుమూర్తి రాజ వర్ధన్రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విధి దిపాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**కృష్ణ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**

మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామంలోని టై రోడ్డు వద్దా 167 జాతీయ రహదారి పై సెంట్రల్ హైమాస్ట్ లైట్లను బుధవారం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. టైరోడ్ లో జాతీయ రహదారిపై నూతన హంగులతో కూడిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి గడపకి చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని దాంట్లో భాగంగానే అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గుడెబల్లూర్ గ్రామంలో సైతం ఐమాస్ లైట్లను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, కృష్ణ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లె సురేష, మెకానిక్ ఆంజనేయులు కొంకల రామకృష్ణ, మెకానిక్ చంద్రు తదితరులు ఉన్నారు.



*అన్నం పూర్తిగా మానేసి మిల్లెట్ (చిరుధాన్యాలు) డైట్ పాటించడం మంచిదేనా. చిన్నప్పటి నుంచి మనకు అలవాటైన వరి అన్నాన్ని నెలల తరబడి వదిలిపెట్టడం వల్ల ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందా! మిల్లెట్ డైట్ తీసుకొనే వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?*

# చిరుధాన్యాలు రోజూ తినొచ్చా?

మనం పుట్టినప్పటి నుంచి వరి అన్నం తింటున్నాం. అలాంటిది షుగర్ అదుపులోకి రావాలనో, బరువు త్వరగా తగ్గాలనో ఉన్నట్టుండి దాన్ని పూర్తిగా మానేసి చిరుధాన్యాల మీద ఆధారపడటం మంచిది కాదు. ఇందులో ఉండే హై ఫైబర్ వల్ల జీర్ణవ్యవస్థ మీద ఒక్కసారిగా భారం పెరిగిపోతుంది. అందులో నూ ఈ ఆహారం కొందరికి పడొచ్చు. కొందరికి పడకపోవచ్చు. కాబట్టి మూడు పూటలా మిల్లెట్‌డైట్‌కి వెంటనే మారిపోకూడదు. నెమ్మదిగా దీన్ని అలవాటు చేసుకోవడం ముఖ్యం. ముందు ఒకసారి తీసుకునే ఆహారంలో దీన్ని చేర్చుకోవాలి. ఉదాహరణకు బ్రేక్‌ఫాస్ట్.. మిల్లెట్ ఇడ్లీ, దోశ, ఉప్మాలాంటివి వారంలో రెండు మూడుసార్లు తీసుకోవడం మొదలుపెట్టి కొద్ది రోజుల తర్వాత రోజూ తీసుకోవచ్చు. అందులోనూ దోశల్లాంటి వాటికి సగం బియ్యం సగం మిల్లెట్‌లు.. ఇలా ఉండేలా చూసుకోవాలి. అంటే మనం రోజూ తినేవాటితో వీటిని కలిపి తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం విషయానికి వస్తే.. రాగి ముద్ద, బియ్యంలో కొర్రలు లేదా ఇతర మిల్లెట్లు కలిపి అన్నంలా వండుకోవచ్చు. ఇలా అలవాటు చేసుకున్నాక, మొత్తంగా చిరుధాన్యాలు తినొచ్చు. అది కూడా మొదట్లో రోజు విడిచి రోజు తినాలి. ఇలా అల్పాహారం, మధ్యాహ్న భోజనం అలవాటయ్యాక, రాత్రి కూడా మిల్లెట్లు తినడానికి ప్రయత్నిం చొచ్చు. చపాతీల్లాంటివి తినేవారు గోధుమ పిండి, మిల్లెట్ పిండి కలిపి చేసుకోవచ్చు. అలాగే మల్టీగ్రెయిన్ ఆటా.. అంటే రాగులు, కొర్రలు, జొన్నలు అన్నీ కలిపి పట్టించుకున్నవి తినొ చ్చు. ఇలా అలవాటు అయ్యాక.. మన ఇష్టాన్ని బట్టి ఏవో ఒక రెండు మిల్లెట్‌లు రెగ్యులర్‌గా ఉండేలా చూసుకోవాలి. ఇలా నెమ్మదిగా మూడు పూటలా మిల్లెట్ డైట్ అలవాటు చేసుకోవ చ్చు. అందులోనూ ఒక్కో రోజు ఒక్కో రకం చొప్పున.. కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జలు.. అన్ని రకాలూ తినగలిగితే మంచిది. వారంలో నాలుగు లేదా అయిదు రోజులు ఈ మిల్లెట్ డైట్ పాటిస్తున్నా సరే, మిగతా రెండు మూడు రోజులు చక్కగా మామూలు భోజనం చేయొచ్చు. అయితే చిరుధాన్యాలు సరిగ్గా ఉడకకపోతే అజీర్తి చేయడం, కడుపునొప్పి రావడంలాంటివి జరగొచ్చు. అందుకే రాత్రంతా నానబెట్టి వండుకోవాలి. లేదా పిండిపట్టుకోవాలి. వీటిలో ఉండే గాయిట్రో జెన్‌లు అయోడిన్ శోషణను ఇబ్బంది పెడతాయి. అందుకే థైరాయిడ్ సమస్య ఉన్న వాళ్లు తప్ప కుండా పోషకాహార నిపుణు ల సలహా మీదే ఈ డైట్ పాటించాలి.



### చిరుధాన్యాలు.. రకాలు..

తృణధాన్యాల్లో దాదాపు పది రకాలకు పైగా ఈ చలికాలంలో మనకు విరివిగా లభిస్తాయి. వాటిలో ప్రధానమైనవి జొన్న లు, సజ్జలు, కొర్రలు, వరిగలు, రాగులు, ఊదలు, సామలు, అండుకొర్రలు వంటివి ఎక్కువగా వినియోగిస్తారు.

దీనిలో ఉండే ప్రోటీన్లు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడం లో సాయపడు తుంది. జీర్ణ ప్రక్రియకు.. చిరు ధాన్యా లు మలబద్ధకం, గ్యాస్ సమ స్యలు, మొలలు వంటి వ్యాధులను నివారి స్తుంది. జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. ఇమ్యూనిటీ బూస్టర్.. ప్రోటీన్లు అధిక మోతాదులో ఉండే తృణధాన్యాలను మన రోజూ వారి ఫుడ్ జాబితాలో చేర్చితే అది వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

### ప్రయోజనాలివి..

అధిక సంఖ్యలో యాంటీ ఆక్సిడెంట్లు.. మిల్లెట్స్ లో అధిక మోతాదులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. రక్తంలో షుగర్ లెవల్స్.. ఫైబర్ అధికంగా ఉండే చిరుధాన్యాలు రక్తంలోని షుగర్ స్థాయిలను అదుపు చేయడంలో సాయపడతా యి. సాధారణంగా దీనిలో గ్లైసిమిక్ ఇండెక్స్(జీఐ) షుగర్ స్థాయిలో పెరగకుండా అదుపు చేస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్.. మిల్లెట్స్ ఉండే ఫైబర్ శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా అదుపు చేస్తుంది. అలాగే

### బరువు తగ్గడంలో ఉపకారి..

శరీర బరువు తగ్గడానికి చిరుధాన్యాలు బెస్ట్ ఫుడ్ అని నిపుణులు చెబుతున్నారు. దీని ద్వారా అందేలో కేలరీలు, గ్లూటెన్ ఫ్రీ బరు వు తగ్గడానికి ఉపకరిస్తాయి. అలాగే రోజంతా మిమ్మల్ని చురుకు గా ఉంచడంతో పాటు ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేస్తాయి.

# సృజనాత్మక అక్షరీకరణ శోభా(రాణి)



జీవితంలో తాను ఒక్కతే శిఖరంలా ఎదగడం కాదు, ఒక అరణ్యంలా మనుషుల మధ్య స్వచ్ఛమైన ఉపిరి కోసం విస్తరించాలని భావించిన మనస్తత్వం డా.కందాల శోభారాణిది. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలోని కందాల అనసూర్య, రామచంద్రయ్య దంపతులకు మూడవ సంతానంగా జన్మించారు. మధ్య తరగతి శ్రామిక జీవితంలోని కష్టాలను, కన్నీళ్లను పక్కకు నెట్టేసి విద్యపై ఆసక్తితో ముందుకు సాగింది. బాల్యం నుండే మూఢవిశ్వాసాలను వ్యతిరేకించేది. స్వతంత్రమైన భావాలతో ఇతరులకు భిన్నంగా ఆలోచించడం ఆమె ప్రత్యేకత. ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్‌యు మాజీ అధ్యక్షుడు తాటిపాముల రమేష్‌ను ఆగస్టు 9, 2002న ఆదర్శ వివాహం చేసుకొన్నారు. ఇక్కడి నుంచే ఆమె జీవితం రకరకాల కొత్త మూలమలుపును తిరగడం ప్రారంభమైంది. కుటుంబానికే పరిమితం కాకుండా యధావిధిగా ఉన్నత విద్యను కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్ నుంచి 2006లో ఎంఏ(తెలుగు) పూర్తి చేసింది. 2012లో 'తెలుగు సాహిత్య విమర్శ-స్త్రీల కృషి' అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశారు. 2006లో రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తెలుగు కాంట్రాక్టు అధ్యాపకురాలుగా బోధన ప్రారంభించారు. క్రమంగా ఎదిగి కాకతీయ విశ్వవిద్యాలయంలోని మహాత్మ జ్యోతిరావు పూలె సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు సంచాలకులుగా బాధ్యతలు నిర్వహించారు.

డాక్టర్ కందాల శోభారాణి కవిత్వం మొత్తం ఒక సగ్రమైన కవితా సంపుటిగా రావాల్సిన అవసరం ఉంది. శోభ మరణం తర్వాత ఆమె సహచరుడు టి.రమేష్ నుంచి నేను సేకరించిన కొన్ని కవితలను ఉద్దేశించి శోభారాణి కవితల్లోని అంతరంగాన్ని నాకున్న పరిమిత జ్ఞానంతో మీ ముందు విశ్లేషించడానికి ప్రయత్నం చేస్తాను. వీరి కవిత్వంలో తెలుగు సమాజం, సామాజిక సంఘర్షణలు, స్త్రీవాద దృక్కోణంలో తన కలాన్ని కరవాలంగా ఎత్తిపట్టారు. స్త్రీవాద దృక్పథంతో మార్క్సిస్టు ఆలోచన విధానంలో సమాజం పడుతున్న సంఘర్షణను చిత్రిక పట్టారు. తెలంగాణ అస్తిత్వ ఉద్యమకాలంలో విద్యార్థినిగా కాకతీయ విశ్వవిద్యాలయంలో క్యాంపస్‌లో అడుగుపెట్టారు. సమాజంలోని వివిధ సమస్యలకు, సంక్షోభాలకు కవయిత్రిగా స్పందించారో ? లేక ప్రగతిశీల విద్యార్థి ఉద్యమకార్యకర్తగ తన కలానికి పదునుపెట్టారో శోభారాణి కవితలను చదివితేనే మనకు అవగాహన కలుగుతుంది. తాను కవిత్వం కేవలం పొద్దుపోకపోవడం వల్ల రాసింది కాదు. అక్షరాల కాగడాలను వెలిగించి సమాజంలో కమ్ముకొన్న అసమానత చీకట్లను తొలగించాలని తపన కలిగిన విద్యార్థి రాజకీయాల నుంచి వచ్చిన ఉద్యమకారిణి.

విశ్వవిద్యాలయంలో, సమాజంలో జరుగుతున్న వామపక్ష రాజకీయాల జ్ఞానాన్ని స్పష్టత పరచుకుంటూనే కవయిత్రిగా తనను తాను నిర్మించుకునే ప్రయత్నం చేసింది శోభ. కాకతీయ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న రోజుల్లో ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహేలాంటి ఆచార్యుల ఆలోచన విధానం శోభను ప్రభావితం చేసి వుంటుంది. సమాజాన్ని, వాటిలోని అంతరాల దొంతరలను అధ్యయనం, ఆలాపనతో అవగాహన పెంచుకున్నారు. ముఖ్యంగా స్త్రీవాద ఆలోచన దృక్పథం, మార్క్సిస్టు సాహిత్య పరిశీలన విధానంలో తన ప్రాపంచిక దృక్పథాన్ని మరింత విస్తృతం చేసుకున్నారు. ప్రతీ కవి తన సృజనాత్మక అక్షరీకరణల్లో తమ తాత్విక దృక్పథాన్ని తనకు తెలియకుండానే తమను తాము ఆవిష్కృతం చేసుకుంటారు. తమ మనోప్రపంచం ద్వారా సమాజంలో జరుగుతున్న పరిణామాలను, పరిస్థితులను ఏ విధంగా మార్పును కోరుకుంటున్నారో రచయితల సృజనాత్మక శైలి వారిని పట్టి చూపిస్తుంది. డాక్టర్ కందాల శోభారాణి మీద కవిత్వ సృజనాత్మక ప్రభావం మీద ఆమె కార్యాచరణ, ఆలోచన దృక్పథం కవిత్వంలో కనిపిస్తుంది. 'అమ్మ పనిముట్టయి



పోయింది'(2005) కవితలో..

"మొదట ఆమె వీరవనిత
తర్వాత ఆమె అయ్యింది మాతృదేవత
అక్కణ్నించి మొదలయ్యింది హీనత
బిడ్డల్ని ఆమె ప్రేమించినంత
వరెవ్వరూ ప్రేమించ లేదు
సమస్యంతా అమ్మను అమ్మలా, మనిషిలా ఎలా చూడాలన్నదే నేను అమ్మనో బొమ్మనో కాకుండా
మనిషిగా ఎలా నిలబడాలన్నదే!!

అంటూ ముగిస్తుంది. పితృస్వామ్య ఆధిపత్య వ్యవస్థలో మాతృత్వంతోనే 'ఆమె' త్యాగాల కష్టాలు మొదలవుతాయని చెబుతుంది. మహిళ తన కోసం కాకుండా సమాజంలో శ్రామిక బానిసయ్యిందో మనిషిగా ఎందుకు కాకుండా పోయిందోనని ఆవేదన వ్యక్తం చేస్తుంది.

సమాజంలోని వివిధ సందర్భాలకు స్పందిస్తూ వివిధ సాహితీ సంస్థలు ప్రచురించిన కవితా సంకలనాల్లో శోభారాణి విస్తృతంగా కవితలు రాసి తను కవయిత్రిగా వ్యక్త పరచుకున్నారు. అత్యాచారాలపై నిరసనగా "ఉద్విగ్న" కవితా సంకలనంలో 'దహించి శాంతిస్తాను' అంటూ నిరసనాగ్రహంతో అక్షరాలను సంధించారు. భారతీయ సమాజంలోని భూస్వామ్య, పితృస్వామ్య ఆలోచన విధానమే మహిళను అంగడి సరకుగా మార్చిందని ఆందోళన పడుతుంది. కుటుంబ వ్యవస్థ, సమాజం భిన్న పార్శ్వాల మహిళలను శ్రమ దోపిడికి గురిచేస్తున్న వైఖరిని నిరసిస్తుంది.

ఆదివాసీ ప్రజాపోరాటాల పట్ల శోభకు స్పష్టమైన దృక్పథం కలిగి వుంది. వారి జల్,జంగల్, జమీన్ ప్రజాఉద్యమాల పట్ల సానుభూతిని కలిగి ఉంది. ఆదివాసీ పోరాటాల పట్ల కాకతీయుల నుంచి నిజాం పాలకులు, ఆధునిక బూటకపు ప్రజాస్వామ్యం ఆదివాసీ ప్రజలపట్ల అనుసరిస్తున్న వైఖరులను దునుమాడినారు. పాలకులు ఎవరైనా ఆదివాసీల ఆకాంక్షలను నీరుకారుస్తూ నిర్లక్ష్యం చేశారని చెబుతుంది. ఆదివాసీల ఉద్యమాలు చారిత్రక సాంస్కృతిక పునాదిరాళ్లుగా నిలిచిన సమ్మక్కసారలమ్మ ధీరత్వాన్ని ఎత్తిపడుతుంది. కాకతీయ రాజులపై సమరం సాగించిన వీరవనితలు సమ్మక్కసారలమ్మల పరాక్రమ అమరత్వాన్ని సున్నితంగా ప్రశంసిస్తుంది. మరోవైపు గ్రీన్‌హంట్ ఆపరేషన్ ముసుగులో అడవిబిడ్డలపై అమలవుతున్న ఆరాచక హింసను బహిరంగకుట్రగా నిరసిస్తారు.

ప్రపంచాన్ని శాసించాలని విఫలయత్నం చేస్తున్న సామ్రాజ్యవాదుల కుట్రలు వివిధ రూపాల్లో విస్తరిస్తూనే ఉంటాయి. ప్రజలు ఎపుడూ శాంతిని మాత్రమే కాంక్షిస్తారు. సామ్రాజ్యవాద మార్కెట్ మాయాజాలం, దోపిడీ విస్తరణ కాంక్ష దేశాల మధ్య అగ్గిరాజేయడం అగ్రరాజ్యాల కుట్రలను అర్థం చేసుకోవడంలో శోభరాణి అంతర్జాతీయ అవగాహన కలిగివున్న తీరును మనల్ని ఆలోచింప చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాల వెనక కుట్రదారులు ఆయుధ వ్యాపారులేనని వెల్లడిస్తారు. సాహిత్య అధ్యయనంలో తాను పొందిన అవగాహన, జ్ఞాన సంపదను కార్యాచరణకు జోడిరచింది. మానవ హక్కుల వేదిక నాయకుడు, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బుర్ర రాములు ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రచార ఉద్యమంలో తనదైన పాత్రను పోషించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మానవ హక్కుల వేదిక జిల్లా బాధ్యురాలుగా పనిచేశారు. ఇదే క్రమంలో తెలంగాణ ఉద్యమంలో కూడా మహిళా నాయకురాలిగా కీలకంగా తన బాధ్యతలను నిర్వర్తించారు. జిల్లాలోని మహిళలను, విద్యార్థునులను, ఉపాధ్యాయులను తెలంగాణ ఉద్యమం పట్ల చైతన్యం చేయడంలో ముందువరసలో నడిచారు. ఆయాకాల సందర్భాలలో వివిధ సాహితీ సంస్థలు, తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా చేపట్టిన సాహిత్యకార్యక్రమాల్లో నిరసన అక్షరమై, తెలంగాణ కోసం కవిత్వమై నినదించారు.

యువకులు ఆదర్శంగా తీసుకొని మన జీవితాల్లో అధ్యయనం, ఆచరణ, సృజనాత్మకత నిరంతర భాగస్వామ్యం చేసుకోవాల్సిన అవసరం మనకు ఉంది. సాధారణమైన మనుషులను పరిపూర్ణమైన మానవులుగా తీర్చిదిద్దగలిగిన శక్తి కేవలం అధ్యయనమే. మనుష్యుల్లోని అధ్యయనశీల స్వభావమే ఆధునిక నూతన మానవులుగా ఆచరణలోకి మార్గం వేయగలుగుతుంది. ఆ క్రమంలోనే ప్రయాణిస్తున్న డాక్టర్ శోభారాణి అర్థాంతరంగా ఆమె శ్వాస ఆగిపోయింది. ఆమె సమకాలీన మనుషులుగా శోభారాణి భుజాల నుంచి ఆమె ఎత్తుకున్న బాధ్యతలను మనం స్వీకరించాల్సిన కర్తవ్యం మనందరి మీద ఉంది. ఆమె అక్షరాల ఆకాంక్షల వెలుగుబాటలో నడవటమే డాక్టర్ కందాల శోభారాణి గారికి నిజమైన నివాళి అర్పించినవారం అవుతాం.

## ప్రణీత్ రావు బెయిల్ విచారణ 8కి వాయిదా

**హైదరాబాద్,ఏప్రిల్3:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ కేసులో ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై నాంపల్లి కోర్టు విచారణ జరిపింది. ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. అయితే కౌంటర్‌పై ఏప్రిల్ 8 వాదనలు వింటామని తదుపరి విచారణను వాయిదా వేసింది. మరో వైపు ఇదే కేసులో రిటైర్డ్ ఏఎస్పీ వేణుగోపాల్ రావును పోలీసులు విచారిస్తున్నారు. బంజారా హిల్స్ స్టేషన్‌లో డీసీపీ విజయ్ కుమార్ ,జూబ్లీ హిల్స్ ఏసీపీ ఆధ్వర్యంలో విచారణ జరుపుతున్నారు. వేణుగోపాల్ రావును విచారించిన తర్వాత ఈ కేసులో అరెస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అలాగే భుజంగరావు, తిరుపతన్నలు ఏప్రిల్ 6 వరకు జ్యూడిషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీళ్లిద్దరు చంచల్ గూడ జైలులో ఉన్నారు. వేణుగోపాల్ రావు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేసి పదవీ విరమణ పొందారు. అనంతరం వేణుగోపాల్ రావును ఎస్‌ఐబీలో అడిషనల్ ఎస్పీ(ఓఎస్డీ)గా అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు నియమించారు. ప్రణీత్‌రావు, రాధాకిషన్ రావుతో కలిసి వేణుగోపాల్‌రావు కూడా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టారు.

### దావతే ఇఫ్తార్ విందులో పాల్గొన్న
## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** వికారాబాద్ మున్సిపల్‌లోని మధు కాలనీ కి సంబంధించిన మదర్స మజీద్ వారు బుధవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలం వలన పెరిగిన ఉష్ణోగ్రతలకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలో ఉన్న సందర్భంగా ఎండలో తిరిగే ప్రయత్నం చేయరాదని ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్త పాటించాలని ఈ సందర్భంగా తెలియజేసారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిషన్ నాయక్,సుధాకర్ రెడ్డి వహీద్ మియా గారు,మహిపాల్ రెడ్డి రమేష్ మౌలానా అలిముద్దియిన్ కరీం గారు, సర్ఫరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్ రఘుపతి రెడ్డి వెంకట్ రెడ్డి పారశురాం నాయక్ అసిఫ్, ఉస్మాన్, మాక్బుల్,విజయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఖరీదైన కార్లను అద్దెకు తీసుకొని అమ్ముకుంటున్న ముఠా అరెస్ట్





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** లాంగ్ డ్రైవ్ పేరుతో కార్లను అద్దెకు తీసుకొని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుని జల్సా జీవితానికి అలవాటు పడిన ఓ రాకెట్ ముఠాను మాదాపూర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. మాదాపూర్ ఏసిపి సిహెచ్ శ్రీకాంత్ వెల్లడించిన వివరాల ప్రకారం... ఆదిలాబాద్ జిల్లాకు హరీష్ అనే వ్యక్తి మరో ముగ్గురితో కలిసి ఓ ముఠాను తయారుచేసి లాంగ్ డ్రైవ్ పేరుతో ఖరీదైన కార్లను అద్దెకు తీసుకొని కోమాళేశ్వర్, ప్రేమ్ కుమార్, అభిషేక్ అనే ముగ్గురు వ్యక్తులు హరీష్ కుమార్‌కు కమిషన్లపై కార్లను అప్పగిస్తారు. ఇందుకు 30 వేలనుంచి 40 వేల రూపాయలను కమిషన్ తీసుకుంటారు. హరీష్ కుమార్ సదరు కార్లను హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్‌కు తరలించి..అక్కడ వాటిపై కార్ల ఫైనాన్సింగ్ వ్యక్తులనుండి వ్యక్తిగత లోన్లు తీసుకుంటాడు. ఇలా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుంటాడు. పక్కా సమాచారంతో హరీష్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసి.. అతని నుంచి కోటి రూపాయల విలువైన 6 కార్లను స్వాధీనం చేసుకున్నారు. కార్లను ఆదిలాబాద్‌లో అమ్మే క్రమంలో హరీష్ కుమార్ తనకు అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని చెబుతూ ఆ కార్లను గుర్తు తెలియని ఫైనాన్సర్ల వద్ద తాకట్టుపెట్టి, ఒరిజినల్ వాహన పత్రాలను అడిగినప్పుడు, అతను ప్రస్తుతం నా వద్ద లేవని, ఎమర్జెన్సీలో మీకు ప్రస్తుతం కారే అప్పగిస్తున్నానని బుకాయిస్తూ వారిని నమ్మించేలా చేస్తాడు. అవసరం అయితే వాటిని తరువాత ఇస్తానని వారికి హామీ ఇచ్చి నాందితుడు ఒక్కో కారుకు రూ.4 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు డబ్బులు దండుకొని కార్లను వారి వద్ద వదిలి వేస్తాడు. ఈ క్రమంలో ఇప్పటి వరకు హరీష్ అండ్ ముఠా మాదాపూర్ లాంగ్ డ్రైవ్ కార్ల నుండి పలు కార్లను తీసుకొని అదిలాబాదులో విక్రయించడం జరిగిందన్నారు. వీటి విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని మాదాపూర్ ఏసిపి శ్రీకాంత్ తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి పోలీసులు పక్కా సమాచారంతో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. ఈ సమావేశంలో మాదాపూర్ సీఐ మల్లేష్, ఎస్సై వెంకటేశ్వర్లు, పలువురు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

### మహిళాలకు చట్ట సభలో
## 33 శాతం కల్పించిన ఘనత బీజేపీదే

**ఎల్‌బి నగర్ ఏప్రిల్ 2(జనం సాక్షి) :**



ఎన్నికల ప్రచారంలో భాగంగా నిన్న రాత్రి బొమ్మల గుడి సమీపంలో శివం హిల్స్ కాలనీ లోని మహిళా సోదరీమణుల ముఖ్య సమావేశం డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున తో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొమ్మల గుడి సమీపంలో ఉన్న వివిధ కాలనీ మహిళా సోదరీమణులందరూ పాలు పంచుకొని జమున మాట్లాడు తు దేశంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధిని ఏ ప్రభుత్వం చేయలేదని తెలియపరచుకుంటూ మహిళ రిజర్వేషన్ అమలు చేసిన ఏకైక పార్టీ బీజేపీ అని ప్రధానమంత్రి మోడీ ప్రతి పేద వాళ్ళింటికి ఇప్పుడు కూడా ఐదు కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం నుండి ఇస్తున్నారు మన నరేంద్ర మోడీ ,మనం ఇంత సురక్షితంగా ఉన్నామంటే కేంద్రప్రభుత్వంతీసుకుంటున్న కట్టదిద్రమైన చర్యలు వల్ల మనం ఇంత సుఖసంతోషంగా ఉంటూ పొద్దున లేస్తే ఇంట్లో నుండి బయటకు వెళ్లిన వాళ్ళు క్షేమంగా తిరిగి ఇంటికి వస్తారన్న వచ్చేంతవరకు బిక్కు బిక్కు మని మన ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉండేవాళ్ళం కానీ ఇప్పుడు ఎలాంటి ఉగ్ర దాడులు లేకుండా మనం ఇంత సురక్షితంగా కాపాడుతున్న ఎవరంటే మన దేశ ప్రధాని మోడీ అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ అడిగినా ఎవరిని అడిగిన మచ్చలేని నాయకుడు ఎవరు అంటే మన ఈటెల రాజేందర్ అని తెలియజేస్తూ మోడీ కోసం మన రాజేందర్ పార్లమెంట్లో మనకున్న సమస్యలను ప్రశ్నించి పరిష్కరింపజేసే విధంగా ఉంటాడు ఒక్కొక్కరు వంద ఓట్లను చైతన్యపరిచే విధంగా ముందుకు తీసుకెళ్లాలని మీలో ఆ చైతన్యం నాకు కనిపిస్తుందని అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో మన ఈటెల రాజేందర్ ని గెలిపించుకుందామని అన్నారు.

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా
## రవాణా శాఖ ఆదాయం 3067 కోట్లు.
### జిల్లా ఉప రవాణా కమిషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 3(జనం సాక్షి) :**



రాష్ట్ర ఆదాయం 6972 కోట్ల లో 44% ఆదాయం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం మణికొండ రవాణా శాఖ కార్యాలయంలో వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లోని జిల్లా లయిన రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాలకు సంయుక్తం గా 3143 కోట్లు ఆదాయ లక్ష్యాన్ని నిర్దేశించగా 3067 కోట్లు ఆదాయాన్ని సాధించాయని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ వెల్లడించారు. గత సంవత్సరం ఆదాయం తో పోలిస్తే 9 .9 శాతం వృద్ధి రేటు సాధించామని ఆయన తెలిపారు. జిల్లాల పరం గా రంగారెడ్డి జిల్లా 1689 కోట్లు, మేడ్చల్-మల్కాజిగిరి 1298 కోట్లు, వికారాబాద్ 80 కోట్లు కలిపి 3067 కోట్ల ఆదాయం సాధించడం జరిగిందని తెలిపారు. ఈ ఆదాయం రాష్ట్ర ఆదాయం6972 కోట్ల లో 44% ఆదాయం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దేనని తెలిపారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనదారులు పన్నులు చెల్లించాలని లేని పక్షం లో తనిఖీలలో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడం తో పాటు భారీ జరిమానా విధిస్తామని చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. ఓవర్ లోడ్ తో తిరిగే వాహనాల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ 2024-25 లో సైతం ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాన్ని చేరుకుంటామని చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు.ఆర్ టి వోలు రఘునందన్, సుభాష్ చందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, శ్రీనివాస్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

### కిలోమీటర్ పొడవున
## ఫిరంగినాలాను మింగేస్తున్నారు

- చూసి చూడనట్లు వదిలేస్తున్న ఇరిగేషన్ అధికారులు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎమ్మార్వో
- ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



**శంషాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్ గూడా రెవెన్యూ పరిధిలో కిలోమీటర్ పొడవున ఉన్న ఫిరంగినాలాను ధ్వంసం చేసి చెట్లు నరికివేతతో పాటు చెక్ డ్యామ్ నీ ధ్వంసం చేసిని వారితోపాటు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని చౌదర్ గూడా గ్రామస్తులు బుధవారం గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డిఓ వెంకట్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. చౌదర్ గూడా నర్కుడ గ్రామాల మధ్య ఉన్న ఫిరంగినాలను బడా వ్యాపారులు గోదాముల నిర్మాణం కోసం ఫిరంగి నాళాలను కబ్జా చేస్తుంటే చౌదరి గుడా సంబంధించిన అఖిలపక్ష నాయకులు కలిసి ఎమ్మార్వో నాగమణికి ఫిర్యాదు చేయడానికి వెళితే తమను ఆఫీసులోకి అనుమతించకుండా ఎన్నికల సమయంలో ఎమ్మార్వో ఆఫీస్ లో ఇంతమంది ఎందుకు వచ్చారని మండిపడ్డారుని గ్రామస్తులు వాపోయారు. నిజాం కాలం నాటి ఫిరంగి కాలువలను ధ్వంసం చేస్తే ఇరిగేషన్ అధికారి ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా బడా బాబులకు వతస్సు పలకడం ఏమిటని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఫిరంగినాలను ధ్వంసం చేసి కబ్జా చేస్తున్న వ్యక్తులపై సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, మోహన్ రావు, మహేష్, పవన్, లింగం, కుమార్, నరేష్ యాదయ్య తదితరులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
04 ఏప్రిల్ 2024
తెలంగాణ

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సమర్థవంతంగా చేపట్టాలి

## ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రక్రియ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు వి.పి. గౌతమ్





**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్లకు సంబంధించిన 1459 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివిప్యాట్ల మెదటి ర్యాండమేజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా ఇవిఎం యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఖమ్మం సెగ్మెంట్ పరిధిలోని 355 పోలింగ్ కేంద్రాలకు గాను 24 శాతం అదనంతో 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 497 వివిప్యాట్లు కేటాయించబడినట్లు, పాలేరు సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు గాను 24 శాతం అదనంతో 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 375 వివిప్యాట్లు, మధిర సెగ్మెంట్ పరిధిలోని 268 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 335 బ్యాలెట్ యూనిట్లు, 335 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 352 వివిప్యాట్లు, వైరా సెగ్మెంట్ పరిధిలోని 252 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 315 బ్యాలెట్ యూనిట్లు, 315 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 352 వివిప్యాట్లు, సత్తుపల్లి సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు గాను 25 శాతం అదనంతో 367 బ్యాలెట్ యూనిట్లు, 367 కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంతో 411 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ర్యాండమైజేషన్ ప్రకారం ఇవిఎం లను వేరుచేసి, భద్రత నడుమ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారంతో సంబంధిత స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నట్లు తెలిపారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్ల కు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా సెగ్నెంట్ కు సంబంధించి వైరా లోని సాంఘీక సంక్షేమ బాలిక రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి జ్యోతినిలయం హైస్కూల్ లో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ కు 146 ఇవిఎం లను కేటాయించామన్నారు. ఈనెల 18 న నోటిఫికేషన్ వెలువడనున్నట్లు, ఈ నెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న స్క్రూటిని, చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 8 నుండి హెల్ప్ డెస్క్ ప్రారంభించి, నామినేషన్ల ఫారాలు అందజేస్తామని, నామినేషన్ల దాఖలుకు ఇసిఐ నుండి వచ్చిన ప్రింటెడ్ ఫారం లు అందజేస్తామన్నారు. పోటీచేయు అభ్యర్థులు, దేశంలో ఎక్కడైనా ఓటుహక్కు కలిగివుండాలని, ప్రపోజర్లు ఆయా నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని అన్నారు. ఓటు ఉందో, లేదో తనిఖీ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఓటు నమోదుకు ఏప్రిల్ 15 న చివరి గడువు ఉన్నప్పటికి, అప్పటి వరకు వేచిచూడక వెంటనే దరఖాస్తుచేసుకోవాలన్నారు. అనుమతుల కొరకు 48 గంటల ముందస్తుగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం తుది ఎలక్టోరోల్ పబ్లికేషన్ చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఫైనల్ పబ్లికేషన్ రాగానే కాపీ అందజేస్తామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు, దీనిపై ఏజెంట్లకు అవగాహన కల్పించాలన్నారు. 85 సంవత్సరాలు పైబడినవారు, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, బిజెపి పార్టీ ప్రతినిధి జీఎస్ ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం)పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధులు పాలడుగు టిఆర్. కృష్ణప్రసాద్, కొండబాల కరుణాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ దందాల పై మంత్రి తుమ్మలకు ఉపేంద్ర బాయి వినతి..



**రఘునాథ పాలెం, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** గత ప్రభుత్వ హయాంలో యద్దేచ్ఛగా భూ దందా కొనసాగించిన కొందరు వ్యక్తులు కొత్త ప్రభుత్వం ఏర్పడినా కూడా తమ దందాను కొనసాగిస్తున్నారని వీరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బుక్యా ఉపేంద్ర రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు ఆయన క్యాంప్ కార్యాలయం లో కలుసుకుని వినతి పత్రాన్ని సమర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని ఉదయ నగర్ లో సర్వే నెంబర్ 192 లో పేదలకు కేటాయించిన సుమారు 400 ఇళ్లను అక్కడి సర్పంచ్ సర్పంచ్ భర్త ఉప సర్పంచ్ తో పాటు మరికొందరు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో అధికారులతో కుమ్మక్కై ఒక్కో ప్లాట్ ను సుమారు లక్ష రూపాయలు చొప్పున అమ్ముకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వారు ఇంకా తమ భూ దందాను కొనసాగిస్తున్నారని విమర్శించారు. పేదలకు కేటాయించిన ఆ ప్లాట్ లను వెంటనే స్వాధీన పర్చుకోవడం తోపాటు సర్పంచ్ ఉప సర్పంచ్ మరి కొందరు వ్యక్తులపై క్రిమినల్ తీసుకోవాలని సూచించారు. అలాగే వీరికి సహకరించిన ప్రభుత్వ అధికారుల పాత్ర గురించి విచారణ నిర్వహించి, వారిపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ మొత్తం అంశాలను వినతి పత్రంలో పేర్కొన్నామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించారు అనంతరం వినతి పత్రం సమర్పించిన బృందంలో మీరు నాని సావిత్రిబాయి పూలే మహిళా సంఘం సావిత్రి మాత సైన్యం నాయకులు ఝాన్సీ లక్ష్మి కవిత చందు కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ని ప్రారంభించిన కలెక్టర్,సిపి,డిపిఆర్వో



**ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. మీడియా సెంటర్ లో ఏర్పాట్లను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఆర్వో ఎం.ఏ. గౌస్, అదనపు పిఆర్వో వి. శ్రీనివాసరావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆరబెట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులకు సలహాలు, సందేహాలు కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో రైతుల సలహాలు, సందేహాలపై నివృత్తి చేయడం జరుగుతుందని, కంట్రోల్ రూమ్ నెం. 6281492368 కి కాల్ చేయాలని తెలిపారు. ధాన్యం కేంద్రాల్లో వేసవి దృష్ట్యా రైతులు, హమాలీలకు మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. కేంద్రాల్లో టార్పాలిన్, పాడి క్లినర్స్, తేమశాతం మిషన్లు అన్ని సరిపడా ఉన్నాయని తెలిపారు. గన్ని బ్యాగులు ప్రస్తుతం 39,33,501 ఉన్నాయని మరో 49,38,899 బ్యాగులు ఇండెంట్ పెట్టామని, జిల్లాకు త్వరలో అందనున్నట్లు తెలిపారు. ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు 354896 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అంచనా ఉందని, ఆ దిశగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గ్రేడ్ ఏ రకం ప్రతి క్వింటాకి రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 చెల్లించనున్నట్లు తెలిపారు.

# జిల్లాలో ముమ్మర తనిఖీలు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టుల్లో ముమ్మర తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు. జిల్లా అంతటా ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచాలని అన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఇంటిలిజెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత, ఏఎస్పీ నాగేశ్వరవుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలు, బ్యాంక్ లావాదేవీలు రూ.5 లక్షల నుండి 10 లక్షల వరకు జరిగే వాటిపై, పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలని అన్నారు. రోజువారీ నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేయాలని అన్నారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని, బాధితులు ఇబ్బందులు పడకుండా ఆధారాలు చూపితే అందజేయాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ టీమ్స్ అక్రమ మద్యం సిజింగ్ చేయుటకు తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. లిక్కర్ తో పాటు ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో నల్లబెల్లం, బెల్టు షాపుల నిర్వహణ కట్టడి చేయాలని సూచించారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. రెవెన్యూ,పోలీస్ ,ఎక్సైజ్ శాఖ సమన్వయంతో కలసి పని చేయాలని సూచించారు. పట్టుకున్న అక్రమ నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర వస్తువులకు బాధితులు ఆధారాలు చూపితే గ్రీవెన్స్ కమిటీ పరిశీలన తదుపరి 24 గంటల లోపు అందజేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని , జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని,ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నగదు రూ.134.11 లక్షలు, మద్యం 8413.75 లీటర్ల విలువ రూ.33.39 లక్షలు, పది వాహనాల విలువ రూ.2.32 లక్షలు, బంగారం, ఇతర ఆభరణాల విలువ రూ.113.63 లక్షలు,ఇతర వస్తువుల విలువ రూ. 70.28 లక్షలు,మొత్తం 353.73 లక్షలు ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అప్పారావు,ఎక్సైజ్ పర్యవేక్షకులు లక్ష్మనాయక్, డిఎఫ్ఓ సతీష్ కుమార్,ఇన్కమ్ టాక్స్ అధికారి, డిసిఓ పద్మ, లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

### ఎంసీసీ పకడ్బందీగా నిర్వహణ : జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా బీయులు 1500, సీయులు 1500, అలాగే వీవీ ఫ్యాట్స్ 1680, మొత్తం 4680 ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో సీజింగ్ ను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని చెక్ పోస్టుల ద్వారా ఎక్కువ మొత్తంలో నగదు, బంగారం, వెండి అలాగే ఇతర వస్తువులు సీజింగ్ చేస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 24 వరకు వినియోగించుకోవాలని, ముఖ్యంగా 85 సంవత్సరాలు పైబడిన అలాగే 40 శాతం అంగవైకల్యం ఉన్న వారికి హెూమ్ ఓటింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, ఆర్డీఓలు వేణుమాధవ్, సూర్యనారాయణ,శ్రీనివాస్, వివిధ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు, ఎండీ అబిద్, సత్యనారాయణ, స్టాలిన్ ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏఓ సుదర్శన్ రెడ్డి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని అక్రమంగా వాడితే చర్యలు తప్పవు

### సాగర్ ఎడమ కాలువ నీటి పరిశీలన

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**నేరేడుచర్ల(జనంసాక్షి) :** మంచినీటి అవసరాల నిమిత్తం విడుదల చేస్తున్న సాగర్ నీటిని అక్రమంగా ఎవరైనా వాడితే చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. నేరేడుచర్ల మండలం దాసారం గ్రామం దగ్గర నాగార్జున సాగర్ ఎడమ కాలువ నీటి ప్రవాహాన్ని అడిషనల్ ఎస్పీ నాగార్జునతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచినీటి అవసరాల నిమిత్తంనాగార్జున సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ కు నీటిని తరలిస్తున్నామని మధ్యలోఎటువంటి ఆటంకాలు కలిగించకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ కోల నాగేశ్వరరావు పెద్ద కుమార్తె కోలా ఉదయభాను- పోటు ఉపేందర్ ల వివాహం సందర్భంగా బుధవారం , తెలంగాణ రాష్ట్ర జల వనరులు, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కస్తాల శ్రవణ్ కుమార్, ఉపేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నామను గెలిపించి, పార్లమెంట్ కు పంపిద్దాం

## నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశం



**బోనకల్, ఏప్రిల్ 03 (జనంసాక్షి):** బోనకల్ మండలం జానకీపురంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశంలో నామ నాగేశ్వరరావు, తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర, లింగాల కమలరాజ్, కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. మోసపోయామని ఇప్పుడు ప్రజలు గోస పడుతున్నారు... వారి ఆలోచనలతో ఏకీభవించి, కసి తో పని చేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బోనకల్ మండలం జానకీపురం గ్రామంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రజలు ఓట్లేసి ఇచ్చిన అధికారం వల్లనే రెండు సార్లు పార్లమెంట్ కు పోయి ప్రజల వాణిని, వారి గొంతుకగా వినిపించానని అన్నారు. నేను పార్లమెంట్ లో ఉన్నా ఎప్పుడూ జిల్లా ప్రజల జాసే ఉంటుందని అన్నారు. మళ్లీ మూడోసారి గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. కష్ట కాలం లో నన్ను గెలిపించి, కేసీఆర్ కు అండగా ఉండాలని పేర్కొన్నారు. కేసీఆర్ ఆశీర్వాదం తో పార్లమెంట్ లో ఎన్నో సమస్యలపై గళం విప్పి, కేంద్రంపై పోరాడి, అనేకమైనవి సాదించానని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నుంచి గెలిచిన తెలంగాణ ఎంపీలు ఏనాడు రాష్ట్రం గురించి మాట్లాడిన సందర్భం లేదన్నారు. తన కృషి వల్లనే జిల్లాలో రాష్ట్ర రహదారులు జాతీయ రహదారులుగా మారాయని, భద్రాచలం - కొవ్వూరు రైన్ కోసం 120 కి పైగా కేంద్రానికి లెటర్లు రాశానని, కేంద్ర మంత్రులను, అధికారులను పెద్ద ఎత్తున కలిసిన ఫలితంగా ఇవన్నీ సాధ్యమయ్యాయని అన్నారు. జిల్లా లో జరిగిన ప్రతి అభివృద్ధి లో నామ ముద్ర ఉంటుందని స్పష్టం చేశారు. 10 ఏళ్లలో కేసీఆర్ దిశా నిర్దేశకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని , వరి ఉత్పత్తి లో దేశంలోనే నెంబర్ వన్ ప్రగతి సాధించామని చెప్పారు. మాయ, మోసపు మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలన వస్తే ఎలా ఉంటాదో గతంలో కేసీఆర్ చెప్పినట్లే కాంగ్రెస్ పాలన జరుగుతుందని, కష్టాలకు విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుతున్నారని అన్నారు. రైతు బిడ్డగా ప్రజల కష్టాలు దగ్గరగా కళ్లారా చూశాను... గత కాంగ్రెస్ పాలనలో కరెంట్, సాగు, తాగునీటి సమస్యలు తో పాటు అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎప్పుడూ ధర్నాలు చేసే వారమని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు అవే పరిస్థితులు దాపురించాయని అన్నారు. కష్ట కాలంలో పార్టీ అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని, తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు అండగా నిలవాలని నామ నాగేశ్వరరావు కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నామను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించా లని, బోనకల్ మండలం నుంచి మంచి మెజార్టీ తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. నామ గెలిస్తేనే తెలంగాణ ప్రజల హక్కులు కోసం, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు , ఇతర సమస్యలు సాదించడానికి, పార్లమెంట్ లో జిల్లా వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నామ గెలిస్తేనే తెలంగాణ బిడ్డల ప్రయోజనాలు నెరవేరుతాయని మధు అన్నారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ నామ గెలుపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. నామను గెలిపించి కేసీఆర్ కు అండగా ఉండాలన్నారు. ఏదో జరుగుతుందని ప్రజలు ఆశించి, కాంగ్రెస్ ను గెలిపించారని, అదే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి, వాత పెట్టబోతున్నారని అన్నారు. నామ గెలుపు ఒక మైలు రాయిగా నిలిచి పోతుందని అన్నారు. జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ కష్టకాలంలో నామను మంచి మెజార్టీతో గెలిపించుకుని, కేసీఆర్ కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. అందరూ సమైఖ్యంగా కలసి పని చేసి, నామ కు మెజార్టీ తీసుకురావాలన్నారు. పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బంధం శ్రీనివాసరావు, బాణోత్ కొండ, మోదుగుల నాగేశ్వరరావు, జంగా రవి, గద్దల వెంకటేశ్వర్లు, వేమూరి ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు , తన్నీరు రవి, నామ సేవా సమితి నుంచి రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ను పార్టీ కార్యకర్తలు శాలువతో సత్కరించి, తమ అభిమానం చాటుకున్నారు.

# విపణి

## పరుగు ఆపని పసిడి

**సామాన్యులకు అందనంత ఎత్తుకు బంగారం,వెండి ధరలు**

**జనంసాక్షి:**పసిడి ధరలు పరుగులు తీస్తున్నాయి. రోజురోజుకు ధర సరికొత్త గరిష్ఠాలను తాకుతున్నది. ధరల పెరుగుదలతో బంగారం అంటేనే సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో బుధవారం బంగారం ధర తులానికి రూ.440 పెరిగింది. ఏప్రిల్ ఫ్యూచర్స్‌లో పసిడి జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.69,487కి చేరుకుతున్నది. క్రితం సెషన్ ముగింపు ధరతో పోలిస్తే పోలిస్తే 0.64 శాతం పెరిగి రూ.69,369 వద్ద ట్రేడవుతోంది. అదే సమయంలో ఎంసీఎక్స్‌లో సిల్వర్ ఫ్యూచర్స్ ఏకాలంలో రెండు సంవత్సరాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. కిలోకు రూ.77,957కు పెరిగింది. డాలర్ ఇండెక్స్ క్షీణించడం, యూఎస్ ఫెడలర్ రిజర్వ్ రేటు తగ్గింపు అంచనాలతో బంగారం ధరలు పెరుగుతున్నాయి.డాలర్ ఇండెక్స్ ప్రస్తుతం 104 మార్క్‌కు ఎగువన కొనసాగుతున్నది. కామెక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రాయ్ ఔన్స్‌కి 2,308 డాలర్ల వద్ద గరిష్ఠ స్థాయికి చేరింది. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతల కారణంగా బంగారం సానుకూలంగా ట్రేడవుతోంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ హెడ్ అనూజ్ గుప్తా మాట్లాడుతూ.. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గింపుపై ఆశలున్నాయని.. ఈ క్రమంలోనే ఇటీవల ధరలు పెరుగుతున్నాయన్నారు. కామెక్స్‌లో బంగారం 2,320 నుంచి 2,400 డాలర్లకు చేరుకోవచ్చన్నారు. ఎంసీఎక్స్‌లో 73, 555 రేంజ్‌లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. అంతర్జాతీయ మార్కెట్లలోని ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపుతున్నది. బులియన్ మార్కెట్‌లో బుధవారం 22 క్యారెట్ల గోల్డ్‌పై రూ.750 పెరిగి తులానికి రూ.64,100కి పెరిగింది. 24 క్యారెట్ల బంగారంపై రూ.760 పెరిగి తులం రూ.69,870కి చేరింది. అదే సమయంలో వెండి ధర సైతం భారీగానే పెరిగింది కిలోకు ఏకంగా రూ.2వేలు పెరిగింది. దేశంలోని పలు నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే? ఢిల్లీలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.64,250 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.70,020కి పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం రూ.65వేలు ఉండగా.. 24 క్యారెట్ల స్వర్ణం రూ.70,910కి చేరింది. ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 22 క్యారెట్ల పసిడి రూ.64,100 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.69,870కి పెరిగింది.ఇక హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల గోల్డ్ రూ.64,100 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.69,870కి ఎగిసింది. కేరళ, బెంగళూరు, కోల్‌కతా, విజయవాడ నగరాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.



# ఫోర్బ్స్ జాబితాలో పాప్ సింగర్

**1.1 బిలియన్ డాలర్లతో చోటు సంపాదించిన టేలర్ స్విఫ్ట్**

**ప్రపంచ కుబేరుల జాబితాలో 200 మంది భారతీయులు**

**టాప్-10లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ**



**న్యూయార్క్(జనంసాక్షి):** పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ బిలియనీర్ల జాబితాలో చేరారు. ఈ విషయాన్ని ఫోర్బ్స్ కంపెనీ ధ్రువీకరించింది. వంద కోట్ల డాలర్లు దాటిన వారి సంపన్నుల జాబితాను ఫోర్బ్స్ రిలీజ్ చేసింది. కేవలం మ్యూజిక్ ఆల్బమ్‌ల ఆధారంగా బిలియనీర్ హోదాను పొందిన తొలి ఆర్టిస్టుగా టేలర్ స్విఫ్ట్ నిలుస్తుందని ఫోర్బ్స్ తన రిపోర్టులో తెలిపింది. టేలర్ ఆస్తి సుమారు1.1 బిలియన్ల డాలర్లుగా ఉంటుందని భావిస్తున్నారు. గతంలో పాప్ సింగర్లు రిహాన్నా, జే-జెడ్‌లు బిలియనీర్ల జాబితాలో చోటు దక్కించుకున్నా.. వాళ్లు తమ ఫ్యాషన్ బ్రాండ్ల ద్వారా కూడా ఆదాయాన్ని ఆర్జించారు.స్వయంగా పాటలు రాసి పాడే టేలర్ స్విఫ్ట్.. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా ఇరాస్ టూర్ నిర్వహిస్తోంది. ఆ మ్యూజిక్ టూర్ ద్వారా పలుదేశాల ఆర్థిక వ్యవస్థలను పునరుత్తేజం చేసింది. 34 ఏళ్ల టేలర్ స్విఫ్ట్‌కు న్యూయార్క్, బెవర్లీ హిల్స్, నాష్‌విల్లే, రోడ్ ఐలాండ్‌లో ఇండ్లు ఉన్నాయి. ఇరాస్ టూర్ కోసం టేలర్ స్విఫ్ట్ చేసిన టూర్ కొత్త మైలురాయిని నమోదు చేసింది. గత రికార్డులను ఆ టూర్ తిరగరాసింది. ఇటీవల ఆమె నాలుగవ గ్రామీ అవార్డు గెలుచుకున్న విషయం కూడా తెలిసిందే.ఈసారి ఫోర్బ్స్ జాబితాలో అత్యధిక సంఖ్యలో బిలియనీర్లు ఉన్నారు. వంద కోట్ల డాలర్లు దాటిన వారి జాబితాలో ప్రపంచవ్యాప్తంగా 2781 మంది ఉన్నట్లు ఫోర్బ్స్ రిపోర్టు తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 141 మంది పెరిగారు. కొత్తగా బిలియనీర్ల జాబితాలో చేరిన వారిలో 265 మంది ఉన్నారు. దాంట్లో టేలర్ స్విఫ్ట్ ఒకరు కావడం విశేషం. ప్రపంచంలోని బిలియనీర్ల మొత్తం ఆస్తి సుమారు 14.2 ట్రిలియన్ల డాలర్లుగా ఉందని భావిస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే రెండు ట్రిలియన్ల డాలర్లు పెరిగింది. ఇక గత పదేళ్లలో ఆ బిలియనీర్ల సంపద కూడా 120 శాతం పెరిగినట్లు అంచనా వేస్తున్నారు.

**భారతదేశంలోని 10 మంది ధనవంతులు వీరే**

**ముఖేష్ అంబానీ: 116 బిలియన్ డాలర్లు**
**గౌతమ్ అదానీ: 84 బిలియన్ డాలర్లు**
**శివ్ నాడార్:36.9 బిలియన్ డాలర్లు**
**సావిత్రి జిందాల్:33.5 బిలియన్ డాలర్లు**
**దిలీప్ షాంఘ్వీ: 26.7 బిలియన్ డాలర్లు**
**సైరస్ పూనావాలా:21.3 బిలియన్ డాలర్లు**
**కుశాల్ పాల్ సింగ్:20.9 బిలియన్ డాలర్లు**
**కుమార మంగళం బిర్లా:19.7 బిలియన్లు**
**రాధాకిషన్ దమానీ:17.6 బిలియన్ డాలర్లు**
**లక్ష్మి మిట్టల్:16.4 బిలియన్ డాలర్లు**

### జాబితాలో 200 మంది భారతీయులు..

ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితా విడుదలైంది. దేశంలో ఫోర్బ్స్ జాబితాలో 200 మంది భారతీయులకు చోటు దక్కింది. గతేడాది ఈ సంఖ్య 169 మంది భారతీయుల పేర్లున్న విషయం తెలిసిందే. నివేదిక ప్రకారం భారత బిలియనీర్ల మొత్తం సంపద 954 బిలియన్ డాలర్లకు చేరింది. గత ఏడాది 675 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దాదాపు 41 శాతం పెరిగింది.



దేశంలోని అగ్ర బిలియనీర్లుగా నిలిచిన వ్యక్తుల సంపదలో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 116 బిలియన్ డాలర్ల నికర సంపదతో జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. 84 బిలియన్ డాలర్ల సంపదతో అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ రెండో స్థానంలో నిలిచారు. తర్వాత స్థానంలో 36.9 డాలర్లతో శివ్‌నాడార్ ఉన్నారు. 33.5 బిలియన్ డాలర్లు సావిత్రి జిందాల్ ఉన్నారు. సావిత్రి జిందాల్ భారతదేశంలోనే అత్యంత సంపన్న మహిళ కావడం విశేషం. 26.7 బిలియన్ డాలర్లతో దిలీప్ సంఘ్వీ ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. ప్రపంచ టాప్-10 సంపన్నుల జాబితాలో భారత్ నుంచి ఒక ముఖేష్ అంబానీ మాత్రమే ఉన్నారు. ప్రపంచంలో తొమ్మిదవ అత్యంత సంపన్నుడిగా అంబానీ నిలిచారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్ మెదటి స్థానంలో ఉన్నారు.రెండోస్థానంలో ఎలాన్ మస్క్, మూడో స్థానంలో జెఫ్ బెజోస్ ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో మార్క్ జుకర్‌బర్గ్, లారీ ఎలిసన్, వారెన్ బఫెట్, బిల్ గేట్స్, స్టీవ్ బాల్మెర్, ముఖేష్ అంబానీ, లారీ పేజ్ ఉన్నారు. తాజాగా ప్రపంచ కుబేరుల జాబితాలో కొత్తగా 25 మంది భారతీయులకు చోటు దక్కింది. నరేష్ ట్రెహాన్, రమేశ్ కున్హికన్నన్, రేణుకా జగ్తియాని చోటుదక్కించుకోగా.. జైజు రవీంద్రన్, రోహికా మిస్త్రీ చోటు కోల్పోయారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.80 | ₹ 3.82 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| ₹64,100 (22 క్యారెట్లు) | ₹69,870 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹65,000 (22 క్యారెట్లు) | ₹ 70,910 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹84,000

## మోటరోలా నుంచి ప్రీమియం ఫోన్

**125వాట్ల చార్జర్‌తో మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఆవిష్కరణ..**



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మిడ్ రేంజ్.. మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్‌ను భారత్ మార్కెట్లో బుధవారం ఆవిష్కరించింది. ఏఐ-బ్యాక్డ్ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, 4ఎన్ఎం ఒక్టాకోర్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ఎస్వోసీ చిప్ సెట్, 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.మోటరోలా ఎడ్జ్ 50 ప్రో ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.35,999లకు లభిస్తుంది.

## మ్యూచువల్ ఫండ్స్‌లో మ్యాజిక్ చేయండి

**కొత్త మదుపు చేసేవారు ఈ సలహాలు పాటించాల్సిందే**

ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత భాగం కుటుంబ అవసరాల కోసం మదుపు చేస్తుంటారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతుంటారు. ఏ పథకంలో మదుపు చేసినా కేవైసీ నిబంధనలు పాటించాల్సిందే. ఈ నిబంధన మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులకూ వర్తిస్తుంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి కొత్తగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టే మదుపర్లు తప్పనిసరిగా కేవైసీ నిబంధనలకు అనుగుణంగా పత్రాలు సమర్పించాల్సిందేనని స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)' స్పష్టం చేసింది. కేవైసీ కింద నివాస ధ్రువీకరణ, వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిందేనని పేర్కొంది.మ్యూచువల్ ఫండ్స్ సంస్థల ఆధ్వర్యంలోని కేవైసీ రిజిస్ట్రేషన్ ఏజెన్సీలను సెబీలో నమోదు చేస్తారు. కనుక మదుపర్లు తమ ఆధార్, పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్డు, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఆ పత్రాల ఆధారంగా కేవైసీ ఫామ్ నింపి, సంబంధిత మ్యూచువల్ ఫండ్ సంస్థలో సమర్పించాలి. కేవైసీ నిబంధనల కింద యుటిలిటీ బిల్లులను, బ్యాంక్ స్టేట్‌మెంట్లను సెబీ పరిగణనలోకి తీసుకోబోమని తెలిపింది.ఆన్ లైన్ లో మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లు ఆధార్ బేస్డ్ ఈ-కేవైసీ సమర్పించాలి.




# చంద్రుడిపై మొక్కలు పెంచేద్దాం

**కీలకపనిలో నిమగ్నమైన నాసా..**

**ఇతర గ్రహాలపై మానవ కాలనీలు కూడా!**

**డక్‌వీడ్, క్రెస్, బ్రాసికా మొక్కలతో 'లీఫ్' ప్రయోగం**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఇంటి లివింగ్ రూమ్‌లో కుండీ మొక్క (పాట్ ప్లాంట్)ను పెంచడం, కనీసం కొన్ని నెలల పాటైనా అది సజీవంగా ఉండేలా చూడటం మనకు కష్టమే కావచ్చు. కానీ, ఆర్టెమిస్-3 యాత్ర ద్వారా చంద్రునిపైకి మళ్లీ వ్యోమగాములను పంపనున్న అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా' మాత్రం ఇంతకంటే చాలా పెద్ద సవాలును స్వీకరించబోతున్నది. చంద్రుని ఉపరితలంపై డక్‌వీడ్, క్రెస్, బ్రాసికా (ఆవ) మొక్కలను పెంచడమే ఆ సవాలు. 2026లో జాబిల్లిపై నాసా నిర్వహించ తలపెట్టిన మూడు ప్రయోగాల్లో 'లీఫ్' (లూనార్ ఎఫెక్ట్స్ ఆన్ అగ్రికల్చరల్ ఫ్లోరా) ఒకటి. చంద్రుని ఉపరితలంపై మొక్క లను పెంచేందుకు నాసా ప్రయత్నించడం ఇదే తొలిసారి. అంత రిక్షంలోని పరిస్థితులను మొక్కలు ఎలా తట్టుకోగలుగుతాయో తెలుసు కునేందుకు కొలరాడోలోని స్పేస్ ల్యాబ్ టెక్నాలజీస్ సంస్థ 'లీఫ్' ప్రయోగాన్ని డిజైన్ చేసింది. దీనిలో భాగంగా వ్యోమగాములు థేల్ క్రెస్, డక్‌వీడ్ లేదా రెడ్ అండ్ గ్రీన్ బ్రాసికా (దీన్ని ర్యాప్‌సీడ్ లేదా విస్కాన్సిన్ ఫాస్ట్ ప్లాంట్ అని కూడా పిలుస్తారు) శాంపిల్లతో కూడిన 'గ్రోత్ చాంబర్స్'ను చంద్రుని ఉపరితలంపై నెలకొల్పుతారు. ఈ క్యాప్సూళ్లు అధిక రేడియేషన్, సూర్యకాంతి, అంతరిక్ష శూన్యత నుంచి మొక్కలకు రక్షణ కల్పించడంతోపాటు వాటి పెరుగుదలను వ్యోమగాములు పర్యవేక్షించేందుకు వీలుకల్పిస్తాయి. 'లీఫ్' ప్రయోగానికి ఎంపిక చేసిన మూడు రకాల మొక్కలు భవిష్యత్తులో ఇతర గ్రహాలపై మానవ కాలనీలను ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.




## కృత్రిమ సూర్యుడి కొత్త రికార్డు

- 48 సెకన్ల పాటు 100 మిలియన్ డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత
- 2021 రికార్డును అధిగమించిన తాజా ప్రయోగం
- 2026 నాటికి 300 సెకన్ల పాటు 100 మిలియన్ డిగ్రీల ఉత్పత్తియే లక్ష్యం

**సియోల్(జనంసాక్షి):**కేంద్రక సంలీన ప్రక్రియ (న్యూక్లియర్ ఫ్యూజన్)లో తమ కృత్రిమ సూర్యుడు కొత్త రికార్డు సృష్టించినట్టు దక్షిణ కొరియాకు చెందిన శాస్త్రవేత్తలు వెల్లడించారు. కొరియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యూజన్ ఎనర్జీలోని కేస్టార్(దీనినే కృత్రిమ సూర్యుడు అని పిలుస్తారు)లో అణు సంలీయ ప్రక్రియ ద్వారా 48 సెకన్ల పాటు 100 మిలియన్ డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను ఉత్పత్తి చేసినట్టు ప్రకటించారు.ఇది సూర్యుడి మధ్యభాగంలో ఉండే ఉష్ణోగ్రత కంటే దాదాపు ఏడు రెట్లు ఎక్కువ. 2021లో 30 సెకన్ల పాటు ఈ ఉష్ణోగ్రతను ఉత్పత్తి చేయగా ఆ రికార్డును ఇప్పుడు అధిగమించినట్టు చెప్పారు. 2026 నాటికి 300 సెకన్ల పాటు 100 మిలియన్ డిగ్రీల ఉష్ణోగ్రతను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు శాస్త్రవేత్తలు తెలిపారు.

## ఈ ఏడాది భారత ఆర్థిక వృద్ధి 7.5 శాతం

**ప్రపంచ బ్యాంకు వెల్లడి**

**వాషింగ్టన్:** ఈ ఏడాది భారత ఆర్థిక వృద్ధి 7.5 శాతం ఉంటుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. గతంలో ఇదే ఆర్థిక సంవత్సరానికి వేసిన అంచనాలను ఆ బ్యాంక్ మార్చివేసింది. అయితే ఈ ఏడాది దక్షిణాసియాలో ఆర్థిక వృద్ధి బలంగా ఉందని, అది 6.0 శాతం ఉంటుందని కూడా ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. భారత్‌లో వృద్ధి జోరుగా ఉందని, ఇక పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లోనూ ఆశించిన దాని కన్నా ఎక్కువ స్థాయిలో రికవరీ ఉందని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. సౌత్ ఏషియా డెవలప్మెంట్ రిపోర్టులో ఈ విషయాన్ని తెలిపారు. రాబోయే రెండేళ్లలో దక్షిణ ఆసియాలో ఆర్థిక వృద్ధి ప్రపంచంలోనే అత్యంత వేగవంతంగా ఉంటుందని రిపోర్టులో పేర్కొన్నారు. 2025 నాటి సౌత్ ఏషియాలో వృద్ధి 6.1 శాతంగా ఉంటుందని అంచనా వేశారు.






## ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తి మృతి

**జనంసాక్షి:**ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తిగా గుర్తింపు పొందిన వెనెజులాకు చెందిన జువాన్ విసెంటె పెరెజ్ మోరా తాజాగా మరణించారు. 114 సంవత్సరాల వయసులో ఆయన ప్రాణాలు కోల్పోయారు.వెనెజులాకు చెందిన జువాన్.. మే 27, 1909లో ఆండియన్ రాష్ట్రంలోని టాచిరాలో గల ఎల్‌కోబ్రే పట్టణంలో జన్మించాడు. జువాన్ తల్లిదండ్రులకు మొత్తం 10 మంది జన్మించగా.. ఈయన తొమ్మిదో సంతానం. కాగా, 2022లో ఈ భూమ్మీద ప్రపంచంలోనే అత్యంత ఎక్కువకాలం జీవించిన వ్యక్తిగా జువాన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌కు ఎక్కారు. ఫిబ్రవరి 4, 2022 నాటికి ఆయన వయసు 112 సంవత్సరాల 253 రోజులు. ప్రపంచంలోనే చాలాఏళ్లు జీవించి ఉన్న అతిపెద్ద వ్యక్తిగా ఆయన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్స్ గుర్తించింది. ఈ మేరకు సర్టిఫికేట్ కూడా అందించింది.అయితే, 114 సంవత్సరాల వయసులో మంగళవారం ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన మరణ వార్తను వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో సోషల్ మీడియా ద్వారా ధృవీకరించారు. ఇక జువాన్‌కు 11 మంది పిల్లలు ఉన్నారు. 2022 నాటికి అతడికి 41 మంది మనుమలు, 30 మంది మునిమనవళ్లు ఉన్నారు.

## 'ఇండియా' బ్లాక్‌కు ముఫ్తీ షాక్

**కశ్మీర్‌లో మూడు లోక్‌సభ స్థానాల్లో పీడీపీ పోటీ**

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌కు చెందిన పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు షాక్ ఇచ్చారు. కశ్మీర్‌లోని మూడు లోక్‌సభ స్థానాల్లో స్వతంత్రంగా పోటీ చేస్తామని బుధవారం ప్రకటించారు. సీట్ల పంపిణీకి సహకరించలేదని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) నేత ఒమర్ అబ్దుల్లాను ఆమె నిందించారు. దీంతో ఎన్నికల్లో పోటీ చేయడం తప్ప పీడీపీకి మరో మార్గం లేదని అన్నారు.కాగా, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ నిర్ణయంపై ఎన్సీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా స్పందించారు. సొంత అభ్యర్థులను పోటీకి దించుతున్న ఆమె బహుశా ఎలాంటి పొత్తు కోరుకోవడం లేదని విమర్శించారు. మొత్తం 5 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాలనుకుంటే అది ఆమె ఇష్టమని అన్నారు. ముఫ్తీ ఫార్ములా ఆధారంగానే తాము కశ్మీర్‌లోని మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. 'ఇండియా' కూటమి సీట్ల పంపిణీలో భాగంగా జమ్ములోని రెండు స్థానాలను కాంగ్రెస్‌కు వదిలిపెట్టినట్లు చెప్పారు.మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎలాంటి పొత్తు అక్కర్లేదని మెహబూబా ముఫ్తీ భావిస్తున్నట్లుగా తెలుస్తున్నదని ఒమర్ అబ్దుల్లా విమర్శించారు.

# జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

## తాగునీటి సరఫరా పర్యవేక్షణ

పెట్టకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పాటు ప్రస్తుత ఎండల తీవ్రత కారణంగా జలాశయాలు, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు తాగు అవసరాలకు మినహా సాగుకు ఎంతమాత్రం నీటిని ఇవ్వలేని పరిస్థితి (డెడ్ స్టోరేజి)కి చేరాయి. భూగర్భ జలమట్టాలు సైతం గత పదేళ్లలో ఎన్నడూ లేనిస్థాయిలో పడిపోయాయి. ఈ నేపథ్యంలో నీటి వృథాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## తప్పు మాదే

ఆహారాన్ని చేరవేస్తోన్న ఈ సంస్థ.. తాజా పరిణామంతో తక్షణం తమ సహాయ కార్యకలాపాలను నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. మృతుల్లో ముగ్గురు బ్రిటన్‌వాసులతోపాటు ఆస్ట్రేలియా, పోలండ్, అమెరికా, కెనడాకు చెందిన వారున్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ దాడి ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వివరణ ఇచ్చారు. స్వతంత్ర దర్యాప్తు చేపడతామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఉన్న క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో లక్ష్యాన్ని గుర్తించడంలో పొరబడ్డామని ఇజ్రాయెల్ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హలేవీ తెలిపారు. దీన్ని ఘోర తప్పిదంగా అంగీకరించిన ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ దాడిపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ (ఏనీవ ఃతిటవని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యుల ప్రాణాలను రక్షించడానికి ఇజ్రాయెల్ తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. "వారు యుద్ధం మధ్యలో ఆకలితో ఉన్న పౌరులకు ఆహారం అందిస్తున్నారు. ధైర్యంగా, నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. వారి మృతి తీరని లోటు. సహాయక సిబ్బంది వాహనాలపై వైమానిక దాడి ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని ఇజ్రాయెల్ తెలిపింది. అది వేగంగా జరగాలి. దాని ఫలితాలను బహిరంగపరచాలి. ఈ ఘటన ఒక్కటే కాదు. ఈ యుద్ధంలో ఎంతో మంది సహాయక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాజాలో మానవతా సాయం క్లిష్టంగా మారింది. సామాన్యులకు సేవలందిస్తున్న వారి రక్షణకు ఇజ్రాయెల్ తగిన చర్యలు తీసుకోకపోవడమే దీనికి కారణం" అని బైడెన్ ఓ ప్రకటనలో తెలిపారు.గాజాలో ఆకలితో అలమటిస్తున్న పాలస్తీనా పౌరులకు కావాల్సిన సాయం అందించేందుకు చేస్తున్న కృషిని అమెరికా కొనసాగిస్తుందని బైడెన్ తెలిపారు. అందుకు ఉన్న అన్ని మార్గాలను ఉపయోగించుకుంటామన్నారు. వారికి సాయం చేరేలా వెసులుబాటు కల్పించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెస్తామని చెప్పారు. మరోవైపు కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయన్నారు. కైరోలో ఓ బృందం దీనిపైనే పనిచేస్తోందని వెల్లడించారు.మరోవైపు మృతుల్లో బ్రిటన్ పౌరులు కూడా ఉన్న నేపథ్యంలో ప్రధానమంత్రి రిషి సునాక్ స్పందించారు. దాడిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన ఇజ్రాయెల్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. గాజాలో పరిస్థితులు అత్యంత దయనీయంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజా దాడిపై వీలైనంత వేగంగా, స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

# అక్షర గురు దంపతులకు పూర్వ విద్యార్థుల బంగారు కానుక

- 10 గ్రాముల గోల్డ్ 50 వేల ఆర్థిక సహాయం
- గురుభక్తిని చాటుకున్న ఆనాటి వెంకట్రావుపల్లి శాతవాహన విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** గురుబ్రహ్మ,గురు విష్ణు, గురుదేవో మహేశ్వర అన్న పదాలను నిజం చేస్తూ ఆనాటి వెంకట్రావుపల్లి పూర్వ విద్యార్థులు గురుభక్తిని చాటుకున్నారు. ఒకప్పటి వెంకట్రావు పల్లి, ప్రస్తుతం న్యూ మారేడుపాకలో కొనసాగుతున్న శ్రీ శాతవాహన విద్యానికేతన్‌లో 1989 నుండి 2023 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఇటీవల న్యూ మారేడుపాకలో నిర్వహించుకున్నారు. ఆ సమ్మేళనంలో ఆనాటి తమ గురువుల పరిస్థితులు చూసి చలించిన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ ఇటీవల విద్యారత్న అవార్డు అందుకున్న పి. వెంకట మాధవరావు, పరిమళ మేడమ్‌లను బుధవారం న్యూ మారేడుపాకలోని పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గురువులకు గురుదక్షిణగా 10 గ్రాముల రెండు బంగారు ఉంగరాలను, 50వేల రూపాయలను అందజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గొప్పవారిని చేసిన గురువులను కీర్తించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కమిటీ కన్వీనర్ సాంబారి రాజేష్, మహిళ ఇంచార్జ్ మెండే లక్ష్మి, కమిటీ సభ్యులు దేవనపల్లి చక్రపాణి, పెంద్రీ రమణారెడ్డి, గోపు రవీందర్ రెడ్డి, కంది నాగరాజు, నాతాటి సుధాకర్ రెడ్డి, బిల్లా తిరుపతిరెడ్డి, ఇసంపల్లి రమేష్, నాగమణి, బత్తిని శ్రీనివాస్, రమణారెడ్డి, ఆర్ నాగమణి, దాసారపు శ్రీదేవి, ఆడెపు.నగేష్, వేణు, సంపత్ కుమార్, గుండేటి రమేష్, గాయత్రి శ్రీనివాస్, పవన్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి అభివృద్ధిలో సూపర్వైజర్లది కీలక పాత్ర

-కార్మికులను చైతన్యపర్చండి - ఓసిఎం1ని అగ్రస్థానంలో నిలపండి -ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులతోపాటు సూపర్వైజర్లది అత్యంత కీలకమైన పాత్రని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని ఓసిఎం-1 పిఒ శ్రీ ఎన్ రాధాకృష్ణ కోరారు. ఓసిఎం1 కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం జరిగిన సమావేశమైన ఒసిఎం-1 సూపర్వైజర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, సూపర్వైజర్, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా సూపర్వైజర్లు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలన్నారు, ఈ సందర్భంగా ఆయన ఒసిఎమ్-1 ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు వంటివి కూలకషంగా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని ఆయన సూపర్వైజర్లను కోరారు. కంపెనీని లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు సూపర్వైజర్లకు కూడా తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసిఎం1 ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, గని మేనేజర్ ఉదయ్ హరిజన్, సేఫ్టీ ఆఫీసర్ అందె కోటయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, సుపర్వైజార్లు పాల్గొన్నారు.



# కార్మికులకు ప్రత్యేక ప్రోత్సహక బహుమతులు అందజేయాలి

ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** సింగరేణి కార్మికులు డివిజన్‌లో 102 శాతంతో అత్యధిక బొగ్గు ఉత్పత్తిని సాధించి వారికి ప్రత్యేక ప్రోత్సహక బహుమతులను అందజేయాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్ అన్నారు. బుధవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్జీ-2 ఏరియాలో 2023-2024 సంవత్సరానికి సంబందించి 102 శాతం బొగ్గు ఉత్పత్తి ని సాధించిన కార్మికులకు, సూపర్వేజర్స్ కు, అధికారులకు, కాంట్రాక్టు కార్మికులకు ఏఐటీయూసీ ఆర్జీ-2 బ్రాంచ్ కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. గత 7 సంవత్సరాల తరువాత వార్షిక టార్గెట్ 70.02 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించడంలో భాగస్వాములైన సింగరేణి కార్మికులకు ఒక కిలో స్వీట్, ప్రత్యేకమైన గిఫ్ట్ ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి స్కూల్స్‌లో సీబీఎస్‌ఈ సెలబస్ ఏర్పాటు చెయ్యాలని మన యూనియన్ చేసిన డిమాండ్ మేరకు సీబీఈఎస్ సెలబస్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గుర్తింపు సంఘం లెటర్ ఇప్పించి కార్మికుల పెండింగ్ సమస్యల పరిస్కారంలో సహకరించాలని కోరడం జరిగినది. ఆర్జీ-2 ఏరియాలో రావలసిన ఈపీ గ్రీజర్/హెల్పర్, హెచ్ఈఎంఎం జనరల్ మజ్దూర్, ఆఫీస్ అటెండెంట్, సర్వే మజ్దూర్, ఇష్యూ మజ్దూర్, ఈపీ ఆపరేటర్, కంటిన్యూస్ మైనర్ ఆపరేటర్, జంబో ఆపరేటర్, ట్రిప్‌మెన్‌లను ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్. ప్రకాష్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బీ. అన్నారావు, ఓసీపీ-3 ప్రాజెక్ట్ సెక్రటరీ ఎజ్జె రాజయ్య, సహాయ కార్యదర్శి ఎం. మహేందర్ నాయకులు వెంకటేష్, దేవేందర్ సింగ్, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్జీ రీజియన్ రక్షణ జిఎంకు సన్మానం

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియా నుండి ఆర్జీ రీజియన్ జనరల్ మేనేజర్ రక్షణగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కేహెచ్ఎన్ గుప్తాని ఆర్జీ 2 ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించి మొదటిసారి ఏరియాకు వచ్చిన వారిని ఏరియా అధికారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసిపి-3 ప్రాజెక్టు అధికారి మధుసూదన్, ఏస్ఓటుజీఎం బచ్చు రవీందర్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఇతర అధికారులు మురళీకృష్ణ ఎస్డిఎం హుసేని, హరినారాయణ, వెంకటరామచంద్ర, వెంకటమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసేవకి నంది పురస్కారం అందుకున్న లక్ష్మణ్ కుమార్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీవాణి పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్‌కి విద్యాసేవకి నంది పురస్కారాన్ని అందుకున్నారు. బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తాను విద్య రంగంలో సేవలందిస్తున్నందుకుగాను హైదరాబాదులోని శిఖర ఆర్ట్స్ వారిచే మంగళవారం రాత్రి నంది ప్రతిభా పురస్కారం-2024 అవార్డును అందుకోవడం జరిగిందన్నారు. దీనికిగాను పాఠశాల సిబ్బంది సన్మానించడం ఎంతో గొప్ప విషయమన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో అవార్డులను అందుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మానస, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇసుక తరలిస్తే సహించం

- గట్టపల్లి గ్రామస్తుల ఆందోళన
- భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయంటూ ఆవేదన
- ఇసుక రీచ్ పేరుతో ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న రీచ్ యజమానులు
- త్రాగునీటికే ముప్పు వాటిల్లే ప్రమాదం
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు ఆగ్రహం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** మండలంలోని గట్టేపల్లి మానేరు వాగు నుండి ఇసుక రీచ్ యజమానులు ఇసుకను తరలిస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు ఆధ్వర్యంలోని గట్టేపల్లి ప్రజలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఇష్టారాజ్యంగా ఇసుక తోడేయడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీటికే కాకుండా త్రాగునీరు కూడా దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇసుక రీచ్ పేరుతో సహజ వనరుల దోపిడీ జరుగుతోందని అన్నారు. గట్టపల్లి గ్రామస్తులు ఈనెల రెండున జిల్లా కలెక్టర్కు పెద్దపల్లి జిల్లా పరిధిలో మానేరు నదులపై 18 రీచులలో ఇసుక తీయుట కు ఇచ్చిన అనుమతులపై గట్టపల్లి గ్రామ ప్రజలు అభ్యంతరం తెలియజేస్తూ ఫిర్యాదు చేయడంతో సంబంధిత అధికారులు గట్టపల్లి మానేరు ఇసుక రీచ్ ప్రదేశాన్ని పరిశీలించి గ్రామస్తులు తెలిపిన వివరాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని మైనింగ్ ఏడి శ్రీనివాస్ తెలిపారు. 2023లో ఇసుక త్రవ్వకాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నై ప్రభుత్వ పర్యావరణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని టి ఎస్ ఎం డి సి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఈసీ అనుమతులను సమర్పించనందున కోర్టు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇసుక త్రవ్వకాలు వాటి రవాణాపై స్టే విధించినట్లు దామోదర్ రావు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈసీ అనుమతులు లేకుండా ఇసుక రవ్వకాలు రవాణా అనుమతించడం కోర్టు ధిక్కారణ కు వస్తుందని ఇదివరకే అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా అధిక లోతుతో ఇసుక తీయడం వలన భూగర్భ జలాలు రెండు నుండి మూడు మీటర్ల లోతుకు చేరడంతో రైతులకు సాగునీరు అందక వ్యవసాయ పంట పొలాలు ఎండిపోతున్నాయని పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని త్రాగునీటి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గట్టపల్లి గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే ఇసుక త్రవ్వకాలను నిలిపివేసి భూగర్భ జలాలను కాపాడాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని దన్ నాయక్ దామోదర్ రావు కోడి కనకయ్య ,రాజమౌళి ,ఎంపిటిసి శీలం శంకర్ ,గుర్రం శ్రీనివాస్ ,మూల సత్యం, తదితరులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి పి శ్రీనివాస్త,హసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సిఐ సుబ్బారెడ్డి ,ఎస్సై శ్రావణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఇసుక తవ్వకాలు తాత్కాలికంగా నిలిపివేయండి మైనింగ్ ఏడి పి శ్రీనివాస్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** గట్టపల్లి ప్రజల ఆందోళన మేరకు భూగర్భ జలాలు అడుగంటి పోవడం త్రాగునీరు సాగునీరు ఇబ్బందుల మేరకు ఇసుక రీచ్ నుండి తవ్వకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మైనింగ్ ఏడి పి శ్రీనివాస్ ఇసుక రీచ్ యజమానులకు తెలిపారు. ఈ సందర్భంగా మైనింగ్ ఏడి పి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 18 ఇసుక రీచుల ద్వారా 55 లక్షల 35 వేల ఎనిమిది వందల నలభై మూడు మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని 9 నియమ నిబంధనల ప్రకారం ఇసుక తీసుకోవచ్చని నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను ఇష్టారాజ్యంగా తీస్తే ఇసుక రీచ్ లను రద్దు చేస్తామని హెచ్చరించారు. గట్టపల్లి గ్రామ ప్రజలు ,ప్రజాప్రతినిధుల ఆందోళన మేరకు ఇసుక తవ్వకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు.



## అక్రమ మట్టి తరలిస్తున్న జెసిబి ని సీజ్ చేసిన తహసిల్దార్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** మండలంలోని రాములపల్లి గ్రామం ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి ని సీజ్ చేసినట్లు తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అనుమతులు రాయల్టీ చెల్లించకుండా అక్రమంగా మట్టి తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.




# పోచమ్మ దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- పోచమ్మ బోనాలలో పాల్గొన్న నల్ల

**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** పోచమ్మ తల్లి దయవల్ల నియోజకవర్గం లోని ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రేగడి మద్దికుంట అల్లిపూర్ గ్రామాలలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోచమ్మ బోనాలలో పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్ గౌడ్ తో పాటు గౌడ సంఘం నాయకులు ,మహిళలు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలపై సమావేశం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాలకు ఒక అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు చేయవలసి ఉంది ఇట్టి కమిటీలో గ్రామ సంఘ వివో అధ్యక్షురాలు చైర్మన్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సభ్యులుకన్వీనర్ గా పాఠశాలలో చదువుతున్న ఒక్కొక్క తరగతి నుండి ముగ్గురు విద్యార్థుల తల్లులు సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురిలో కనీసం ఒకరు ఎస్సీ ఎస్టి వర్గానికి సంబంధించిన వారు ఉండాలి. కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల అవసరాలు మరమ్మత్తులు తదితర పనులు చేపట్టవలసి ఉంటుందని ఎంపీడీవో దివ్యదర్శన్ రావు స్పష్టం చేశారు. కమిటీ ఏర్పాటు పేరుపై బ్యాంక్ అకౌంట్ ల తీయడము పాఠశాలకు అవసరమైన పనులు గుర్తించి వాటిని మండల పరిషత్ కార్యాలయానికి పంపడం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి ,ఎంపీడీవో దివ్యదర్శన్ రావు ,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి ,ఎంపీఓ ఫయాజ్,ఏపీఎంలు శ్రీనివాస్ ,గీత, గ్రామైక్య సంఘ అధ్యక్షులు ,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.







రూరల్ పోలీసుల కస్టడీలో మాజీ చింతకుంట సర్పంచ్ ప్రస్తుత కొత్తపల్లి జెడ్పిటీసి భర్త పిట్టల రవీందర్

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడమే గాక, బాధితుని భూఆక్రమణ కు పాల్పడిన మాజీ చింతకుంట సర్పంచ్, ప్రస్తుత కొత్తపల్లి జెడ్పిటీసి భర్త పిట్టల రవీందర్ ను గత నెల 26వ తేదీన అరెస్టు చేసి రిమాండుకు తరలించిన విషయం విధితమే. కేసుకు సంబంధించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను, విచారణ కొరకై, కోర్టు ద్వారా 48 గంటల మంగళవారం ఉదయం 10 గంటలనుండి గురువారం ఉదయం 10 గంటల వరకు పోలీసు కస్టడీకి తీసుకున్నామని కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. కస్టడీలోకి తీసుకున్న పిట్టల రవీందర్ నుండి మరింత విలువైన సమాచారం సేకరించేందుకుగాను అతని ఇంటిలో సోదాలు నిర్వహించిన రూరల్ పోలీసులు పలు కీలక డాకుమెంట్లను స్వాధీన పరుచుకున్నారని తెలిపారు.

**రూరల్ పోలీసుల కస్టడీలో 7వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఆకుల ప్రకాష్**

నకిలీ ధ్రువపత్రాలను సృష్టించడమే గాక ఒకే భూమిని పలువురికి విక్రయించి, ముందుగా కొనుగోలు చేసిన విక్రయదారులను మోసం చేసిన విషయంలో 7వ డివిజన్ కార్పొరేటర్ భర్త అయిన ఆకుల ప్రకాష్ ను గత నెల 26వ తేదీన అరెస్టు చేసి రిమాండుకు తరలించిన విషయం విధితమే. కేసుకు సంబంధించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను, విచారణ కొరకై, కోర్టు ద్వారా 24 గంటల బుధవారం ఉదయం 10 గంటలనుండి గురువారం ఉదయం 10 గంటల వరకు పోలీసు కస్టడీకి తీసుకున్నామని కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. కస్టడీలోకి తీసుకున్న ఆకుల ప్రకాష్ నుండి మరింత విలువైన సమాచారం సేకరించేందుకుగాను అతని ఇంటిలో సోదాలు నిర్వహించిన రూరల్ పోలీసులు పలు కీలక డాకుమెంట్లను స్వాధీన పరుచుకున్నారని తెలిపారు.



# కాంట్రాక్టు కార్మికులకు మజ్జిగ ప్యాకేట్లు అందజేయాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బీ. అశోక్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థలో పని చేయుచున్న కాంట్రాక్టు కార్మికులకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందజేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బీ. అశోక్ యాజమాన్యాన్ని కోరారు. బుధవారం డివిజన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేసవి కాలం సందర్భంగా ఏప్రిల్ ఐదోవ తేదీ నుండి సింగరేణి అన్ని రంగాల కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. మార్చి నెలలోనే వేసవి కాలము ఉధృతంగా ఉన్నది ఇప్పటికి 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటి ఉన్నందున కాంట్రాక్టు కార్మికులు పనుల వద్ద వేసవి తాపానికి తాళలేక చాలా ఇబ్బందులకు గురి కావడమే కాకుండా అనారోగ్యా లకు పాలవుతున్నారని అన్నారు. దీనివల్ల కార్మికులు విధులకు హాజరుకావడం కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే అన్ని విభాగాల అధికారులకు జి.ఎం.లకు తమ సంఘం ద్వారా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వేసవి సందర్భంగా ఉచితంగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఇవ్వడమే కాకుండా మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఏప్రిల్ 5 నుండి ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వరకు మాత్రమే పనులు నిర్వహించే విధంగా కింది అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కాంట్రాక్టు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## అఖిల్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ బ్యూరో, ఎప్రిల్ 03 (జనంసాక్షి) :** మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు అఖిల్ అకాల మరణానికి తీవ్ర కలత చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ముకరంపుర లో వారి నివాసంలో కుటుంబ సభ్యులను వారి తల్లిదండ్రులను, పిల్లలను కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. పార్టీ కోసం కష్టపడిన అఖిల్ కుటుంబాన్ని ఆదుకుంటామని భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహ్సిన్ , టిపిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజ్, మహమ్మద్ అమీర్, ఇమ్రాన్, షహబాస్ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ సిట్ సాధించిన విద్యార్థి ని సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్

**ఇబ్రహింపట్నం , ఏప్రిల్ 3 ,(జనంసాక్షి):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామనికీ చెందిన విధ్యర్ది ని కుమ్మరిపెల్లి కార్తిక్ న్యూ విజన్ పాఠశాల లో 5వ తరగతి చదువుతూ అదే పాఠశాలలో నవోదయ కోచింగ్ తీసుకుని నవోదయ పరీక్ష రాసి సిటు సాదిచినందుకు బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కార్తిక్ ను శాలువా తో సన్మానించి, పుస్తకాలు అందచేశారు. అనంతరం న్యువిజన్ స్కూల్ యాజమాన్యం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుమ్మల తిరుపతి, నాయకులు సున్నం సత్యం,ఉపాధ్యాయులు అకు రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.



# స్వదేశానికి ముస్తాఫిజుర్




ఐపీఎల్ 17వ సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ మూడో విజయంపై కన్నేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ కోసం ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న సీఎస్కే ఆటగాళ్లు నెట్స్‌లో శ్రమిస్తున్నారు. ఏప్రిల్ 5న ఉప్పల్ స్టేడియంలో జరుగబోయే మ్యాచ్‌కు ముందే ఆ జట్టుకు భారీ షాక్ తగలనుంది. ఈ సీజన్‌లో అదరగొడుతున్న స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యే చాన్స్ ఉంది.

అమెరికా వీసా, బయోమెట్రిక్ కోసం ఈ స్పీడ్‌స్టర్ స్వదేశాని(బంగ్లాదేశ్)కి వెళ్లనున్నాడు. అయితే.. అతడు తిరిగి జట్టుతో కలవడానికి నాలుగైదు రోజులు పట్టొచ్చు. అదే జరిగితే ఏప్రిల్ 8వ తేదీన కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌కు సైతం ముస్తాఫిజుర్ దూరమయ్యే చాన్స్ ఉంది. ఐపీఎల్ పదిహేడో సీజన్ ఆరంభానికి ముందు గాయపడిన ముస్తాఫిజుర్ వేగంగా కోలుకొని చెన్నైకి వచ్చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ఆర్సీబీపై సంచలన ప్రదర్శనతో మెరిశాడు. 4 ఓవర్లలో 29 పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు కూల్చాడు. అంతేకాదు ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్‌పై కూడా ముస్తాఫిజుర్ రెండు వికెట్లతో రాణించాడు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో ఈ పేస్‌గుర్రం ఒకే వికెట్‌తో సరిపెట్టుకున్నాడు. దాంతో, టీ20లో అతడు 300 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు.

# ఐపీఎల్ ప్లేయర్లకు బిగ్ రిలీఫ్ ఇచ్చిన న్యూజిలాండ్




పాకిస్థాన్ టూర్‌లో జరిగే టీ20 సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టును ప్రకటించింది. 33 ఏళ్ల ఆల్‌రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. తొలిసారి కెప్టెన్సీ అందుకున్నాడు. 2024లో పాల్గొనే కారణంగా రచిన్ రవీంద్ర, డారిల్ మిచెల్, కేన్ విలియమ్సన్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లరు. ఏప్రిల్ 18 నుంచి ఇరు దేశాల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 జరగనుంది. తొలి మ్యాచ్ రావల్పిండిలో జరగనుంది. మైకేల్ బ్రేస్‌వెల్ గాయం కారణంగా ఏడాది పాటు మైదానానికి దూరంగా ఉన్నాడు. అతని వేలు విరిగిపోయింది. ఇప్పుడు రెగ్యులర్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ లేకపోవడంతో అతను పాకిస్థాన్ పర్యటనలో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. విలియమ్సన్ ఐపీఎల్ 2024లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్నాడు. కెప్టెన్సీపై బ్రేస్‌వెల్ మాట్లాడుతూ, ఈ రోజును నేను ఎప్పటికీ మర్చిపోలేను. నేను చాలా ఉత్సాహంగా ఉన్నాను. న్యూజిలాండ్‌కు మళ్లీ ఎంపికవ్వడంతోపాటు.. కెప్టెన్‌గా సెలక్ట్ కావడం గొప్ప గౌరవం. నేను దీనిని ఊహించలేదంటూ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్‌లో పాల్గొంటున్న ట్రెంట్ బౌల్ట్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, విలియమ్సన్‌లు పాక్ టూర్‌కు వెళ్లరు. న్యూజిలాండ్ టెస్ట్ కెప్టెన్ టిమ్ సౌథీ అన్ని ఫార్మాట్లలో పాల్గొనడం వల్ల విశ్రాంతి తీసుకోగా, విల్ యంగ్, టామ్ లాథమ్, కొలిన్ మున్రో కూడా అందుబాటులో లేరు. పవర్ హిట్టర్ టిమ్ రాబిన్సన్, ఫాస్ట్ బౌలర్ విలియం ఒరూర్క్ కూడా టీ20 జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ ఏడాది ఆరంభంలో స్వదేశంలో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ 4-1తో పాకిస్థాన్‌ను ఓడించింది.

న్యూజిలాండ్ టీ20 జట్టు: మైఖేల్ బ్రేస్‌వెల్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మార్క్ చాప్‌మన్, జోష్ క్లార్క్సన్, జాకబ్ డఫీ, డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్, బెన్ లిస్టర్, కోల్ మెక్‌కాంచీ, ఆడమ్ మిల్నే, జిమ్మీ నీషమ్, విల్ ఒరూర్క్, టిమ్ రాబినిమ్, టిమ్ రాబినిమ్, సీఫెర్ట్, ఇష్ సోధి.

# గాయంతో లక్నో పేసర్ ఔట్




ఐపీఎల్ 17వ సీజన్‌లో వరుస విజయాలతో జోరుమీదున్న లక్నో సూపర్ జెయింట్స్ కు ఊహించని షాక్. ఆ జట్టు స్టార్ పేసర్ శివం మావి టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. గాయం కారణంగా ఈ స్పీడ్‌స్టర్ సీజన్ నుంచి వైదొలిగాడు. ఈ విషయాన్ని బుధవారం లక్నో ఫ్రాంఛైజీ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 'గాయాల నుంచి కోలుకుని జట్టుతో కలిశాను. కానీ, మళ్లీ గాయపడ్డాడు. దాంతో, సీజన్ మొత్తానికి దూరమవుతున్నా. త్వరలోనే నేను పూర్తి ఆరోగ్యంతో మీ ముందుకు వస్తాను' అని మావి తెలిపాడు. పదిహేడో సీజన్ మినీ వేలంలో రూ.6.4 కోట్లు పలికిన శివం మావి.. ఈ సీజన్‌లో ఒక్క మ్యాచ్ ఆడలేదు. అతడి స్థానంలో ఎవరిని తీసుకుంటారు? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఇప్పటికైతే లక్నో పేస్ యూనిట్‌లో గబ్బా టెస్టు హీరో షమర్ జోసెఫ్, యశ్ ఠాకూర్, మయాంక్ యాదవ్, స్టొయినిస్‌లు ఉన్నారు.

ఐపీఎల్‌లో ప్లే ఆఫ్స్ గండం దాటలేకపోయిన లక్నో జట్టు ఈసారి అదరగొడుతోంది. మయాంక్ యాదవ్ సంచలన బౌలింగ్ ప్రదర్శనతో ప్రత్యర్థుల వెన్నులో వణుకుపుట్టిస్తుండగా.. బ్యాటింగ్‌లో నికోలస్ పూరన్, క్వింటన్ డికాక్‌లు బాదేస్తున్నారు. దాంతో, లక్నో మ్యాచ్ మ్యాచ్‌కు మరింత ప్రమాదకరంగా కనిపిస్తోంది.

# నా అంతిమ లక్ష్యం అదే: మయాంక్




ఎప్పటికైనా భారత జట్టుకు ఆడడమే తమ అంతిమ లక్ష్యం అని యువ ఆటగాడు మయాంక్ యాదవ్ తెలిపాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నాడు. ఐపీఎల్ 17వ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడుతున్న మయాంక్.. అద్భుతంగా రాణిస్తున్నాడు. ఆడిన తొలి మ్యాచ్‌లోనే సంచలన బౌలింగ్‌తో ఆకట్టుకున్న అతడు.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై చెలరేగాడు. 4 ఓవర్లు వేసిన మయాంక్ కేవలం 14 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీశాడు. మయాంక్ యాదవ్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. అవార్డు తీసుకున్న అనంతరం మయాంక్ మాట్లాడు తూ.. 'వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికవ్వడం చాలా సంతోషంగా ఉంది. రెండు మ్యాచుల్లోనూ మా జట్టు గెలిచింది. ఎప్పటికైనా భారత జట్టుకు ఆడడమే నా అంతిమ లక్ష్యం. నా ప్రయాణాన్ని ఇప్పుడే ప్రారంభించా నను కుంటున్నా. కామెరూన్ గ్రీన్ వికెట్‌ను పడగొట్టినందుకు సంతోషించాను. వేగంగా బౌలింగ్ చేయడానికి డైట్, మంచి నిద్ర, శిక్షణ చాలా అవసరం. అలానే చన్నీటి స్నానం, డైట్‌పై నిరంతరం శ్రద్ధ పెడుతున్నాను' అని చెప్పాడు.మయాంక్ యాదవ్ తన సంచలన బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. గంటకు 150 కి.మీ వేగంతో బంతులు సంధిస్తునాడు. బెంగళూరుపై కూడా గంటకు 150 కి.మీ వేగంతో బంతులేశాడు. ఒక బంతిని ఏకంగా 156.7 కి.మీ వేగంతో వేసి రికార్డు సృష్టించాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగంగా వేసిన బౌలర్ల జాబితాలో మయాంక్ టాప్ 4కి చేరుకున్నాడు. మయాంక్ బౌలింగ్ చూస్తే త్వరలోనే అతడి కల నెరవేరేలా ఉంది.

## సచిన్‌ని విమర్శించి అభిమానులకు
# టార్గెట్‌గా మారిన 'పాండ్య'..!

ఈ ఐపీఎల్ 2024 సీజన్ స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యకు అంతగా కలిసి రాలేదు. రెండు విజయవంతమైన సీజన్లు గుజరాత్ టైటాన్స్‌తో ఆడిన పాండ్య.. ఆ తర్వాత., ముంబై ఇండియన్స్ కి కెప్టెన్ గా తిరిగి వచ్చాడు. ఈ ఛాన్సును కొత్త అధ్యయంగా మలుచుకోవడానికి ప్రయత్నించాడు హార్ధిక్ పాండ్య. కాకపోతే ప్రస్తుతం ముంబై ఇండియన్స్ టీం చాలా దారుణంగా ఆడుతోంది. దీంతో కెప్టెన్ గా వ్యవహరిస్తున్న హార్దిక్ పాండ్యా పై మరింత ఒత్తిడి జరిగింది. మొదటినుంచి ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా రోహిత్ శర్మ కాకుండా హార్దిక్ పాండ్యను చేయడం ముంబై ఫ్యాన్స్ అసలు ఒప్పుకోవట్లేదు. ఇప్పుడు వరకు ఈ సీజన్ లో జరిగిన మూడు మ్యాచ్ లలో ముంబై ఇండియన్స్ ఓటమి చూసింది. హార్థిక్ పాండ్య కెప్టెన్ గా ముంబై ఇండియన్స్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. ప్రస్తుతం పాయింట్స్ పట్టికలో ముంబై ఇండియన్స్ చివరి స్థానంలో ఉంది. ఈ దెబ్బతో పాండ్య మీద విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఇకపోతే హార్థిక్ పాండ్య కి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియో దెబ్బకి హార్దిక్ పాండ్యని క్రికెట్ ఫ్యాన్స్ మరింతగా రోస్ట్ చేస్తున్నారు. ఈ వీడియోలో హార్దిక్ పాండ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు సచిన్ టెండూల్కర్ ను ఇగ్నోర్ చేసినట్లుగా కనబడుతోంది. ఇకపోతే సచిన్ ముంబై ఇండియన్స్ సపోర్ట్ టీంలో ఒక మెంబర్. ఆ వీడియోలో సచిన్ టెండూల్కర్ పిచ్ పై నడుస్తున్న సమయంలో హార్థిక్ పాండే దాని పక్కనే ఉండి ప్రాక్టీస్ చేస్తున్నట్లు కనపడుతోంది. అయితే సచిన్ తో కలిసి కెప్టెన్ గా ఉన్న పాండ్య పిచ్ చూడడానికి కాస్త కూడా ఆసక్తి చూపించకపోవడంతో ఈ వీడియో వైరల్ గా మారింది.అయితే అదే సమయంలో రోహిత్ శర్మ సచిన్ ను గమనించి ఆయన దగ్గరికి వెళ్లి ఆట గురించి చర్చించాడు. ఇక అలాగే సన్ రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ లో కూడా ముంబై ఇండియన్స్ బౌలింగ్ కోచ్ లసిత్ మలింగను కూడా హార్దిక్ పట్టించుకోలేదని ఆరోపణలు గట్టిగా వినపడుతున్నాయి. దీంతో ముంబై ఇండియన్స్ అభిమానులు టీంని గెలిపించడం చేతకాదు కానీ.. ఇలా ఆటిట్యూడ్ చూపించడానికి మాత్రం ముందుంటాడు అంటూ హార్దిక్ పాండ్యాపై ఘాటు విమర్శలకు దిగారు. తన తోటి ప్లేయర్లు అలాగే సీనియర్లపై కనీస మర్యాద చూపించాల్సిందని మరికొందరు హార్దిక్ పాండ్యాపై విమర్శలు చేస్తున్నారు.



# వణికించిన లంక పేసర్లు
## 2-0తో సిరీస్ కోల్పోయిన బంగ్లాదేశ్

క్రికెట్‌లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన బంగ్లాదేశ్ స్వదేశంలో తేలిపోయింది. ఈమధ్య కాలంలో మేటి జట్లపై విజయాలతో చరిత్ర సృష్టించిన బంగ్లా జట్టు శ్రీలంక చేతిలో చిత్తుగా ఓడింది. వరుసగా రెండో టెస్టులోనూ చతికిలబడింది. లంక పేసర్లు లహిరు కుమార, కమిందు మెండిస్‌ల ధాటికి 318 రన్స్‌కే ఆలౌటయ్యింది. దాంతో, 192 పరుగుల తేడాతో గెలుపొందిన లంక 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో సెంచరీలతో రికార్డులు నెలకొల్పిన కమిందు మెండిస్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక భారీ స్కోర్ కొట్టింది. కుశాల్ మెండిస్(93), కమిందు మెండిస్(92), ధనంజయ డిసిల్వా(70), కరుణరత్నే(86), నిశాన్ మధుశనక(57)లు అర్ధ శతకాలతో చెలరేగారు. ఆ తర్వాత అసిథ ఫెర్నాండో, లహిరు కుమారలు బంగ్లా బ్యాటర్లను వణికించారు. దాంతో, ఆతిథ్య జట్టు 178 పరుగులకే ఆలౌటయ్యింది.

**డబ్ల్యూటీసీలో...**

రెండో ఇన్నింగ్స్‌ను లంక 157 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అనంతరం భారీ ఛేదనలో బంగ్లాదేశ్ 318 పరుగులకే పరిమితమైంది. వరుసగా రెండు టెస్టుల్లో విజయాలతో లంక డబ్ల్యూటీసీ పట్టికలో నాలుగో స్థానానికి చేరింది. ప్రస్తుతం టీమిండియా, ఆస్ట్రేలియాలు వరుసగా తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# వివేకా హత్యపై షర్మిల ప్రశ్నలకు సమాధానమేదీ

- వైఎస్ రక్తమే ఉంటే అవినాశ్ రెడ్డికి సీటు ఎందుకిచ్చినట్లు
- టిడిపి నేత బిటెక్ రవి సూటి ప్రశ్న

**కడప, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** వైఎస్ వివేకానంద రెడ్డి హత్యపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన ఆరోపణల్లో నిజం ఉందని టీడీపీ నేత బీటెక్ రవి అన్నారు. వివేకాను చంపితే ఎవరికి లాభం, దాని వెనుక మోటివ్ ఏంటి అని సజ్జల రామకృష్ణారెడ్డి అడుగుతున్నారు. ఆ మోటివ్ ఏంటో ఇడుపులపాయలో షర్మిల స్వయంగా చెప్పారని బీటెక్ రవి గుర్తుచేశారు. వివేకా హత్యపై జగనన్న తన సొంత మీడియా సాక్షిలో దుష్ప్రచారం చేశారని షర్మిల ఆరోపించినట్లు చెప్పారు.సీఎం జగన్ ప్రతిసారి సీట్ల కేటాయింపుల దగ్గర నుంచి మేనిఫెస్టో విడుదల వరకు తన తండ్రి వైఎస్సార్ సమాధి దగ్గర నుంచే కార్యక్రమం మొదలు పెడతా అంటారని.. నీలో వైఎస్సార్ రక్తమే అయితే అవినాష్ రెడ్డికి మళ్లీ టికెట్ ఎందుకిచ్చారని బీటెక్ రవి ప్రశ్నించారు. చిన్నాన్న వివేకా హత్య గురించి వైస్ షర్మిల కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో కడప ఎంపీగా పోటీ చేయాలని చిన్నాన్న వివేకా తనపై ఒత్తిడి తెచ్చారని, రెండు గంటలపాటు అడిగారని షర్మిల మంగళవారం నాడు సంచలన విషయాలు వెల్లడించారు. అయితే అప్పుడు చిన్నాన్న తనతో ఎందుకలా చెప్పారో, కడప ఎంపీగా తనను పోటీ చేయాలని కోరడంపై తరువాత అర్థమైందన్నారు. వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సిగ్గు, శరం ఉంటే కడప పార్లమెంట్ నుంచి ఆయన స్వచ్ఛందంగా తప్పుకోవాలి అని డిమాండ్ చేశారు. వైఎస్సార్ అభిమానులు హత్యా రాజకీయాల వైపు ఉంటారో, తనవైపు ఉంటారో నిర్ణయించుకోవాలని షర్మిల చెప్పిన మాటల్ని బీటెక్ రవి ప్రస్తావించారు. రక్తపు మరకల పునాదుల మధ్య జీవం పోసుకున్న పార్టీ వైసీపీ అని, వివేకా హత్య కేసు హంతకులు జగన్ చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. వైఎస్ విజయమ్మ ఎవరి వైపు ఉంటారో కడప ప్రజలకు చెప్పాలని బీటెక్ రవి డిమాండ్ చేశారు. కొడుకు జగన్, కోడలు భారతి చెప్పినట్లు విని అవినాష్ రెడ్డికి మద్దతు తెలుపుతారా, లేక కూతురు షర్మిలకు అండగా నిలవనున్నారో పులివెందుల ప్రజలకు విజయమ్మ చెప్పాలన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల టామ్ అండ్ జెర్రీ గేమ్

- మండిపడ్డ బిజెపి ఎంపి లక్ష్మణ్
- ఫోన్ ట్యాపింగ్ సిబిఐకి అప్పగించాలని డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు టామ్ అండ్ జర్రీలా నాటకీయంగా కొట్లాడుతున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఈ విధంగా కుట్రలు చేస్తున్నార ని మండిపడ్డారు. నరేంద్రమోదీ 10 ఏండ్ల పాలన అభివృద్ధిపై చర్చ లేకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం, ధరణి, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ లాంటి పతాక శీర్షికలో వచ్చేలా రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 2014 నుంచి 2023 వరకు ప్రైవేట్ వ్యక్తులు, రాజకీయ నాయకులు ఫోన్స్ ట్యాప్ చేయడం రిటైర్ పోలీస్ అధికారి చేసినవన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశం ఇది అని పేర్కొన్నారు. 2018, 2019 జరిగిన ఎన్నికలు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బయటకు వస్తున్నాయన్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారాన్నే రేపుతోంది. దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కంటే ఈ కేసు దర్యాప్తు సీబీఐకి అప్పగిస్తే మంచిదని బిజెపి సూచిస్తోంది. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన ఎంపీ లక్ష్మణ్...' ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు విమర్శలు




చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లోనే కాకుండా అంతకు ముందు జరిగిన ఉపఎన్నికల్లో కూడా ట్యాపింగ్ జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. అన్నింటిపై సమగ్ర దర్యాప్తు చేయకుండా కావాల్సిన వాళ్లను తప్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. నిందితుల అందరిపై ఒకే విధంగా దృష్టి పెట్టడం లేదు. అందుకే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మేం కోరుతున్నాం. టామ్ అండ్ జెర్రీ మాదిరిగా కొట్టకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ప్రజలకు నమ్మకం లేదన్నారు. రేవంత్ రెడ్డికి ఈ కేసుపై చిత్త శుద్ధి ఉంటే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ చాలా ఆరోపణలు చేసిందని దేనిపై కూడా ఇంత వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పుడు కూడా ఎన్నికల కోసం ఇరుపార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు.

## తాగునీటి సరఫరా
# పర్యవేక్షణ బాధ్యత
### పదిమంది ఐఎఎస్‌లకు బాధ్యతలు అప్పగింత

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** తెలంగాణలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిం ది. 33 జిల్లాలకు 10 మంది ఐఏఎస్‌లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో తాగునీటి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించింది. జులై చివరి వరకు ఈ ప్రత్యేక అధికారులు సెలవు పెట్టకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పాటు ప్రస్తుత ఎండల తీవ్రత కారణంగా జలాశయాలు, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు తాగు అవసరాలకు మినహా సాగుకు ఎంతమాత్రం నీటిని ఇవ్వలేని పరిస్థితి (డెడ్ స్టోరేజి)కి చేరాయి. భూగర్భ జలమట్టాలు సైతం గత పదేళ్లలో ఎన్నడూ లేనిస్థాయిలో పడిపోయాయి. ఈ నేపథ్యంలో నీటి వృథాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

# పెన్షన్ల పంపిణీకి రంగం సిద్ధం

- సచివాలయాల వద్దకు భారీగా పెన్షనర్ల రాక
- సౌకర్యాలు లేక మండుటెండల్లో అవస్థలు
- బ్యాంకుల్లో డబ్బులు జమకాలేదంటూ సిబ్బంది వివరణ

**అమరావతి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :**
రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం గ్రామ, వార్డు సచివాలయాల్లో పెన్షన్లను పంపిణీ చేయాలని సర్కార్ నిర్ణయించడంతో ఉదయం నుంచే వృద్ధులు, వితంతువులు సచివాలయాలకు చేరుకున్నారు. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, వికలాంగులకు ఇంటి వద్ద పెన్షన్ పంపిణీ చేయాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ నిబంధనలకు వైసీపీ తూట్లు పొడిచేందుకు యత్నిస్తోంది. కదల్లేని స్థితిలో ఉన్న వృద్ధులను మంచాలపై పడుకోబెట్టి సచివాలయాల వద్దకు వైసీపీ శ్రేణులు మోసుకెళ్తున్న దృశ్యాలు పలు ఛానళ్లలో ప్రసారం అయ్యాయి. దీనిని తెలుగుదేశం పార్టీసీరియస్‌గా తీసుకుంది. కదల్లేని వాళ్లకు ఇళ్ల వద్దే పెన్షన్ ఇవ్వాలనే నిబంధనలున్నా.. వైసీపీ నేతలు కావాలనే పబ్లిసిటీ కోసం వృద్ధులను ఇబ్బందులు పెడుతున్నారని టీడీపీ ఆరోపించింది. వైసీపీ నేతల అకృత్యాలపై ఈసీకి ఫిర్యాదు చేయాలని టీడీపీ నిర్ణయించింది. సోషల్ మీడియాలో టీడీపీ బద్నాం చేయడానికి వైసీపీనే కావాలని ఇలా చేసి.. వాటిని వీడియోలు తీస్తున్నారని ఈసీ దృష్టికి టీడీపీ తీసుకెళ్లనుంది. నేటి నుంచి మొదలు కావాల్సిన పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఆలస్యం కావడంతో వృద్ధులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెన్షన్ల కోసం ఉదయం నుంచే సచివాలయాలకు పెన్షన్‌దారులు చేరుకున్నారు. సచివాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అయితే డబ్బులు రాలేవని, మధ్యాహ్నం నుంచి పెన్షన్ పంపిణీ ప్రక్రియ మొదలువుతుందని సచివాలయం సిబ్బంది చెబుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచే పెన్షన్లను పంపిణీ చేస్తామని ఎందుకు చెప్పారంటూ పెన్షన్‌దారులు మండిపడుతున్నారు. చివరకు పెన్షన్ పంపిణీ లేకపోవడంతో ప్రజలు వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. ఈనెల 6వరకు నాలుగు రోజుల పాటు పెన్షన్



పంపిణీ జరుగనుంది. మరోవైపు ఏపీ వ్యాప్తంగా సచివాలయాల వద్ద పింఛనుదారులు పడిగాపులు కాస్తున్నారు. నగదు కోసం బ్యాంకులకు వెళ్లిన సచివాలయాల సిబ్బంది తిరిగి చేరుకోకపోవడంతో లబ్దిదారులకు అవస్థలు తప్పడం లేదు. గ్రామ, వార్డు వాలంటీర్ల ద్వారా నగదు పంపిణీ చేపట్టరాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చిన నేపథ్యంలో సచివాలయాలకు వెళ్లి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారులు సరిగా సమాచారం ఇవ్వకపోవడం ఉదయమే అక్కడికి చేరుకున్న వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడ్డారు. మండుటెండలో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. వారికి నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు కూడా ప్రభుత్వం కల్పించలేదు. ప్రభుత్వం నుంచి నిధులు ఇంకా ఖాతాలో జమ కాలేదని బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు. దీంతో ఈ సాయంత్రానికైనా నిధులు వస్తాయో? లేదో? అనే పరిస్థితి నెలకొంది. మరోవైపు అధికారులు ఉద్దేశపూర్వకంగానే నగదు జమ ఆలస్యం చేస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ నేపథ్యంలో వైకాపా నేతలు అత్యుత్సాహం ప్రదర్శించారు. అనారోగ్యంతో ఉన్నవారు, దివ్యాంగులకు ఇంటికే వచ్చి పింఛను అందిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ అధికార పార్టీ నేతలు రాజకీయ లబ్ధికి యత్నించారు. రోగులు, వృద్ధులను మండుటెండలో మంచాలపై తరలించారు.

# రఘురామ కోసం సీటు మార్చే యత్నం

- నర్సాపురం బదులు ఏలూరు ఇచ్చే ప్రతిపాదన
- యనమల కుటుంబానికి అత్యధిక సీట్లపై పార్టీలో చర్చ
- అనపర్తి కోసం పట్టుబడుతున్న నల్లమిల్లి
- బిజెపితో చర్చలు జరుపుతున్న టిడిపి

**అమరావతి, ఏప్రిల్ 3 (జనంసాక్షి) :** నర్సాపురం నుంచి టిడిపి అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి రఘురామ కృష్ణంరాజును పోటీ చేయేంచేందుకు టిడిపి మల్లగుల్లాలు పడుతోంది. పొత్తులో భాగంగా ఈ సీటు బిజెపి ఖాతాలో పడింది. ఈ క్రమంలో బీజేపీ తీసుకున్న సీట్లలో కొన్ని మార్పు, చేర్పులు కనిపించబోతు న్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం విషయంలో బీజేపీ, టీడీపీ మధ్య చర్చలు జరుగుతున్నాయి. రఘురామకృష్ణ రాజును ఎట్టి పరిస్థితుల్లోనూ పోటీకి నిలబెట్టాలని ప్రయత్నిస్తున్న టీడీపీ .. బీజేపీ హైకమాండ్ ముందు ఓ ప్రతిపాదన పెట్టినట్లుగా తెలుస్తోంది. ఏలూరు ఎంపీ సీటును తీసుకుని.. నర్సాపురం ఎంపీ సీటును టీడీపీకి ఇచ్చేయాలని అడుగుతున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై చర్చలు జరుగుతు న్నాయి. ఈ విషయంపై స్పష్టత ఉండబట్టే.. రఘురామకృష్ణరాజు తానుపోటీ లో ఉంటానని గట్టి నమ్మకంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఏలూరు నుంచి టీడీపీ పుట్టా మహేష్ యాదవ్‌కు సీటు ఇచ్చింది. ఆయన యనమల అల్లుడు. పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు. ఆయన కడప జిల్లా మైదుకూరు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. యనమల కుమార్తె తుని నుంచి పోటీ చేస్తోంది. ఇలాంటి సమయంలో మహేష్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వాల్సినంత అవసరం ఏముందన్న చర్చ ఆ పార్టీలో జరిగింది. ఏలూరులో బీసీకి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.. చివరికి మహేష్ యాదవ్ మాత్రమే కనిపించారు. నిజానికి ఏలూరు సీటు బీజేపీ తీసుకుంటుందన్న చర్చ మొదట్లో నడిచింది. తర్వాత టీడీపీ ఖాతాలోకి వచ్చింది. నర్సాపురం టిక్కెట్ రఘురామకు బీజేపీ కేటాయించి ఉంటే అసలు సమస్య వచ్చేది కాదు. బీజేపీ అంతర్గత రాజకీయాల కారణంగా ఈ సమస్య ఉత్పన్నమయింది. రఘురామకు టిక్కెట్ కేటాయించేలేము అనుకున్నప్పుడు..



వేరే నియోజకవర్గాన్ని బీజేపీ ఆప్షన్ గా తీసుకున్నట్లయితే బాగుండేదన్న అభిప్రాయం ఉంది. రఘురామకు టిక్కెట్ ఇవ్వకపోవడం.. జగన్ కు బలం అన్న పరిస్థితి రావడంతో టీడీపీ ఆయనను నిలబెట్టాలని నిర్ణయించుకుంది. ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయి. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా సీట్ల ఖరారులో ముఖ్య నేతలు సీట్లు కోల్పోయారు. టీడీపీ 144 అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తోంది. ఇప్పటికే సీట్లకు అభ్యర్థులను ఖరారు చేసింది. టీడీపీ నుంచి అనపర్తి సీటు దక్కించుకున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రచారం చేసుకుంటున్న వేళ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. అనపర్తి సీటు పొత్తులో భాగంగా బీజేపీకి దక్కింది. అక్కడ నుంచి బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించింది. ఈ మేరకు అధిష్టానం రంగంలోకి దిగిందనే వార్తలు వినిపిస్తున్నాయి. మాడుగుల స్థానాన్ని టీడీపీ నుంచి పైలా ప్రసాద్‌కు కేటాయించారు. అయితే తొలి నుంచీ పైలా ప్రసాద్ అభ్యర్థిత్వంపై స్థానికంగా వ్యతిరేకత వస్తూనే ఉంది. దీంతో అభ్యర్థిని మారుస్తారనే ప్రచారం తొలిరోజు నుంచీ మొదలైంది. తాజాగా బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కూడా ఇదే అభిప్రాయాన్ని టీడీపీ అధిష్టానానికి చేరవేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మాడుగుల స్థానాన్ని బండారు సత్యనారాయణ మూర్తికి కేటాయించాలని కూడా సీఎం రమేష్ సూచించినట్టుగా తెలిసింది. ఈ మేరకు బండారు సత్యనారాయణమూర్తికి ఇప్పటికే అధిష్టానం నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం.



# అమరుడు దొడ్డి కొమరయ్య పోరాటజీవితం ఆదర్శనీయం

● బిసి వెల్ఫేర్ కమిషనర్ బాల మాయదేవి

హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన దొడ్డి కొమరయ్య పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శనీయమని బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయదేవి, ఐఎఎస్ అన్నారు. 20ఏండ్ల చిరుప్రాయంలోనే వదిలి చిరంజీవిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని ఆమె కొనియాడారు. దొడ్డి కొరమయ్య 97వ జయంతి సందర్భంగా బుధవారం సంక్షేమ శాఖ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రజాకర్లకు వ్యతిరేకంగా ప్రజల కోసం పోరాడి అమరుడైన ఆయన చరిత్ర ఎంతో గొప్పదని ఆమె కొనియాడారు. ప్రాణాలను సైతం లెక్కచేయక అన్యాయాలను ఎదిరించిన దొడ్డి కొమరయ్య చేసిన పోరాటం ఈతరానికి స్ఫూర్తి అని ఎంబిసి సిఇవో అలోక్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రశేఖర్, బిసి సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఝాన్సీ, ఉదయ్, శ్రీనివాస్ రెడ్డి, మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల సోసైటీ జాయింట్ సెక్రటరీ మదిలేటీ, డిప్యూటి సెక్రటరీ తిరుపతి, మంజుల, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
● ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి
● ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కోనుగోలు చేయాలి
● షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి



ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 03 (జనంసాక్షి) : జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనీఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని,సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా,ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి,డిఏవో విజయ్ చంద్ర,డిసిఓ సర్దార్ సింగ్,బాల స్వామి ఆడిషనల్ డిఆర్డిఎ, రవికుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఎల్డియం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర అంగీకారంతో శాంతిస్థాపన

● ఇడియన్ రెడ్ క్రాస్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఐఎఎస్ అధికారి అజయ్ మిశ్రా



హైదరాబాద్, ఏప్రల్ 3 (జనంసాక్షి) : మంచి ప్రజా సంబంధాలతో సమాజంలోని ద్వేషం, శత్రుత్వాలను రూపుమాపవచ్చని, పరస్పర అంగీకారంతో శాంతిని నెలకొల్పవచ్చని ఇడియన్ రెడ్ క్రాస్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ ఐఎఎస్ అధికారి అజయ్ మిశ్రా అన్నారు. బుధవారం నాడు టూరిస్ట్ ప్లాజా హోటల్ లో పబ్లిక్ రిలేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 20వ వార్షికోత్సవంలో అజయ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రజా సంబంధాలలో అంకితభావం, నిబద్ధత కలిగి వుండాలని అన్నారు. సమాజంలోని భిన్న విభాగాల మధ్య కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడానికి ప్రజా సంబంధాలు అవసరమని, ప్రజలకు సేవలను అందించడానికి ఇది చాలా ముఖ్యమైనది, తద్వారా మంచి పబ్లిక్ ఇమేజ్‌ని నెలకొల్పేందుకు సహాయపడుతుందన్నారు.

పిఆర్సిఐ వ్యవస్థాపకులు ఎంబీ జయరామ్ మాట్లాడుతూ గత సంవత్సరాలలో ఎన్నో ఒడిదుడుకులు, విజయాలు, అపజాయాలు ఎదుర్కోన్నామని అన్నారు. సోష ల్ మీడియాలో వచ్చే న్యూస్ లోని విశ్వసనీయతను జాగ్రత్తగా పరిశీలించి తగు జాగ్రత్త వహించాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షులు షకీల్ అహ్మద్, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ వార్షికోత్సవాన్ని హెదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు షకీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రితికా రెడ్డి చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గీతా శంకర్, టి.వినియ్ కుమార్, ఆర్టీ కుమార్, టిఎన్. కుమార్, మైఖేల్, రవీంద్రన్, జాకబ్ రాస్, రాబిన్, ఫిలిప్, అపర్ణ , ప్రకాష్ జైన్, గీసులల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

● జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 04 (జనంసాక్షి) : ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాల శాఖ అధికారులు, పిఎసీఎస్, డిసిఎంఎస్, ఐకేపి సంఘాలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని సూచించారు. జిల్లాలో రేపటినుండి 125 కేంద్రాలలో కొనుగోళ్లను ప్రారంభించాలని, తేమశాతం 17 లోపు ఉండాలని ఆదేశించారు. వేసవికాలం నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కేంద్రాలలో త్రాగునీరు, టెంట్ వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ప్రతిరైతు ఆధార్, బ్యాంకు, పట్టా పాస్ బుక్ తీసుకురావాలని అన్నారు. కేంద్రాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్డివో విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు శ్రీకళ, నందిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, అధికారులు, మహిళాసంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ శబరీష్



ములుగు ప్రతినిధి, ఏప్రిల్03 (జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా ఏలాంటి అవకతవకలకు తావు లేకుండా ఎన్నికలను రాజ్యాంగబద్ధంగా జరిగే విధంగా ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్ అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ను ఆకస్మితక తనిఖీ నిర్వహించారు. చెక్‌పోస్ట్‌ను ఆకస్మితక నిర్వహించిన జిల్లా ఎస్పీ సిబ్బంది పనితీరును పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల సంఖ్య, వాహనాల తనిఖీలు ఏ విధమైన మార్గదర్శకాలను పాటిస్తున్నారు. తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీ స్వయంగా వాహనాలను తనిఖీ చేశారు.

# మూకుమ్మడిగా రంగంలోకి!

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ విజయం కోసం ఏడుగురు ఎమ్మెల్యే లు రంగం లోకి వచ్చేసారు. రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేతృత్వంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావ్ , ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ తదితరులు, అభ్యర్థి వంశీ,హైదరాబాద్ లోని ప్రేంసాగర్ ఇంటిలో సమావేశం అయ్యారు. సంయుక్త విలేఖరుల సమావేశం కూడ పెట్టారు. బుధవారం జరిగిన ఈ సమావేశం లో ప్రజలకు వంశీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లిలోని ఐదు నియోజకవర్గం లలోనూ కాంగ్రెస్ ఎమ్మెల్యే లే మంచి భారీ మెజారిటీ తో గెలిచారు. ఎమ్మెల్యే లందరూ ఒక్కటిగా అభ్యర్థితోపాటు కలిసి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గం లలో ఎమ్మెల్యే లు పార్టీ క్యాడర్ కు సమావేశాలు పెట్టి తమ పార్టీ అభ్యర్థి అయిన వంశీ గెలుపు కోసం కృషి చేయాలని కోరడం జరిగింది. వంశీ కి టికెట్ ఇవ్వడం పట్ల కొందరు ఎమ్మెల్యే లు కినుకతో ఉన్నారని, ఇటీవల జరిగిన ప్రచారానికి, బుధవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే లు అందరూ కలిసి ప్రెస్ మీట్ పెట్టడం తో తెరపడినట్లు అయ్యింది. వంశీ గెలుపు పై ఎమ్మెల్యే లు అంతా ధీమా తో ఉన్నారు.

# సభ్యత్వ నమోదు ప్రారంభం

(ప్రత్యేక ప్రతినిధి – జనం సాక్షి)



సింగరేణి కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం చేసి అనేక హక్కులు సాధించిన టీబీజీకేఎస్ లో పెద్ద ఎత్తున సభ్యులుగా నమోదు కావాలని యూనియన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికులను భాగస్వామ్యం చేయటంలో కీలకపాత్ర పోషించామని తెలిపారు. పిడికెడు మందితో ప్రారంభమై అంచలంచెలుగా ఎదిగి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం గా నిలిచిన ఘన చరిత్ర కలిగిన యూనియన్ ప్రస్థానాన్ని ఆయన వివరించారు. కార్మిక హక్కుల సాధన కోసం పోలీసు కేసులను, జైలు జీవితాన్ని అనుభవించిన బలమైన నాయకులు కలిగిన యూనియన్ ను ఆదరించాలని ఆయన కోరారు. సింగరేణి పరిశ్రమ విస్తరణకు, నూతన ఉద్యోగాల కల్పనకు, సింగరేణి ఆధ్వర్యంలో కొత్త బొగ్గు గనుల తవ్వకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై జరిపే పోరాటంలో కార్మికులు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసి రామమూర్తి, పర్లపల్లి రవీందర్, ఎల్.వెంకటేష్, జహీద్ పాషా, చెల్పూరి సతీష్ పోలాడి శ్రీనివాసరావు, కొంద్ర అంజయ్య, చల్ల రవీందర్ రెడ్డి, కొయ్యడ రమేష్ మహమ్మద్ ఘని, జనగామ మల్లేష్ గరిమెళ్ళ మహేందర్, తిరుపతి, భాస్కర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి

● జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): వడ దెబ్బకు గురి కాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రోజు రోజుకు పెరుగుతున్న ఎండలకు ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ఆసుపత్రుల్లో అత్యవసర మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆశా,

ఏఎన్ఎమ్ ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు, ఆశాలకు, ఏఎన్ఎం లకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశామని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాల్లోను, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోను ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాల్లో నీడ కొరకు షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటికి రావొద్దని, ఉదయం లేదా సాయంత్రపు వేళల్లో మాత్రమే బయటికి రావాలన్నారు. ప్రయాణాలు తగ్గించుకోవాలని, సాధ్యమైనంత వరకు చిన్న పిల్లలతో ప్రయాణం చేయొద్దని సూచించారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ కూలీలు, కార్మికులు వడదెబ్బకు గురికాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. శీతల పానీయాలు, చల్లగా ఉండే ఆహార పదార్థాలు తగ్గించుకోవాలని తెలిపారు. వడ దెబ్బకు గురైన వ్యక్తులకు అందించాల్సిన ప్రథమ చికిత్సపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించాలని వైద్యాదికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని అత్యవసరమైతే తప్ప సెలవులు ఇవ్వకూడదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. వడదెబ్బకు సంబంధించి ప్రతి రోజు నివేదికలు అందచేయాలని అన్నారు. జ్యూస్ కేంద్రాలను, ఐస్ క్రీమ్ నాణ్యతలను తనిఖీ చేయాలని ఆహార భద్రత అధికారులను ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో లేనప్పుడు వడదెబ్బ లక్షణాలు అనిపిస్తే ఒక లీటర్ నీటిలో నాలుగు స్పూన్ల పంచదార, అర స్పూన్ ఉప్పు కలిపిన ద్రావణం త్రాగడం ద్వారా ఉపశమనం లభిస్తుందని తదుపరి వెంటనే వైద్య సేవలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో కాటన్ వస్త్రాలు ధరించాలని, ప్రజలు బయటికి వెళ్లినప్పుడు తలకు ఎండ తగలకుండా గొడుగు, టోపి, కండువాతో తలను కప్పుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ వో డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ కొమురయ్య, పిఓలు శ్రీదేవి, ఉమాదేవి, డెమో శ్రీదేవి, బాశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ భార్యకు ఉద్యోగం, ఐదెకరాల భూమి కేటాయింపు



హైదరాబాద్, ఏప్రిల్ 3 (జనంసాక్షి) : గతంలో దుండగుల కాల్పుల్లో మరణించిన అచ్చంపేట నియోజకవర్గం కొండారెడ్డిపల్లెకు చెందిన జవాన్ యాదయ్య భార్య సుమతమ్మకు ఉద్యోగంతోపాటు ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి జవాన్ యాదయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105